


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 24.04.2024 | సంపుటి : 10 సంచిక : 285 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




# బుల్డోజర్ బద్మాష్‌లు అరెస్ట్..



కూల్చివేత నిందితులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ముస్లింల ఇండ్లను దౌర్జన్యంగా కూల్చిన మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు చెందిన కొందరు అనుచరులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. బుల్డోజర్లతో మిట్టమిధ్యాహ్నం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసిన వారిని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతికి చెందిన ప్రత్యేక బృందం గుర్తించి వారిని అదుపులోకి తీసుకుంది. మంగళవారం తెల్లవారుజామున వారి ఇండ్లల్లోకెళ్లి అరెస్టు చేసిన పోలీసులు నిందితులకు రిమాండ్ విధించేవరకూ చాకచక్యంగా వ్యవహరించారు. దీంతో ఏడాదికాలంగా తమకు న్యాయం చేయాలని విన్నవిస్తున్న బాధితులు హర్షం వ్యక్తంచేయగా.. జరిగిన నష్టానికి పరిహారం అందించాలని కోరుతున్నారు. ఒకవైపు పార్లమెంట్ ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ కబ్జాదారులపై కరీంనగర్ పోలీసుల వేట కొనసాగుతుండటం గమనార్హం.




కూల్చివేతలపై 'జనంసాక్షి'ప్రచురించిన కథనాలు

## గంగుల గ్యాంగ్‌పై పేదల విజయం.. ప్రజాపాలనలో న్యాయం

రేకుర్తిలో ముస్లింల ఇండ్లు కూల్చినవారిపై కేసులు

ఐదుగురికి రిమాండ్.. మరికొందరి కోసం గాలింపు

మంగళవారం తెల్లవారుజామున నిందితుల ఇండ్లకెళ్లి అరెస్టు

కబ్జాకోరులపై కొనసాగుతున్న కరీంనగర్ సీపీ స్పెషల్ ఫోకస్

నిజానిజాలు రాసిన సీనియర్ జర్నలిస్టుపై కేసు ఎత్తివేయాల్సిందే

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23 (జనంసాక్షి)

గతేడాది మే 13న కరీంనగర్ కార్పొరేషన్ పరిధి రేకుర్తిలోని 194 సర్వే నెంబర్‌లో ఇండ్లు నిర్మించుకున్న ముస్లిం కుటుంబాలపై మాజీ మంత్రి గంగుల అనుచరులు చేసిన వీరంగం సర్వత్రా విదితమే. ఖద్దరు షర్ట్‌లతో వచ్చిన కొందరు ఇరవై ఇండ్లను బుల్డోజర్లతో కూల్చి వేయగా.. బాధితులు కాళ్లావేళ్లా పడ్డ కనికరించలేదు. ఈ భూమి

మిగతా 2లో..



కూల్చివేతలపై కథనం రాసినందుకు 'జనంసాక్షి' సీనియర్ జర్నలిస్టు పీఎస్.రవీంద్రను అక్రమంగా నిర్బంధించిన పోలీసులు(ఫైల్)

## పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే

# భారాసను రద్దు చేస్తారా?

### హరీశ్‌కు సీఎం రేవంత్ సవాల్

- కేసీఆర్ చేసిన రుణమాఫీ బ్యాంకుల వడ్డీకట్టడానికే సరిపోలేదు
- కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా
- బీజేపీ,బీఆర్ఎస్ గెలుపు కోసం కుట్రలు పన్నుతున్నాయి
- 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది
- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్న అరుణమ్మ
- నాకు శత్రువులు, ప్రత్యర్థులు లేరు
- కొడంగల్, నారాయణపేట ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి



నారాయణపేటబ్యూరో(జనంసాక్షి): "కేసీఆర్ చేసిన అప్పులకు మేం రూ.24వేల కోట్లు వడ్డీ కట్టాం. రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని నేను హామీ ఇచ్చా. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేస్తా. నేను రుణమాఫీ చేసిన వెంటనే కేసీఆర్ భారాసను రద్దు చేస్తారా? ఏ రైతూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. రైతులను బ్యాంకులు ఇబ్బంది పెట్టొద్దు. రుణమాఫీ చేసే బాధ్యత నాది. కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలి. భాజపా నేతలు దేవుడిని రోడ్లపైకి తెస్తున్నారు. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. మోదీ ఏ హామీని నెరవేర్చలేదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో పార్టీ కార్యకర్తలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్ బిడ్డకు కాంగ్రెస్ సీఎం, పీసీసీ పదవిని ఇచ్చిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఐదింటిని 100 రోజుల్లోనే అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్లు

మిగతా 2లో..

## పది సీట్లలో గెలిపించండి

# ఢిల్లీని ఆటాడిస్తాం

- మతం పేరుతో బీజేపీ రాజకీయం సిగ్గుచేటు
- కాంగ్రెస్ ప్రభుత్వానివి మోసపూరిత హామీలు : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): భారాసకు 8 నుంచి 10 సీట్లు ఇస్తే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మనం చెప్పినట్లే వింటుందని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండే ఎవరైనా మన వద్దకు రావాలంటే భారాసకు ఎక్కువ సీట్లు కావాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులను కోరారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో జరిగిన రోడ్ షోలో కేటీఆర్ ప్రసంగించారు. "బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఆ వర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న

మిగతా 2లో..







# కేజ్రీవాల్,కవితలకు కస్టడీ పొడిగింపు

మరో 14 రోజుల రిమాండ్ విధింపు

కవిత కేసుపై నేడు మరోసారి విచారణ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన

మిగతా 2లో..



# కాంగ్రెస్‌కు 14 సీట్లు గ్యారెంటీ

కెసిఆర్ మోకాళ్ల యాత్ర చేసినా లాభం లేదు • నల్లగొండ, భువనగిరిలో కాంగ్రెస్‌దే విజయం

జగదీశ్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండబ్యూరో(జనంసాక్షి):కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని, 2 లేదా 3 సీట్లు బీజేపీ గెలుస్తుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అంతేకాకుండా.. బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రావడం కష్టమే అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీటి రంగానికి కేసీఆర్ తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఏ ముఖం పెట్టుకొని మిర్యాలగూడ నుంచి కేసీఆర్ బస్సు యాత్ర చేపడుతున్నారని ప్రశ్నించారు. దేశంలో మత ఘర్షణలు చెలరేగేలా మోదీ మాట్లాడటం బాధాకరమని చెప్పారు. మొదటి దశ ఎన్నికల్లో ఇండియా కూటమికే క్కువ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తర భారత్ లో బీజేపీ పరిస్థితి బాగలేదన్న మంత్రి కోమటిరెడ్డి అందుకే దక్షిణ భారత్ పై ఫోకస్ పెట్టారని తెలిపారు. బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారన్న ఆయన తాను పిలిస్తే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తారని తెలిపారు. నల్గొండ , భువనగిరిలో కేసీఆర్, కేటీఆర్ ఎంత ప్రచారం చేసిన కూడా డిపాజిట్ కూడా రాదన్నారు. ఇప్పటికైన, కేసీఆర్ తన ప్రవర్తన మార్చుకొవాలని హితవు పలికారు. అదే విధంగా బీజేపీ ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డిపై కూడా

మిగతా 9లో..

## మోడీ 'చొరబాటుదారుల' వ్యాఖ్యలపై ఈసీ పరిశీలన




న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాని నరేంద్రమోడీ చేసిన వివాస్పద వ్యాఖ్యలను కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) పరిశీలిస్తోంది. ఇటీవల రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ..ముస్లింలను ఉద్దేశిస్తూ 'చొరబాటుదారులు' అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది. దీనిపై తమకు ఫిర్యాదు అందిందని,

మిగతా 2లో..

## హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి

లెబనాన్(జనంసాక్షి): హమాస్‌పై యుద్ధంతో ఇరాన్ మద్దతు గల సంస్థ హిజ్బుల్లా సోమవారం నాడు అర్ధరాత్రి ఇజ్రాయెల్‌పై 35 రాకెట్లతో దాడి చేసింది. ఇజ్రాయెల్ ఆర్మీ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు

మిగతా 2లో..



## నేటి నుంచి వేసవి సెలవులు

జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో నేటి నుంచి అంటే ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. దీంతో.. వేసవి సెలవులను హాయిగా ఎంజాయ్ చేసేందుకు విద్యార్థులు

మిగతా 2లో..





మానేరు వాగుపై

# కుప్పకూలిన వంతెన

- నిర్మాణదశలోనే కూలిపోయిన వారధి
- అర్ధరాత్రి సమయం కావడంతో తప్పిన ప్రాణనష్టం
- నాణ్యత లోపం వల్లే కూలింది
- కాళేశ్వరంపై కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తుందంటున్నారు
- మరీ దీనిపై బీఆర్ఎస్ ఇప్పుడేమంటుంది?
- విచారణకు ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం(జనంసాక్షి): పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయింది. ముత్తారం మండలం ఓడేడు పరిధిలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో పనులు ప్రారంభమయ్యాయి. మధ్యలో కాంట్రాక్టర్లు మారడం, నిధుల లేమి తదితర కారణాలతో నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు

మిగతా 2లో..

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

30న టెన్త్ ఫలితాలు 9లో

తెలంగాణ విద్యాశాఖ వెల్లడి

## నేటినుంచి కేసీఆర్ బస్సుయాత్ర

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ

మిగతా 2లో..





## 'క్షమాపణ' మీ ప్రకటనల పరిమాణంలోనే ఉందా?

పతంజలిని ప్రశ్నించిన సుప్రీంకోర్టు ధర్మాసనం

విలేకరుల సమావేశం నిర్వహించడం ఏంటి?

రామ్‌దేవ్ బృందానికి సుప్రీంకోర్టు చురకలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసు (పీటీఐ)పై విచారణ కోసం యోగా గురు రామ్‌దేవ్ సుప్రీంకోర్టుకు వచ్చారు. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై సుప్రీం కోర్టులో విచారణ సందర్భంగా పతంజలి ఆయుర్వేద్, 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు ప్రచురించామని, కోర్టు పట్ల తమకు అత్యంత గౌరవం ఉందని, తమ తప్పులు పునరావృతం కాబోవని పేర్కొంది. పతంజలి వార్తాపత్రికలలో పెట్టిన క్షమాపణ పరిమాణం దాని ఉత్పత్తులకు సంబంధించిన పూర్తి పేజీ ప్రకటనలను పోలి ఉందా అని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ప్రకటనలో, "మా న్యాయవాదులు సుప్రీంకోర్టులో

మిగతా 2లో..

# ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం

## రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు

**ఖమ్మం(జనంసాక్షి):** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రఘురాం రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. అయితే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ రఘురాం రెడ్డి ఆ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. నామినేషన్ దాఖలు చేసిన రఘురాం రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు. అయితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చెక్ పెట్టేందుకు మంత్రి పొంగులేటి మైండ్ గేమ్ పాలిటిక్స్ చేస్తున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. తన భార్య నందిని కాకుంటే రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని భట్టి డిమాండ్ చేసినట్లు సమాచారం. తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇవ్వకుంటే రఘురాం రెడ్డికి ఇవ్వాలని మంత్రి పొంగులేటి కాంగ్రెస్ చీఫ్ వద్ద డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ ఒక్క సీటుతో మంత్రి పొంగులేటి సీఎం రేవంత్‌రెడ్డికి చెక్ పెట్టారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ సీటు విషయంలో మొదటి నుంచి ఎంతో పట్టుదలతో ఉన్న పొంగులేటి చివరికి తన పంతం నెగ్గించుకున్నారనే చర్చ జరుగుతోంది. పొంగులేటి కుటుంబసభ్యులకు టికెట్ రాకుండా అడ్డుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతగానో ప్రయత్నించినట్టు పార్టీ అంతర్గత వర్గాల సమాచారం. అయినప్పటికీ వాళ్లందరి అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం పొంగులేటి వియ్యంకుడికి టికెట్ ఇవ్వడం రాష్ట్ర పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యానికి చెక్ పెట్టడమేనని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామం సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు ఓ హెచ్చరిక లాంటిదనే చర్చ జోరుగా జరుగుతున్నది.

## నేటినుంచి కేసీఆర్ బస్సుయాత్ర

అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

### మోడీ 'చౌరబాటుదారుల'

## వ్యాఖ్యలపై ఈసీ పరిశీలన

తాము ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నట్లు ఈసీ వెల్లడించింది. ఏప్రిల్ 21న బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ..” కాంగ్రెస్ మేనిఫెస్టోలో మన తల్లుల, సోదరీమరణుల బంగారాన్ని లెక్కింది, దానిని పంచుతామని చెబుతున్నారు. వారు ఎవరికి పంచుతారు- మన్మోహన్ సింగ్ హయాంలో దేశంలోని ఆస్తులపై మొదటి హక్కు ముస్లింలకే ఉందని చెప్పారు” అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశ ఆస్తులపై ముస్లింకే తొలి హక్క ఉందని చెప్పారు. దీనర్థం ఈ ఆస్తి ఎవరికి పంచుతారు, ఎక్కువ మంది పిల్లల ఉన్నారవారికా.? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చౌరబాటుదారులకు పంచుతుందని చెబుతోందని, మీరు కష్టపడి సంపాదించిన డబ్బు చౌరబాటుదారులకు వెళ్లాలా..? మీరు దీన్ని ఆమోదిస్తారా..? అని ప్రధాని మోడీ అడిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బంగారం, కష్టపడి సంపాదించిన డబ్బును అక్రమ వలసదారులకు లాక్కుని తిరిగి పంపిణీ చేస్తుందని చెబుతోంది, ఇది మీకు ఆమోదయోగ్యమా..? అని ప్రజల్ని ప్రశ్నించారు.

## మానేరు వాగుపై కుప్పకూలిన వంతెన

సమాచారం ఇచ్చారు. పగటివేళ రాకపోకల సమయంలో కూలి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని చెబుతున్నారు. వంతెన నిర్మాణం నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్క ముక్కలు చెదలు పట్టాయి. దీంతో గట్లర్లు ఒకవైపు వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణం చేపట్టకపోవడంతో బ్యాలెన్స్ తప్పి కూలినట్లు సమాచారం.

**నాణ్యత లోపం వల్లే కూలింది: మంత్రి శ్రీధర్‌బాబు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో వంతెన కూలిన ఘటనపై విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. కమిషన్ల కోసం గత ప్రభుత్వం నాసిరకంగా పనులు చేపట్టడం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు, తాజాగా వంతెన కూలిన ఘటన జరిగిందని పెద్దపల్లి- భూపాలపల్లి జిల్లాల మధ్య గాలి దుమారానికి కుప్పకూలిన ఓడేడు వంతెన నాణ్యతపై విచారణ చేపట్టాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య రాకపోకల కోసం మానేరువాగుపై తొమ్మిదేళ్ల క్రితం నిర్మాణం చేపట్టారు. ఆగస్టు 2016లో అప్పటి మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. ఈ వంతెన నిర్మాణం పూర్తి అయితే ఇరుగు పొరుగు జిల్లాల మధ్య దూరం తగ్గుతుందని చేపట్టారు. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనకు సంబంధించి మూడు పిల్లర్లపైన అమర్చిన గట్కర్స్ సోమవారం రాత్రి కూలిపోయాయి. 2016 ఆగస్టు నెలలో రూ.49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులను మొదట్లో ప్రారంభించారు. దాదాపు 23 పిల్లర్లు నిర్మించారు.”తొమ్మిదేళ్లుగా అరకొర పనులతో నిర్మాణంలో ఉన్న మానేరు వాగు వంతెన ఇవాళ కూలిపోయింది. దీనికి నాటి బీఆర్?ఎస్? ప్రభుత్వం కారణం కాదా? కాళేశ్వరం ప్రాజెక్ట్? విషయంలో కాంగ్రెస్? వాళ్లు లొల్లిపెట్టుకుంటున్నారని అంటున్నారు. మరి దీనికి వారేం సమాధానం చెబుతారు. నాణ్యతా లోపం అని తెలిసినప్పటికీ పట్టించుకోకుండా కాంట్రాక్టర్?లకు మేలు చేయాలని, నాటి ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయమే ఇవాల్టి సంఘటనకు కారణం.” అని అన్నారునిధుల లేమి, ఇతరత్రా కారణాలతో ఇద్దరు గుత్తేదారులు పనులు నిలిపివేశారు. నిర్మాణం పూర్తికాక ముందే నేలకొరిగిందంటే, నాణ్యత లోపం ఉన్నట్లేనని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మేడిగడ్డలో ఏం జరగక ముందే రాజకీయం చేస్తున్నారని ఎదురు దాడికి దిగిన నాయకులు, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ ఓడేడు బ్రిడ్జి నాణ్యతతో పాటు కంభంపల్లి వంతెన నాణ్యత కూడా పరిశీలించాలని కోరారు. బీఆర్ఎస్? చేపట్టిన అభివృద్ధి పనులకు ఈ వంతెన నిదర్శనం : బీఆర్?ఎస్? పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన వంతెన నిర్మాణం కూలడంతో, నాటి నిర్మాణం ఏ విధంగా ఉందో మరోసారి రుజువు అయిందని తెలుస్తోందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మహా ముత్తారం మండలంలో పెద్దపల్లి లోక్?సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, బీఆర్?ఎస్?పై తీవ్రంగా విరుచుకుపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై నాణ్యత, నిర్లక్ష్యం, ఇష్టారాజ్యంగా గుత్తేదార్లకు, బీఆర్?ఎస్ అప్పటి ప్రజాప్రతినిధులకు మేలు చేయాలని ఉద్దేశంతో నిర్మాణం చేసినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధి ఓడేడులో హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తి చేయకుండా గుత్తేదార్ల నిర్లక్ష్యం, నాణ్యతా లోపంతో వంతెన కూలిపోయినట్లు తెలిపారు. దీనిపై అప్పటి ప్రభుత్వ ప్రతినిధులను ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ ఘటనపై కచ్చితంగా పూర్తిస్థాయిలో విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేశారా? తదతర అంశాలపై విచారణ చేస్తామన్నారు. ఒకవేళ రాకపోకలు సాగే సమయంలో కూలితే పెను ప్రమాదం సంభవించేదని తెలిపారు.

# బుల్డోజర్ బద్మాష్‌లు అరెస్ట్

తమదంటూ దబాయింపులకు దిగారు. పైగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించారు. ఈ నేపథ్యంలో బాధితులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రంతో పాటు కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు. ఈ దౌర్జన్యంపై పౌరహక్కుల సంఘం, వామపక్ష పార్టీలు స్పందించాయి. పేద ముస్లింలు అయినందున వారి ఇండ్లను కూల్చి స్థలాలను కాజే యాలని చూశారని నిజనిర్ధారణ పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ కమిటీ నిర్ధారించింది. బాధిత కు టుం బాలకు తిరిగి ఇండ్లు కట్టివ్వాలని, 10 లక్షల నష్టపరి హారం ఇవ్వాలని డిమాం డ్ చేసింది. అయి నప్పటికీ అప్పటి మంత్రి గంగుల కమలాకర్ ప్రోద్బలంతో దౌర్జన్యానికి ఒడిగట్టినవారిపై ఎలాంటి కేసులూ నమోదు కాలేదు. దీనిపై స్పందిం చేవారూ కరువయ్యా రు. బాధితులకు దిక్కుతోచక వేర్వేరు ప్రాంతాల్లో కిరా యిలకు నివసిస్తూ న్యాయం కోసం ఎదురుచూశారు.



కూల్చివేతలపై విచారిస్తున్న నిజనిర్ధారణ బృందం(ఫైల్)

**కొనసాగుతున్న సీపీ హంటింగ్**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో కొనసాగుతున్న గ్రీవెన్స్ సెల్‌కు గత నాలుగైదు నెలలుగా భూకబ్జాలపై వెల్లువెత్తిన ఫిర్యాదుల దరిమిలా పలువురు కార్పొరేటర్లు, గంగుల అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. పూర్తి విచారణ జరిపిన అనంతరం కారకులెవరైనా సీపీ బృందం వెనక్కి తగ్గలేదు. వరుస అరెస్టుల పర్వాన్ని చేపట్టడం సంచలనం రేపింది. ముస్లింల ఇండ్లు కూల్చినవారిని కూడా ఇదే తరహాలో ఉచ్చుబిగించింది. గత రెండువారాల క్రితం బాధితులు సీపీకి ఫిర్యాదు చేయడంతో పాటు కొత్తపల్లి పోలీస్‌స్టే షన్‌కు మళ్లీ వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో వారి ఇండ్లకెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అందులో ఏ1 బారాజు రత్నాకర్‌రెడ్డి, ఏ2 చంద శంకర్‌రావు, ఏ3 నాంపల్లి సాయికృష్ణ, ఏ4 పిట్టల మధుసూదన్, ఏ5 షాహిద్‌ఖాన్‌ను అరెస్ట్ చేసి ఐపీసీ 452, 448, 427, 506, 467, 468, 120బి, ఆర్/డబ్ల్యూ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితులను కరీంనగర్ కోర్టులో హాజరుపరచగా.. వారికి 14 రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు తరలించారు. ఈ ఘటనపై ముస్లిం బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంట్లోంచి బలవంతంగా లాగేశారు..!**

కరీంనగర్ ఆదర్శనగర్‌కు చెందిన మహ్మద్ లతీఫ్.. 2017లో రేకుర్తిలోని సర్వే నెంబర్ 194లో గల 61వ ప్లాట్, 248 చదరపు గజాల ఇంటిస్థలాన్ని సిద్దిపేట జిల్లా ప్రశాంత్‌నగర్‌కు చెందిన సయ్యద్ జైనాబీ భర్త నిజామొద్దీన్ నుంచి కొనుగోలు చేశారు. గ్రామ పంచాయతీ నుంచి ఇంటి నిర్మాణ అనుమతి కూడా పొందాడు. ఇంటి నెంబర్ వచ్చినప్పటికీ మే 13న బారాజు రత్నాకర్‌రెడ్డి, చందా శంకర్‌రావు, బకిట్ సాయి, పిట్టల మధు, షాహిద్ ఖాన్‌తో పాటు మరికొం దరు లతీఫ్ ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డారు. వారిని బయటకు లాగేసి జేసీబీతో ఇంటిని కూల్చేశారు. పక్కనే ఉన్న మరికొందరి పేద ముస్లిం ఇండ్లను నేలమట్టం చేశారు. అప్పటికే వారు సృష్టించుకున్న నకిలీ ధ్రువపత్రాలతో పాటు సయిద్‌ఖాన్ వారసులతో డెవలప్‌మెంట్ కింద అగ్రిమెంట్ అయ్యిందని ఓ నకిలీ జిరాక్స్ అగ్రిమెంట్ పత్రాన్ని చూపించారు. ఇండ్లు ఖాళీ చేయకపోతే చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా, విచారణ అనంతరం వాస్తవమేనని తేలడంతో నిందితులకు రిమాండ్ తప్పలేదు.

**'కథనం' రాసిన జర్నలిస్టులపై కేసు ఎత్తివేయాలి**

ఇండ్లు కోల్పోయిన ముస్లిం బాధితుల తరపున గత అక్టోబర్ నెలలో కథనం రాసిన సీనియర్ జర్నలిస్టు, కరీంనగర్ జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి పీఎస్ రవీంద్రను నాటి మంత్రి గంగుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఎన్నికల కమిషన్ పర్యవేక్షణ కొనసాగుతుండగానే పోలీసులు మంత్రి పట్ల ప్రభుభక్తి చాటుకుని సదరు జర్నలిస్టుపై కేసు బనాయించారు. ఎలాంటి నోటీసులూ ఇవ్వకుండా ఉదయాన్నే కాపుగాచి కారులో తీసుకెళ్లి మధ్యాహ్నం వరకు నిర్బంధించడంపై పలు జర్నలిస్టుల సంఘాలు, వివిధ పార్టీలు స్పందించి రవీంద్రకు మద్దతుగా నిలిచాయి. భారీ ఎత్తున స్టేషన్‌కు చేరుకోవడంతో బాధిత జర్నలిస్టులను విడిచిపెట్టక తప్పలేదు. ఇప్పటికీ ఆయనపై కేసు నడుస్తుండగా.. భేషరతుగా దానిని ఎత్తివేయాలని జర్నలిస్టులు, సంఘాలు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాయి.

# 'క్షమాపణ' మీ ప్రకటనల పరిమాణంలోనే ఉందా?

ప్రకటన చేసిన తర్వాత కూడా ప్రకటనలను ప్రచురించడం, విలేకరుల సమావేశం నిర్వహించడం తప్పు” అని పతంజలి క్షమాపణలు కోరింది. పతంజలి ప్రకటనల కోసం రూ. 10 లక్షలు ఖర్చయిందని సుప్రీంకోర్టులో పేర్కొంది. సుప్రీంకోర్టు విచారణకు ముందు వారం రోజుల తర్వాత ఎందుకు క్షమాపణలు చెప్పారని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. “క్షమాపణ మీ ప్రకటనల పరిమాణంలోనే ఉందా?” జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు.ఇతర ఎఫ్ఎంసీజీలు కూడా తప్పుదోవ పట్టించే ప్రకటనలను ప్రచురిస్తున్నాయని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది ముఖ్యంగా చిన్నారులు, పాఠశాలలకు వెళ్లే పిల్లలు, సీనియర్ సిటిజన్లు.. వారి ఉత్పత్తులను వినియోగిస్తున్న వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని అని జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలించాలని ఈ కేసులో వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖను అభ్యర్థించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. గతంలో రామ్‌దేవ్ బాబా, ఎండీ బాలకృష్ణ క్షమాపణలు పరిశీలిస్తామని.. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణలు చెబుతూ ప్రకటనలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే నేడు ఆ కేసుపై విచారణ జరిపింది. అల్లోపతిని, వైద్యులను చులకన చేసే ప్రకటనలు చేస్తోందని పతంజలిపై 2022, ఆగస్టులో ఐఎంఎ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం గతేడాది నవంబర్ 21న పతంజలికి వార్నింగ్ ఇచ్చింది. అయినప్పటికీ తీరు మార్చుకోకపోవడంతో ఫిబ్రవరి 27న పతంజలి ప్రకటనలపై నిషేధం విధించింది.

## హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడి

హిజ్బుల్లా పేర్కొంది. లెబనాన్‌కు చెందిన కత్యుషా రాకెట్లు ఇజ్రాయెల్‌లోని సఫేద్ నగరంలో పడిపోయాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) తెలిపింది. అయితే, ఈ దాడిలో ఇజ్రాయెల్‌లో 10 మంది సైనికులు, 8 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్ లెబనాన్‌లోని రాకెట్ లాంచింగ్ సైట్‌పై దాడి చేసి ప్రతీకారం తీర్చుకుంది.కాగా, లెబనాన్ లోని గ్రామాలపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఈ దాడి జరిగిందని లెబనాన్ స్టేట్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. అయితే, ఇజ్రాయెల్ ఇటీవల లెబనాన్‌లోని షరీఫా, ఒడాస్సే, రబ్ లాటిన్ గ్రామాలలో హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగించింది. ఇక, టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ ప్రకారం.. హమాస్‌పై యుద్ధం ప్రారంభమైన తర్వాత హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై నిరంతరం దాడి చేస్తోందని చెప్పుకొచ్చింది. ఈ సమయంలో ఇజ్రాయెల్ ప్రతీకార చర్యలో ఇప్పటి వరకు 376 మంది హిజ్బుల్లా యోధులు మరణించారు అని వెల్లడించింది.

# నేటి నుంచి వేసవి సెలవులు

సిద్ధమవుతున్నారు. 50 రోజుల పాటు ఎంజాయ్ చేసేందుకు ప్లాన్ వేసుకున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో వన్ డే స్కూల్స్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.తెలంగాణలో మార్చి 15 నుంచి హాఫ్ డే స్కూల్స్ ప్రారంభంకాగా నేటితో ముగియనున్నాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుంచి) జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు నిన్న అంటే సోమవారం జరిగింది. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఆన్ లైన్ ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు. రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుండి) జూన్ 11 వరకు విద్యార్థులకు దాదాపు 50 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఆ తర్వాత జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ఈ మేరకు అధికారులు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.ఇంటర్ కాలేజీల విషయానికొస్తే.. ఇంటర్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మార్చి 30 నుంచి కాలేజీలకు సెలవులు ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుండి మే 31 వరకు ఉంటాయి. అంటే వారు సుమారు రెండు నెలల పాటు సెలవులను ఆనందిస్తారు. జూన్ 1న కాలేజీలు పునఃప్రారంభమవుతాయి.ఏపీలో కూడా ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఇంటర్ కాలేజీ విద్యార్థులకు ఇప్పటికే సెలవులు ప్రారంభమయ్యాయి. మే 31 వరకు ఇవి కొనసాగనున్నాయి.జూన్ 1 నుంచి కాలేజీలు పున:ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మే నెలకు ముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. జూన్ మూడో వారం వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అదే జరిగితే.. పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించే అవకాశం ఉందని, అప్పటి పరిస్థితిని బట్టి అధికారులు నిర్ణయం తీసుకుంటారు.

## కేజ్రీవాల్,కవితలకు కస్టడీ పొడగింపు

తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది.కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-లళై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు‘ అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు. జైలు నుంచి బయటికి రావడానికి బెయిల్ కోసం కవిత చేస్తున్న విశ్వప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయ్.! ఎందుకంటే.. ఈ కేసులో కవిత పాత్ర కీలకంగా ఉందని.. ఈడీ, సీబీఐ బలమైన ఆధారాలు చూపిస్తుండటంతో కోర్టుల్లో వరుస షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నాటితో సీబీఐ, ఈడీ కస్టడీ ముగియడంతో.. ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి.. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరగా కోర్టు అనుమతిచ్చింది. మే-7 తారీఖు వరకు కవిత కస్టడీలోనే ఉండనున్నారు. కోర్టు ఆదేశాల మేరకు కవితను మళ్లీ తీహార్ జైలుకు సీబీఐ అధికారులు తరలించారు. కాగా.. ఈసారి కవిత విషయంలో ఎలాంటి కొత్త విషయాలను ఈడీ, సీబీఐ అధికారులు జతచేయలేదు. మరోవైపు.. కవిత కస్టడీ అవసరం లేదంటూ ఆమె తరఫు లాయర్ వాదించినప్పటికీ.. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని కాబట్టి మళ్లీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ న్యాయవాది కోరారు. ఈ వాదనల అనంతరం కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ కోర్టుకు అందజేసింది

# పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే భారాసను రద్దు చేస్తారా?

అధికారంలో ఉన్నా..కేసీఆర్ మాత్రం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఆయన చేసిన రైతు రుణమాఫీ బ్యాంకుల వడ్డీకే సరిపోలేదని విమర్శించారు.

**కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా**

శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగిందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంది డీకే అరుణ అని అన్నారు. తనకు డీకే అరుణపై కోపం లేదని తెలిపారు. శత్రువు చేతిలో సురకత్తివై డీకే అరుణ పాలమూరు కడుపును పొడుస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేదని సీఎం రేవంత్ రెడ్డి డీకే అరుణపై విమర్శల వర్షం గుప్పించారు. పాలమూరు మీద సవతి ప్రేమ చూపించిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కమీషన్ల కోసం వాడుకున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు తనకు అండగా ఉండండి వందేళ్ల అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని.. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు. కొడంగల్‌ను దొంగదెబ్బ తీసేందుకు బీజేపీ బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఆనాడు మంత్రిగా ఉన్న అరుణ.. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నారని మండిపడ్డారు. తాను సీఎంను.. తనకు పాలమూరులో శత్రువులు.. ప్రత్యర్థులు ఎవ్వరూ లేరని చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్, బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. ప్రత్యర్థి పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. మంగళవారం నాడు నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ క్యాడర్‌కు పార్లమెంట్ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు 7 వేల మెజార్టీతో తనను గెలిపించి ఎమ్మెల్యే చేశారని.. నేడు 30 వేల మెజార్టీతో సీఎంగా చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ మనపై ప్రేమతో సీఎం పదవి ఇచ్చారని.. టీపీసీసీ చీఫ్ పదవి ఏకకాలంలో ఇచ్చారని తెలిపారు. చేయిచాపి అడిగే స్థాయి నుంచి.. ఇప్పుడు రాష్ట్రంలో ఏది కావాలన్నా ఇచ్చే స్థాయికి ఈ కొడంగల్ ఎదిగిందని ఉద్ఘాటించారు. బీజేపీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణపై రేవంత్ పంచుల వర్షం కురిపించారు. 'నరేంద్ర మోదీ కత్తి.. పాలమూరు కడుపులో పొడిచేందుకు ప్రయత్నిస్తోంది. ఆమె తో నాకు పోటీ లేదు. మీ సొంత ఊరిలోనే మీ పార్టీ డిపాజిట్ కోల్పోయింది.. మీకు నాకు ఏం పోటీ' అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# పది సీట్లలో గెలిపించండి.. ఢిల్లీని ఆటాడిస్తాం

అపవాదు ఉంది. అది తప్పని నిరూపించాలి. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొదటిసారి బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారు. కాసానిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. మోదీ, ఎన్డీయే కూటమికి 400 కాదు..200 సీట్లు కూడా వచ్చేలా లేవు. కాంగ్రెస్‌కుకూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాలి. రైతుల దగ్గరకు వెళ్లి రుణ మాఫీ హామీ నెరవేరిందా అని అడగాలి. కేసీఆర్ అభివృద్ధి చేసిన పదేళ్ల పాలన ఒక వైపు.. కాంగ్రెస్ 100 రోజుల అబద్ధాల పాలన మరో వైపు. భాజపా పదేళ్లలో ఏం చేసిందో చెప్పి ఓటు అడగమంటే చెప్పేందుకు ఒక్కటీ లేదు” అని కేటీఆర్ విమర్శించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వానివి మోసపు హామీలు**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

**బలహీనవర్గాల ప్రతినిధి కాసాని**

బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉందన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి అది తప్పని నిరూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని తెలిపారు. కాసానిని గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు.


## స్పీకర్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కారు

- బీజేపీ నేతలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాధవిలత ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 23(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ను కలిసి స్పీకర్‌పై బీజేపీ నేతలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాధవి లత కంప్లైంట్ చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల్లో గెలువడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తుందన్నారు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి స్పీకర్ పాల్గొన్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలువడానికి అన్ని అబద్ధపు ప్రచారాలను చేస్తుందని ఆయన అన్నారు. గ్యారెంటీల ముసుగులో ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన ఏ గ్యారెంటీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని, బీఆర్ఎస్ తన పదేళ్ల హయాంలో ప్రజలను మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు.

# ఇందిరాగాంధీ రుణం తీర్చుకోవాలి

- మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



నర్సాపూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) : మెదక్ ప్రజలు ఇందిరాగాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇదే గడ్డపై ఆమె దేశాన్ని ఏలారని, మళ్లీ ఇప్పుడు రాహుల్ నేతృత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గం పోతంశెట్టిపల్లిలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ గుడి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, జాతర ఉత్సవాలకు ఎంపీ అభ్యర్థి నీలం మధు మంగళవారం హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు పార్టీ నేతలు, ముఖ్యులు, కార్యకర్తలు అందరూ శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోగా పండితులు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ కమిటీ నీలం మధును ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పాటుతోందన్నారు. మెదక్ గడ్డపై నుంచి పోటీ చేసి ప్రధాని అయినా ఇందిరాగాంధీ ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేశారన్నారు. ఇందిరాగాంధీ కుటుంబానికి రుణం తీర్చుకునే అవకాశం మెదక్ జిల్లా వాసులకు వచ్చిందని తెలిపారు. ఎంపీగా పోటీ చేస్తున్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని మెదక్ జిల్లా వాసులను నీలం మధు ముదిరాజ్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, రవీందర్ రెడ్డి, గుర్రాల మల్లేష్, ఉదయ్ కుమార్, శివకుమార్, నాగులూరి మల్లేష్, వెంకట్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు వెంకటేశ్వరశర్మ,, శివకుమార్ గౌడ్, పురుషోత్తం శర్మ, పద్మ మహేష్, మారుమూల వెంకటరమణ, పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింహులు, ముద్రాజ్ సంఘం అధ్యక్షుడు బోలె కృష్ణయ్య, ఉపాధ్యక్షులు చింతకుంట యాదగిరి, కుల్చారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడ్డమీద నర్సింహులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, పోతంశెట్టిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రన్నింగ్ కామెంటరీ



కాంగ్రెస్‌లో తేలని
టిక్కెట్ల పంచాయితీ
అదే కదా పార్టీలో
అనాదిగా ఆనవాయితీ

ఇతర పార్టీల ప్రచారం
ఇప్పటికే ఆరంభం
ఆలస్యమైతే ఎక్కడిది
గెలుపుల సంరంభం

- పీఎస్ రవీంద్ర

# కరీంనగర్‌లో 12 మంది నామినేషన్ల దాఖలు




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23 ( జనం సాక్షి) : కరీంనగర్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు మంగళవారం రోజు 12 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో ముగ్గురు రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఒక అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్ లో అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది నామినేషన్ పత్రాలు నింపే అంశంలో అభ్యర్థులకు సహాయపడ్డారు.

**నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల వివరాలు**

1. జహేదా బేగం, ఇండిపెండెంట్ అభ్యర్థి
2. పెద్దపల్లి శ్రావణ్, ఇండిపెండెంట్ అభ్యర్థి
3. కట్కూరి ఎనోస్, ఇండిపెండెంట్ అభ్యర్థి
4. పంచిక అశోక్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి, రెండు సెట్ల నామినేషన్
5. మేకల అక్షయ్ కుమార్ ఇండిపెండెంట్ అభ్యర్థి
6. కద్దాల అనిల్ రెడ్డి, నేషనల్ నవ క్రాంతి పార్టీ
7. గుడిసె మోహన్, ఇండిపెండెంట్ అభ్యర్థి
8. సూరం చంద్రశేఖర్ ఇండిపెండెంట్ అభ్యర్థి
9. పేరాల మానస రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి
10. కోట శ్యాం కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థి రెండో సెట్
11. పిడిశెట్టి రాజు ఇండిపెండెంట్ అభ్యర్థి రెండో సెట్
12. పోత్తూరి రాజేందర్ ఇండిపెండెంట్ అభ్యర్థి రెండో సెట్

## సోనియా తెలంగాణ ఇచ్చారు
# కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు




- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) : సోనియా తెలంగాణ ఇచ్చారు కాబట్టి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. దేశ ప్రయోజనాల కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర నరేంద్ర మోదీ, కేసీఆర్‌కు ఉందా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం వల్లే కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఎదిగారని జగ్గారెడ్డి చెప్పారు. దేశం కోసం ఇందిరా గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని తెలిపారు. ఇందిరా గాంధీ చిన్న వయసులోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, ఆరేళ్లు జైలు జీవితం గడిపారని చెప్పారు. దేశ ప్రయోజనాల కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర నరేంద్ర మోదీ, కేసీఆర్‌కు ఉందా అని జగ్గారెడ్డి నిలదీశారు. దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదంటూ బీఆర్ఎస్ నేతలు అంటున్నారని చెప్పారు. ఇందిరా గాంధీ 16 ఏళ్లు ప్రధానిగా ఉండి దేశంలో, ఉమ్మడి రాష్ట్రంలోని దళితులకు ప్రభుత్వ భూములను పంచి పెట్టారని తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకుని ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేసిందని జగ్గారెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించారని తెలిపారు. యువత భజరంగ్ దళ్ పాటలకు చిందులు వేయడం కాదని, చరిత్ర గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ దేశానికి అన్నీ చేసిన రాహుల్ గాంధీ కుటుంబాన్ని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు నిందిస్తున్నారని మండిపడ్డారు. దేశానికి కాంగ్రెస్ ఏం చేసిందని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇందిరా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆరేళ్ల జైలు శిక్ష అనుభవించారని గుర్తు చేశారు. స్వాతంత్ర కోసం జైలుకెళ్లినట్లు ఏ బీజేపీ నేతకు అయిన చరిత్ర ఉందా నిలదీశారు. ఇందిరమ్మకు ఉన్న చరిత్ర ప్రధాని మోడీ, అమిత్ షాకు ఉందా అని అన్నారు. బీజేపీ దేవుళ్లు, మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ పాలనలోనే ఉమ్మడి రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వచ్చాయని ఆయన అన్నారు. బీజేపీ నాయకులు దేవుళ్లు, మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు.

# చేనేతల పరిస్థితి చూస్తే మనసు చెలిస్తోంది

- హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఏప్రిల్ 23 (జనం సాక్షి) : హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం రోజున జమ్మికుంట లోని చేనేత సొసైటీ పర్యవేక్షణలో భాగంగా విచ్చేసి మాట్లాడుతూ చేనేతల పరిస్థితి చూస్తే మనసు చలించిపోతుందన్నారు. జమ్మికుంటలోని చేనేతలకు సంబంధించిన సొసైటీ పర్యవేక్షణకు వస్తే ఇందులో సుమారు 80 లక్షల వరకు స్టాక్ మిగిలి ఉందని దీంతోపాటు హుజరాబాద్ నియోజక వర్గంలో అన్ని సొసైటీలను కలుపు కొని సుమారు 6 కోట్ల వరకు స్టాకు కొనుగోలు చేయకుండా మిగిలి ఉందని అన్నారు. చేనేతలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలోని చేనేతలంతా కర్రు కాల్చి వాతపెట్టాలని ఈ సందర్భంగా వారిని కోరారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు తయారుచేసిన వస్తువులని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు తోపాటు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పారమిత పాఠశాల టాగ్ ప్రోగ్రామ్ విజయోత్సవ సభ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :నగరంలోని రంగినేని గార్డెన్స్ లో పారమిత ఉన్నత పాఠశాల అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన టాగ్ విజయోత్సవ వేడుకలను పారమిత విధ్యాసంస్థల అధినేత డా. ఇనుగంటి ప్రసాద రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పాఠశాలలో ప్రవేశ పెట్టిన ఈ టాగ్ ప్రోగ్రామ్ వల్ల కొత్త విషయాలు తెలుసుకోవాలనే కోరిక, ఎదుటివారికి సహాయం చేయాలనే ఆలోచన, మాలో ఆత్మవిశ్వాసం కలిగించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలో వచ్చిన గుణాత్మకమైన మార్పులను చూసి ఇంటర్నేషనల్ పాఠశాలలుగా చెప్పబడుతున్న పాఠశాలలో కూడా లేనటువంటి వినూత్న కార్యక్రమ మైన టాగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించి తమ పిల్లల అభివృద్ధి కి కృషి చేసిన పాఠశాల యాజమాన్యం పట్ల సభా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ డా. ప్రసాదరావు మాట్లాడుతూ... 2023 - 24 విధ్యా సంవత్సరంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కొరకు టాగ్ ప్రోగ్రామ్ విధ్యార్థులకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. టాగ్ ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థులు తమలో తాము ఒకరికి ఒకరు విధ్యాపరమైన విజ్ఞానం కొరకు సహాయం చేసుకుంటూ అట్టి భాధ్యతను ఆనందంగా స్వీకరించుకుంటూ విద్యార్థి స్థాయి నుండే ఎదుటి వారి సమస్యను అర్థం చేసుకుని వారికి సహాయం చేస్తూ, సమస్యల పరిష్కారం చేసుకునే ప్రయత్నంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం , తల్లదండ్రుల సహకారంతో పరిష్కారం కనుగొంటూ ప్రస్తుతం వారు తోటి విద్యార్థులు ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలో స్వయంగా తెలుసుకున్నారు. అలాగే ఈ టాగ్ ప్రోగ్రామ్ ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుదని ప్రకటించారు. అలాగే టాగ్ ప్రోగ్రామ్ లో మంచి ప్రతిభ కనబరచిన చిన్నారులను అభినందించి ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్రేక్ ఫాస్ట్ విత్ చైర్మన్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులు , తల్లిదండ్రులు పారమిత పాఠశాలల ఛైర్మన్ తో కలిసి అల్పాహార విందు స్వీకరించి ఒకింత ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, రితేష్ మెహత, శ్రీకర్, శర్మిష్ట, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టుల అనుమతులు ఇచ్చాకనే...
# ఇచ్చంపల్లి ముచ్చట మాట్లాడండి

- నీటి వాటాలు తేల్చకుండా ప్రాజెక్టుల అనుసంధానం ఏంటి?
- నదుల అనుసంధానం చేస్తే కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలు ఎడారి అవుతాయి
- ప్రాజెక్టులకు అనుమతులు వచ్చే దాకా కొట్లాడుతాం
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23 (జనం సాక్షి) : బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సమ్మక్క బ్యారేజ్, అదనపు టీఎంసీ, సీతారామ ప్రాజెక్టు, వార్ధా బ్యారేజ్ లకు అనుమతులు ఇచ్చాకనే ఇచ్చంపల్లి ముచ్చట మాట్లాడాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ గోదావరి, కృష్ణ రెండు నదులు నిరంతరం ప్రవహిస్తాయి నదుల అనుసంధానం ద్వారా పూర్వపు కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో మళ్లీ నీటి గోస తప్పదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి గోదావరి నది ఒక కల్పతరువని కేంద్రం ఎంఓయూ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం ఎంటన్నారు. గోదావరిలో తెలంగాణ వాటా తేల్చాలని కోటి ఎకరాలకు సాగు సాగునీళ్లు, త్రాగునీళ్లు ఇక్కడి నుంచే పోతాయని గోదావరి నది ప్రజలకు ఆధారమని అన్నారు. ఇచ్చంపల్లి దగ్గర పెద్ద డ్యాం కట్టి నీళ్లను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ నదుల అనుసంధానం ద్వారా పెద్ద అడవి ప్రాంతం కనుమరుగు కావడంతో పాటు, వ్యవసాయ భూములను కోల్పోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణ లో నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచి దీనిపై ఏం స్పందించడం లేదన్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు సర్వే 1985లో అప్పటి సీఎం ఎన్టీ రామారావు హయాంలో చేశారని పేర్కొన్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కార్యాలయం వరంగల్ లో ఉండేదని, అప్పుడు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వ్యతిరేకించాయన్నారు. గంగా నది నుంచి మహానదికి ఇంత వరకు సర్వే లేదని, గోదావరి నుంచి కృష్ణ, కావేరి నదులకు అక్కడి నుంచి తమిళనాడుకు ఎలా తరలిస్తారని దుయ్యబట్టారు. నీటి పంపకాల విషయం తేల్చకుండా ఎలా అనుసంధానం చేస్తారని, గోదావరి బేసిన్ లో తెలంగాణ వాటా 968 టీఎంసీలు రావాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ రైతాంగం ఏళ్ళ కాలంగా సాగునీళ్ల కోసం అనేక ఇబ్బందులు పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాకనే రైతుల బాధలు తొలిగిపోయాయని పేర్కొన్నారు. ఈ నీళ్లు వస్తేనే రైతులకు సాగునీళ్లు వస్తాయని, కరీంనగర్,, వరంగల్ జిల్లాల రైతులకు గోదావరి నీళ్లు మాత్రమే దిక్కన్నారు. నదుల అనుసంధానంపై బండి సంజయ్ సమాధానం చెప్పాలని, కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇవ్వమంటే ఇవ్వలేదన్నారు. కర్ణాటక, బుందేల్ ఖండ్ లలో ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇచ్చారని, బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఇప్పటి వరకు గోదావరి నీళు వాడుకోవడం జరుగుతుందన్నారు. గోదావరి జలాలను తరలిస్తే బ్రతుకులు ఏమవుతాయని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టు లు కట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నదుల అనుసంధానం నిలిపివేయాలని, గోదావరి నదిలో నీటి వాటాలు తేల్చాలన్నారు. రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఈ లేఖలు రాసి ఆగం చేస్తోందని 8-04-2024న కేంద్రం ఇతర రాష్ట్రాలకు లేఖలు రాసిందన్నారు. 47 టీఎంసీలతో సమ్మక్క బ్యారేజ్ కి క్లియరెన్స్ , సీతారామ ప్రాజెక్టు, వార్ధా ప్రాజెక్టు ల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నోటికి ఏదీ వస్తే అది అర్థరహితంగా మాట్లాడుతన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం కట్టక పోవడంతో 50 టీఎంసీల నీళ్లు వృధాగా పోయాయి.మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిన అంశంపై కేంద్ర ప్రభుత్వం అధికారులు చూసి వెళ్లి ఐదు నెలలు అయినా ఇప్పటి వరకు నివేదిక ఇవ్వలేదన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం కోసం టెండర్లు పిలుస్తున్నాం అన్నారు. మరి ఇన్ని రోజులు ఏమైందన్నారు. ఎంపీ బండి సంజయ్ స్పందించాలని నదుల అనుసంధానం చేయడం కాదు. దేవుళ్ళ పేరు మీద బ్యారేజీలు, ప్రాజెక్టు లు కట్టినోల్లం మాకు చెప్పుతారా దేవుడి గురించి అన్నారు. తెలంగాణ లోని పెండింగ్ ప్రాజెక్టుల అనుమతుల కోసెం ప్రాజెక్టు ల అనుమతుల కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు పొన్నం అనీల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
24 ఏప్రిల్ 2024

# బీజేపీ మేనిఫెస్టోలో విశ్వసనీయత ఎంత?

***రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలలో గుప్పిస్తున్న హామీలకు అడ్డూ అదుపూ ఉండడం లేదు. అలవికానీ హామీలతో జాతీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోల వంటకాలను ప్రజల్లోకి పోటాపోటీగా వదులుతున్నారు. వాగ్దానాల వరద పారిస్తున్నారు. ఎన్నికలు ఏరు దాటగానే మేనిఫెస్టోల తెప్పను తగలెయ్యడం పరిపాటిగా మారింది. ఆయా ప్రభుత్వాల డబ్బుతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఉచితలను ప్రకటించి ప్రజలను ప్రభావితం చేసి నాలుగు ఓట్లు దండుకోవడం రాజకీయ హక్కుగా మారింది. రాజకీయ పార్టీలు తమ విధి, విధానాలకు తగిన వాగ్దానాలు చేసుకునే స్వేచ్ఛను కోరడం తప్పు కాదు. అయితే జవాబుదారీతనం లేని మేనిఫెస్టోలకు అడ్డుకట్ట వేయడానికి వారు సిద్ధం కావాలి. చాలా దేశాలలో పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టో పాటు తమ పార్టీ ద్రవ్య ప్రణాళికను విధిగా జతపరుస్తున్నాయి. తాము చేసిన వాగ్దానాలకు అయ్యే అదనపు ఖర్చు వివరాలు ఈ నిధులను ఎలా సేకరిస్తారు? ఎక్కడ పనులు పెంచుతారు? ఎక్కడ కోతలు పెడతారు? అన్న వివరాలన్నీ తమ ద్రవ్యప్రణాళికలో నిర్దిష్టంగా వివరిస్తారు.***

ఎన్నికల సంఘం కొన్ని మార్గదర్శకాలను ప్రకటించినప్పటికీ, పార్టీలు మాత్రం ఎన్నికల ముంగిట్లోకి వచ్చేసరికి గెలిచాకా గాలికి వదిలేసే హామీలను తమ మేనిఫెస్టోల్లో గుప్పిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ఈ తరహా మేనిఫెస్టోల తీరుపై గతంలో సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దీనిపై చట్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించే వీల్లేనందున, దేనికి గల ప్రాధాన్యత రిత్యా ఎన్నికల కమిషన్ తక్షణమే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి పార్టీల ఎన్నికల మేనిఫెస్టో లకు మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించింది.

2014లో ముక్త కాంగ్రెస్ పేరుతో అధికారంలోకి వస్తే స్వీస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనం వెనక్కి తీసుకొస్తామనే బూటకపు వాగ్దానాలతో కేంద్రంలో బిజెపి మొదటి సారి సొంతంగా అధికారంలోకి వచ్చింది. కానీ ఇప్పటివరకు అలాంటిదేమీ జరగలేదు ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో నగదు జమ చేస్తామన్నారు అది చేయాలి పెద్ద నోట్లు రద్దు చేస్తామని చెప్పి ఏకంగా రెండు వేల నోట్లు తీసుకొచ్చారు, ఏమైందో ఏమోకానీ రెండువేల పెద్ద నోట్లు రద్దు కూడా చేయడం మూలంగా దాదాపు 15 లక్షల మంది ఉపాధి కోల్పోయారని గణాంకాలు చెపుతున్నాయి. దేశంలో ప్రజలను ఇబ్బందుల పాలు చేసింది. పాలకుల మాటలు నమ్మి 51.95 కోట్ల మేరకు జనధన ఖాతాలు తెరిచి, దింపుడు కల్లం ఆశతో ఎదిరిచూస్తున్నారు. 2019 ఎన్నికల్లో సంకల్పపత్రం పేరుతో ఓటర్ల దృష్టిని ఆకర్షించగలదని భావిస్తున్న 10 వాగ్దానాలు మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రధాన అంశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చింది. నిరుద్యోగం లేకుండా చేస్తామని ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాల ఏర వేసి 303 సీట్లతో విజయ దుందుభి మ్రోగించింది. రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత దేశానికి వెన్నెముకైన రైతన్న నడ్డివిరిచింది. ఏడువందల రైతులను పొట్టన పెట్టుకుంది. వ్యవసాయ అభివృద్ధి 5.2 నుంచి 3.3 శాతం పడిపోయింది. ఏడాదికి రెండు కోట్లు దేవుడెరుగు కానీ ఖాళీ ఉన్న 80లక్షల ఉద్యోగాలను నింపలేదనే అపవాదు ఉంది. మన రాజ్యాంగంలో జమ్ము కాశ్మీర్ కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి ఉంది అలాంటిది ప్రతిపక్షాల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా పార్లమెంట్లో బలం ఉందని ఆమోదింప చేసుకొని భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేశారు. 370 ఆర్టికల్ రద్దు ద్వారా ప్రత్యేక హక్కులు కలిగిన రాష్ట్రాల సార్వభౌమత్వాన్ని సర్వనాశనం చేసి, అదే రీతిలో అన్ని రాష్ట్రాలపై అధికారిక ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నిస్తుందనేది జగద్విదితం.

అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా వికసిత్ భారత్ లక్ష్యంగా 'సంకల్పపత్రం' పేరుతో 24 కీలక అంశాలతో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. దాదాపు 15 లక్షల మంది సలహాలు, సూచనలు స్వీకరించామని గొప్పలు చెపుతున్న బీజేపీ యువత, మహిళలు, రైతులకు, బడుగులకు తీవ్ర అన్యాయం చేసిందనే అభిప్రాయం నెలకొంది. మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చినా 2029వరకు పోటీ చేయకుండా నివారించింది. యువతకు కాలిగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయలేదు కదా? రైతులను ఉద్ధరించేది ఏముంది? నల్ల చట్టాలు తెచ్చి నట్టేట ముంచింది ఎవరని ప్రశ్నిస్తున్నారు. కులగణన పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ దశాబ్దంగా ఓబీసీలను నిర్లక్ష్యం చేసింది. హామీల మాయలో ఇప్పటికే ఎన్నోసార్లు మోసపోయిన ప్రజలను 'వికసిత్ భారత్' 2047 పేరుతో మరోమారు మభ్యపెడుతూనే ఉన్నారు. సుప్రీంకోర్టు అభిప్రాయపడ్డ విధంగా ప్రలోభ ఉచితాలు సమాజాభివృద్ధి కోసం పుట్టుకొచ్చినవి కావు ఇవి అడ్డదారిలో అధికారాన్ని పొందడానికి రాజకీయ పార్టీలు చేసిన విశ్వామిత్ర సృష్టి, ఇదే కొనసాగితే పేదరికం శాశ్వతం అవుతుంది అందరికీ తెలిసే అవకాశాలు త్రిశంకు స్వర్గంలో చిక్కుకుంటాయనే విమర్శ ఉంది. ఈ అంశాలతో మేనిఫెస్టోలో జవాబు దారి చట్టం చేయాలి. ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన పార్టీలను తదుపరి ఎన్నికల్లో పోటీ చేయకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలి. అప్పుడు వాగ్దానాలు చేసే హక్కు పార్టీలకు అమలు జరిపించుకునే హక్కు ప్రజలకు ఉంటుంది. ఎక్కడోకక్కడ, ఎవరో ఒకరు ఈ దిగజారుడును నిలువరించకపోతే ప్రజాస్వామ్యం నామమాత్రానికే మిగులుతుంది. 138 ఏండ్ల చరిత్ర గల కాంగ్రెస్ తెలంగాణ ఆరు గ్యారెంటీల మాదిరిగా జాతీయ కాంగ్రెస్ న్యాయ్ పాత్ర పేరుతో మేనిఫెస్టోలో ప్రకటించిన యువత, మహిళలు, రైతులు, కూలీలు, కులగణన హామీలు గేమ్ ఛేంజర్ గా మారనున్నాయి. అసలు వ్యవస్థల్లో స్పష్టమైన ఆరోగ్యకరమైన మార్పులు కనపడనన్నాళ్లు ప్రత్యామ్నాయం కోసం చూడడం సహజం. మేక్ ఇన్ ఇండియా పాలనలో పరిస్థితులు గతంలో కంటే బిన్నంగా ఉన్నాయా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి, తెలుగు రాష్ట్రాల్లో నాలుగు ఓట్లు సంపాదించుకునేందుకు తెలంగాణ పుట్టుకని ప్రశ్నించారు, తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని అంటే ఎన్నికల కోసం అని భావించాం కానీ, పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి విభజన హామీలను ఏ ఒక్కటి అమలు చేయనందున తెలంగాణ సమాజం గుణపాఠం చెప్పేందుకు సిద్ధమయ్యింది. మోడీని వర్తమానం భరించినా, భవిష్యత్తు క్షమించదనే ప్రచారం ఊపందుకుంది. ఉత్తరాదిన ప్రతికూలతలు ఎదుర్కొంటున్న మోడీని కాపాడడానికి అయోధ్య రాముడే దిక్కని విశ్లేషకులు భావిస్తున్నారు.



డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

# సబ్కా సాత్ నహీ! 'సత్యానాష్'

***కేంద్రం ఇచ్చిన సబ్కా సాత్, సబ్కా వికాస్ నినాదం, ఆచరణలో సబ్కా సత్యనాష్‌కు ఉపయోగపడుతున్నది. అభివృద్ధి, సంక్షేమం అంతా అదాని, అంబానీ లకే పరిమితం అయ్యింది. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈ రోజు రాజ్యాంగం పరిరక్షణ అందరి భాద్యత అయ్యింది. ప్రజాస్వామ్యంను కూడ కాపాడుకోవాలి. ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి. పీఎం నరేంద్ర మోడీ ఎన్నికల కోసం అబద్ధం మీద, అబద్ధం మాట్లాడుతున్నారు. కులం, మతం అంటూ మనుషుల్లో అబద్దాలు ప్రచారం చేసి, విద్వేషపూరిత ఉపన్యాసాలు ఇచ్చి, మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తున్నారు. విద్వేశాల, రాజకీయాలను ఓడించాలి!***

రానున్న ఐదు సంవత్సరాల లో ఏమి చేయనున్నారో పీఎం నరేంద్ర మోడీ తమ బీజేపీ మ్యాను ఫాస్టో లో చెప్పలేదు. 2036 లో ఒలంపిక్స్ గురించి, 2047 లో మేకిన్ ఇండియా విక్సిత్ భారత్ గురించి, మూడు నుంచి ఐదు ట్రిలియన్ ల ఎకానమీ గురించి చెబుతారు. భారత్ ప్రపంచం లోనే అతిపెద్ద హబ్ కానుందని చెబుతారు. గ్రీన్ ఎనర్జీ ఫార్మ్, సెమీ కండక్ట్, ప్రపంచ ఎకానమీ సెంటర్ గా భారత్ అంటారు. ప్రపంచం లో అతి శక్తి వంతం అయిన దేశంగా భారత్ ఆవిర్భవిస్తుంది అంటారు. ఇలా భారీగా ఉపాధి అవకాశాలు వస్తాయి అంటారు.

## ఉపాధి కల్పన లేదు!

దేశంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు పెరిగారు. యువత కు ఉపాధి అవకాశాలు అనడం తప్ప, ప్రతీ ఏడు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఈ పది ఏండ్లలో ఇవ్వాల్సిన 20 కోట్ల ఉద్యోగాల కల్పన గురించి ఏమి చేసారు? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు. 30 లక్షల కేంద్రం లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ గురించి ఒక్క మాట మాట్లాడలేదు! 130 స్టార్టప్ ల నుంచి భర్తీ చేసిన 37,260 ఉద్యోగాల నుంచి వారిని ఎందుకు తొలగించారో పీఎం చెప్పరు. 2022 లో రైతు ఆదాయం ను డబుల్ చేస్తామన్నారు, ఆ హామీ




నెరవేరలేదు. 83 శాతం యువతకు ఉపాధి లేదు. దేశంలోని 22 మంది వద్ద 70 కోట్ల మంది వద్ద ఉండాల్సినంత సంపద వెళ్ళింది.

## అసమానతలు దేశం అయ్యింది!

ప్రపంచం లో ఎక్కడ లేనంతగా అసమానతలు భారత్ లోనే ఉన్నట్లు పలు రిపోర్టులు స్పష్టం చేస్తున్నాయి. యువత కు ఉపాధి లేదు. గడచిన 40 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగింది. కుటుంబాల ఆదాయం తగ్గింది. నిత్య అవసరాల ధరలు పెరిగాయి. రైతుల కు గిట్టుబాటు ధర లేదు. దేశంలోని 60 శాతం మందికి చెందిన సంపద అంతా కేవలం ఐదు శాతం ఉన్న కార్పొరేట్ లు తమ స్వంతం చేసుకుని ఉన్నారు. కనీసం ఈ ఐదు శాతం మంది 2 శాతం ఐటి చెల్లిస్తే మూడేండ్ల పాటు 60 శాతం మందికి భోజనం పెట్ట వచ్చు, అని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. అయితే వీరికి ప్రభుత్వం ఐటి లలో వెసలు బాటు ఇస్తూ, బ్యాంకుల్లో రుణమాఫీ ఇస్తూ వారిని ప్రోత్సాహించడం విశేషం. పేదోడు మరింత పేదోడు అయిన పరిస్థితి ఉన్నది.

## నల్ల ధనవంతుల కోసమే!

పెద్ద నోట్ల రద్దు నల్ల ధనం అరికట్టడాని కోసమే అన్నారు. వారిని కాపాడారు. నల్ల ధనం మీద నియంత్రణ కోసమే ఎలాక్టోరోల్ బాండ్స్ ద్వారా పార్టీ లకు చందా ఇచ్చే విధానం అమలు చేశామని, తాజాగా పీఎం మోడీ ఒక ఇంటర్వ్యూ లో పేర్కొనడం విశేషం. అది తన మదిలో ప్లానే అంటారు, ఆయన, విపక్షాలు తమకు నిజాయితీ పరులు చందాలు ఇస్తే ఓర్వలేక పోయారని, పీఎం పేర్కొనడం ను బరి తెగించి అవినీతిని నీతి అనడం కాక ఏమనగలం? ఈడీ, సిబిఐ, ఐటి దాడులు జరిగిన తర్వాత ఆయా కంపెనీలు బీజేపీ కి చందాలు ఇచ్చి కేసుల నుంచి తప్పుకోవడం ను కూడ పీఎం సమర్థిస్తున్నారు అన్నట్టే కదా? తానా షాహీగిరి నెత్తినెక్కి ఎలాంటి మాటలు చెప్పిస్తున్నది దేశం చూస్తున్నది. సుప్రీం కోర్ట్ ఎలక్టోరోల్ బాండ్స్ విధానం రాజ్యాంగ విరుద్ధం అని, రద్దు చేస్తే, రద్దు తప్పు అనేవిధంగా పీఎం మాట్లాడుతారు. ఎలాగైతే అవినీతి ఆరోపణలు ఉన్న నేతలు బీజేపీ లో చేరిపోయాక నిజాయితీ పరులు అయిపోతున్నారో, అలాగే ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా బీజేపీ కి చందాలు ఇచ్చిన అవినీతి పరులు, వారి కంపెనీలు నిజాయితీ గలవి అయిపోతున్నాయి. ఎంత విడ్డూరం అంటే ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా చందాలు ఇచ్చేవారు, తమ నల్ల ధనం, తెల్ల ధనంగా మార్చుకుంటున్నారు, అనకుండా నల్ల ధనం కట్టడి అంటారు, పీఎం, అసలు ఆయన ఏం మాట్లాడుతున్నారో, ఎందుకోసం అలా మాట్లాడుతున్నారో, తెలియదు కాని, ఇదంతా ఇప్పుడు దేశం చూస్తున్నది. దేశంలో విషయం మీద చర్చ జరుగుతున్నది. పీఎం ఇంటర్వ్యూ లో ఎలక్ట్రోల్ బాండ్స్ మీద మాట్లాడిన మాట్లాడిన మాటల మీద ప్రతీ భారతీయుడి దృష్టి పడింది! ఎన్నికల్లో ఇప్పటికే ఇదో విషయం అయిపోయింది. ఇక పీఎం మాటలు బయటకు రాగానే మరింత దృష్టి పెరిగింది. విపక్షాలు టార్గెట్ గా పీఎం తన మీద చేసే ప్రతీ ఆరోపణ మీద కౌంటర్ చేస్తున్నారు. అయితే కొన్ని కౌంటర్ లు బెడిసికొడుతున్నాయి! ఈ ఎలక్టోరోల్ బాండ్ మీద పీఎం కౌంటర్ పరిస్థితి కూడ తిరిగి ఇరకాటంలోకి ఎన్నికల వేళ బీజేపీ ని జనం ముందు నిలిపే పరిస్థితి వచ్చింది, ప్రశ్నిస్తున్నారు. బీజేపీ కి ఓటు వేసేది లేదని రైతులు, ఝూట్లు ఓపెన్ గా నిర్ణయాలు తీసుకున్నారు. ఇదేది కూడ పీఎం మోడీ కి మింగుడు పడడం లేదు, అంటే అతిషయోక్తి కాదు! ఈ పరిస్థితులలో పీఎం మోడీ ఏం మాట్లాడుతున్నారో, ఆయనకే అర్థం అయ్యే పరిస్థితి లేదు! ఇదంతా ఇప్పుడు వెరసి ఓటర్లు అలోచించి ఓటు వేసే పరిస్థితి వచ్చేసింది! ఇది కూడ ఇప్పుడు భరించలేక పోతున్నారు. అబద్దాల మీద అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారు!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# టీబీజీకేఎస్ 21 ఏళ్ల ప్రస్థానం

## నేడు గోదావరిఖనిలో టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రతినిధుల సభ

తెలంగాణ రాష్ట్ర సాధన, సింగరేణి కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే లక్ష్యంగా 27, జనవరి, 2003 నాడు గోదావరిఖనిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేతుల మీదుగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పురుడు పోసుకున్నది. తెలంగాణ ప్రాంతానికి ఆర్థికంగా గుండెకాయగాను, ఉపాధిని కల్పించే కల్పవృక్షంగాను సింగరేణి సంస్థ విరాజిల్లుతున్నది. ఆనాడు సింగరేణిలో ఆంధ్ర అధికారులు తిరుగులేని పెత్తనాన్ని కొనసాగిస్తున్నారు. భూగర్భంలోకి వెళ్లి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నల్ల బంగారాన్ని వెలికి తీసే నల్ల సూరీళ్లంటే కొందరు అధికారులకు, ఉద్యోగులకు కూడా చిన్న చూపు, చులకన భావమే నెలకొని ఉండేది. అడుగడుగునా వివక్ష, నిర్లక్ష్యం విచ్చలవిడిగా కొనసాగేది. సింగరేణిలో కాంట్రాక్టు పనులు నిర్వహించే బడా సంస్థలన్నీ కూడా ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారివే కావడం గమనార్హం.

సింగరేణిలో విరివిగా లభించే ప్రాణాపాయకరమైన కోల్ పిల్లర్ ఉద్యోగాలకు కూడా తెలంగాణ ప్రజలు నోచుకోని స్థితి ఏర్పడింది. అప్పటివరకు సింగరేణిలో అమలవుతున్న డిపెండెంట్ ఉద్యోగాలను కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగాను, ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న సమయంలో నిలిపివేశారు. కేంద్రంలోని కాంగ్రెస్ భాగస్వామ్య పార్టీల ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వలన దేశంలోని అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. సింగరేణిలో కూడా ఉద్యోగాలకు కత్తెర వేశారు. గోల్డెన్ హ్యాండ్ షేక్, విఆర్ఎస్ పథకాలను ప్రవేశపెట్టి వేలాదిమంది కార్మికులను ఇల్లకు పంపించి వేశారు. మహిళా కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేసే విధంగా ఒత్తిడి తీసుకువచ్చారు.

సింగరేణిలో నెలకొని ఉన్న సంక్షోభం, వివక్ష సమయంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావం నుంచి కార్మికుల పక్షాన నిలబడి, కలబడే కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టింది. యాజమాన్య అనుకూల సంఘాలు, కార్మిక వ్యతిరేక సంఘాల బండారాన్ని కార్మికుల ముందు ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తూ వచ్చింది. కార్మికుల పక్షాన వారి హక్కులు, డిమాండ్లు, కోరికలు నెరవేర్చడం కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్న తీరును కార్మికులు అర్థం చేసుకో వడం మొదలైంది. 2003 లోనే జరిగిన సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికలలో ఆర్జీ 2 డివిజన్ లో టీబీజీకేఎస్ ను గెలిపించి ప్రాతినిధ్య సంఘంగా కార్మికులు అవకాశం కల్పించారు. 2007లో జరిగిన ఎన్నికలలో ఆర్జీ 2, ఆర్జీ 3 తో పాటు మందమర్రి డివిజన్ కూడా కైవసం చేసుకుని తన సత్తా చాటింది. 2012లో జరిగిన ఎన్నికల్లో ఐదు డివిజన్ లలో ప్రాతినిధ్య కార్మిక సంఘం గాను, రాష్ట్ర గుర్తింపు కార్మిక సంఘం గాను విజయకేతనం ఎగురవేసింది. తిరిగి 2017 లో జరిగిన ఎన్నికలలో 9 డివిజన్ లలో ప్రాతినిధ్య సంఘంగాను, మరోమారు రాష్ట్ర గుర్తింపు కార్మిక సంఘం గాను గులాబీ జెండా గెలిచి అనేక హక్కులను సాధించి పెట్టింది.

**కార్మికులతో మమేకమై టీబీజీకేఎస్ పోరాటాలు :** సింగరేణి ప్రాంతం ఉలిక్కిపడేలా 17 జూన్ 2003న గోదావరిఖని 7 ఎల్ఈపి గనిలో జరిగిన ఘోర ప్రమాదంలో 17 మంది కార్మికులు జల సమాధి అయ్యారు. మరణించిన కార్మిక కుటుంబాలకు ప్రత్యేక ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని, ప్రమాదంపై న్యాయవిచారణ జరపాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గనిపైన నిరసన పోరాటానికి దిగింది. పోలీసుల బెదిరింపులను హెచ్చరికలను ఖాతరు చేయకుండా సింగరేణి సిఎండి ఆర్ హెచ్ ఖ్వాజా, అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎదుట తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రత్యేక ఎక్స్ గ్రేషియా ఇవ్వకుండా ఇక్కడి నుండి కదలనివ్వబోమని ముఖ్యమంత్రి కాన్వాయ్ ను అడ్డుకున్నారు. కార్మికుల మరియు వారి కుటుంబ సభ్యుల కోపాన్ని, టీబీజీకేఎస్ ఆందోళనలను గమనించిన ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దిగివచ్చి ఆరు లక్షల రూపాయల ప్రత్యేక ఎక్స్ గ్రేషియా ఇవ్వడానికి అంగీకరించింది. యూనియన్ ముఖ్య నాయకులు మిరియాల రాజిరెడ్డి, నూనె కొమరయ్యతో పాటు మరో 12 మందిపై కేసు నమోదు అయ్యింది. నాయకులను అరెస్టు చేసి జైలుకు తరలించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొనడం వలన ఎస్మా చట్టాన్ని ప్రయోగించి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను అణిచివేయడానికి కార్మిక నాయకులను జైలు పాలు చేశారు. టీబీజీకేఎస్ అగ్రనాయకత్వం జైలుకు వెళ్లిన, అక్రమ కేసులు బనాయించిన, బెదరకుండా రాష్ట్రాన్ని సాధించేవరకు పోరాడిన చరిత్ర కార్మికులు గమనించాలి.

16 అక్టోబర్ 2003లో గోదావరిఖని 8 ఏ గనిలో గని పైకప్పు కూలి పదిమంది కార్మికులు చనిపోయారు. 2002 సంవత్సరంలో జీడీకే ఎనిమిదవ గనిలో ఎల్‌హెచ్‌డి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ గని పైకప్పు కూలిన ప్రమాదంలో సజీవ సమాధి అయ్యాడు. సత్యనారాయణ మృతదేహాన్ని కూడా బయటకు తీసుకురాలేకపోయారు. ఈ రెండు ప్రమాదాలలో కూడా కార్మిక కుటుంబాలకు చట్టబద్ధంగా వచ్చే డబ్బులతో పాటు ప్రత్యేక ఎక్స్ గ్రేషియా కూడా ఇప్పించిన ఘనత టీబీజీకేఎస్ దే.

**సాధించిన డిమాండ్లలో కొన్ని :** డిపెండెంట్ ఉద్యోగం చేపట్టే కార్మికుల పిల్లలను అదే డివిజన్ లో బదిలీ పిల్లర్ పోస్టింగ్ ఇచ్చే విధంగా యాజమాన్యాన్ని ఒప్పించి, కార్మికులు డిస్మిస్ కాకుండా కాపాడడం జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత కీలకమైన 35 రోజుల సకలజనుల సమ్మె పోరాటాన్ని టీబీజీకేఎస్ నేతృత్వంలో కొనసాగించారు. మరో ఏడు రోజులు సింగరేణి కార్మికులు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం సందర్భంగా సమ్మె చేశారు. శ్రీకృష్ణ కమిటీ సభ్యుల పర్యటనకు వ్యతిరేకంగాను టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్రమ అరెస్టుకు నిరసనగాను పోరాడిన చరిత్ర టీబీజీకేఎస్ దే. టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో ఏర్పడిన తర్వాత సకల జనుల సమ్మె కాలపు వేతనాలు ఇప్పించడం. తెలంగాణ ఇంక్రిమెంట్ ఇప్పించడం మహిళలకు ఉద్యోగాలు ఇప్పించడం అత్యంత కీలకమైనటు వంటి భారతదేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థలో కూడా అమలుకు నోచుకోని డిపెండెంట్ ఉద్యోగాల ప్రక్రియను ప్రారంభించిన ఘనత టీబీజీకేఎస్ దే.

కార్మికులతో పాటు కార్మికుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా ఉచిత కార్పోరేట్ వైద్యం ఇచ్చే విధంగా యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగింది. మహిళా ఉద్యోగులకు ఆరు నెలల ప్రసూతి లీవ్ సౌకర్యం, రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్ ఇప్పించారు. సింగరేణి కల్పించిన నివాసగృహములలో నివసించే కార్మికులకు ఉచిత విద్యుత్ తో పాటు ఏసి పెట్టుకునే అవకాశం కల్పించారు. ఐఐటి, ఐఐఎం లలో చదివే కార్మికుల పిల్లలకు చెల్లించిన ఫీజు మొత్తాన్ని కార్మికులకు తిరిగి చెల్లించే విధంగా ఒప్పించడం జరిగింది. సొంత గృహాన్ని నిర్మించుకున్న కార్మికులు బ్యాంకు ద్వారా పొందిన 10 లక్షల రూపాయల పై వడ్డీని సింగరేణి యాజమాన్యమే చెల్లించే విధంగా ఒప్పించారు. అంబేద్కర్ జయంతి మరియు క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి సెలవు దినాలను పి హెచ్ డి ప్రకటించి ఆర్థిక ప్రయోజనం కల్పించారు. గని ప్రమాదం, మెడికల్ అన్ ఫిట్, విధి నిర్వహణలో ఉండి మరణించిన కార్మిక కుటుంబంలో ఉద్యోగం చేయడానికి అనాసక్తి ప్రదర్శిస్తే, 25 లక్షల రూపాయల నగదును బాధిత కుటుంబాలకు యాజమాన్యం చెల్లించే విధంగా ఒప్పందం చేయడం జరిగింది. గతంలో గని ప్రమాదంలో లేదా ఇతర ఏ కారణం చేతనైనా కార్మికుడు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు లక్ష / 75 వేల రూపాయలు మాత్రమే చెల్లించేవారు. దానిని 20 లక్షలు /15 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెల్లించే విధంగా ఒప్పించడం జరిగింది. సత్తుపల్లి, భూపాలపల్లి ఏరియాలో డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్ల నిర్మాణం చేయించారు. డిస్మిస్ అయిన కార్మికులకు మూడు దఫాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. భూగర్భ గనులలో పనిచేసే కార్మికులు మెడికల్ అన్ ఫిట్ అయినవారికి సర్ఫేస్ లో ఉద్యోగం ఇచ్చినా బేసిక్ వేతనంలో ఎలాంటి కోత విధించకుండా ఒప్పందం చేసుకోవడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా ఏసి కమ్యూనిటీ హాల్లను నిర్మించే విధంగా యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగింది. సింగరేణి కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని ఉచితంగా యూనిఫామ్ బట్టలు మరియు బట్టలు కుట్టడానికి అయ్యే ఖర్చును కూడా ఇప్పించారు. స్పోర్ట్స్ లో పాల్గొనే కార్మికులకు ఓడి మస్టర్ ఇప్పించారు. పీఎంఈ వైద్య పరీక్షలకు వెళ్లే కార్మికులకు ఓడి మస్టరు ఇప్పించారు. కార్మికుడి కూతురు రెండవ డెలివరీ కూడా సింగరేణి వైద్యశాలలో ఉచితంగా ఇవ్వడానికి ఒప్పించడం జరిగింది. ఈ రకంగా అనేక హక్కులను సాధించి, పోయిన హక్కులను తీసుకువచ్చిన ఘన చరిత్ర తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానిదే.



- మదాసి రామమూర్తి
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు

# భారత రాజ్యాంగ 73వ సవరణ చట్టం భారతదేశంలో స్థానిక స్వపరిపాలన

భారతదేశ ప్రజాస్వామ్య పరిపాలనలో ప్రజా అవసరాలు తీర్చుటకు, భారత దేశ రాజ్యాంగం పరిపాలన వికేంద్రీకరణను ప్రవేశపెట్టింది. మనదేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయటంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ లను మరింత బలోపేతం చేయడానికి, వాటికి తగినంత అధికారాలు, ఆర్థిక వనరులు కల్పించడం చాలా అవసరం. భారతదేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థల చరిత్ర చాలా పురాతనమైనది. గ్రామసభలు, పట్టణ పాలన సంస్థలు, వంటి స్థానిక స్థాయిలలో పాలన నిర్వహించే సంస్థల ఉనికి వేదా కాలం నుంచే ఉంది. వేదా కాలంలో గ్రామసభలు, పురసభలు వంటి స్థానిక సంస్థలు పన్నుల వసూలు, న్యాయం, పారిశుద్ధ్యం, వంటి పనులను నిర్వహించేవి. మధ్యయుగ కాలంలో రాజులు గ్రామ పెద్దలను పట్టణ పెద్దలను, నియమించారు. వీరు పన్నుల వసూళ్లు, న్యాయం, పరిపాలన అంటే పనులను చూసుకునేవారు. ఆధునిక కాలంలో బ్రిటిష్ పాలన సమయంలో 1882లో స్థానిక ప్రభుత్వాల చట్టం ద్వారా గ్రామపంచాయతీలు, తాలూకా బోర్డులు, జిల్లా బోర్డులు, ఏర్పాటయ్యాయి. ఈ చట్టం స్థానిక స్వరిపాలనకు ఒక ఆధునిక పునాది వేసింది. భారతదేశ్యానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం 73, 74 సవర్ణల ద్వారా స్థానిక స్వపరిపాలన సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించబడింది. 1992లో పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పంచాయతీరాజ్ సంస్థలు ఏర్పాటు అయ్యాయి. నగరపాలక సంస్థలకు కూడా ప్రత్యేక చట్టాలు వచ్చాయి. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చటంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. పారదర్శకత, జవాబిదారితనం, ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సహాయ పడుతున్నాయి. ఈ చట్టం పంచాయతీల కింద అధికారులను కూడా కల్పిస్తుంది. స్థానిక పన్నులు విధించడానికి మరియు వసూలు చేయటానికి అధికారం స్థానిక సంస్థల ప్రభుత్వాలకు ఉంటుంది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళిక చేయడానికి మరియు అమలు చేయటానికి, ప్రాథమిక విద్య ఆరోగ్యం పారిశుధ్యం అంటే సేవలు అందించడానికి స్థానిక ప్రభుత్వాలకు ఎక్కువ అధికారాలు ఉంటాయి. మూడు అంచెల పంచాయతీ వ్యవస్థ లో ఎస్సీ ఎస్టీ మహిళలకు 1/3 రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం జరిగింది. గ్రామీణ స్థాయి లను మహిళలలో రాజకీయ చైతన్యం కల్పించే ఉద్దేశంతో మహిళలకు 33 నుంచి 50% వరకు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం జరిగింది. దేశ అభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర వహించాల్సిన అవసరం ఉందనే ఉద్దేశంతోటి. మహిళలు గ్రామీణ స్థాయి నుంచి వారి యొక్క గ్రామ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించినట్లయితే అది జాతీయ అభివృద్ధికి తోడ్పడుతుందని ఉద్దేశంతో మహిళా రాజకీయ చైతన్యంతో స్థానిక స్వపరిపాలన సంస్థలు మహిళలకు అధిక ప్రాధాన్యత నివ్వటం జరుగుతుంది. పంచాయతీలకు తగిన ఆర్థిక వనరులను కేటాయించడం. అవినీతి మరియు పారదర్శకత లేకుండా చేయడం. పంచాయతీ వ్యవస్థలో లింగ అసమానత మరియు సామాజిక వివక్షతను నిర్మూలించడం బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వటం. 1992 73వ రాజ్యాంగ సవరణ చట్టం ముఖ్య ఉద్దేశం.

- పూసపాటి వేదాద్రి, కవి, సాహితీ విశ్లేషకులు

# బీఆర్ఎస్‌ను ఇరుకున పెడుతున్న కాంగ్రెస్, బీజేపీ

గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి హైటెన్షన్ ప్రచారం సాగిస్తున్నారు. అధిక స్థానాల కోసం బీజేపీ రామబానాన్ని ఎక్కు పెట్టింది. రాష్ట్రంలో ఎన్నికల సమరం ఊపందుకుంటుంది. గత నాలుగు నెలల క్రితం అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండమ్ గా భావిస్తుంది. పదేళ్ల అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్లెమెంటు ఎన్నికతో ఉనికి కోసం పాకులాడుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ద్వితీయ స్థానం కోసం భారతీయ జనతా పార్టీ మోదీ గ్యారంటీని వాడుకుంటుంది. గత నాలుగు మాసాలుగా తెలంగాణలో టచ్ రాజకీయాలు జోరందుకున్నాయి. బీఆర్ఎస్ శిభిరం రోజుకింత బలహీన పడుతోంది. గాంధీ భవన్ చేరికలతో కళకళలాడుతోంది. బలమైన నాయకులను గుర్తించి కమలం నేతలు తమ గూటికి పిలిపించుకుంటున్నారు. దీంతో రాజకీయాల్లో కొత్త ముఖాల సంఖ్య రోజు రోజకు పెరుగుతోంది.

గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హై టెన్షన్ ప్రచారం సాగిస్తున్నారు. అధిక స్థానాల కోసం బీజేపీ రామ బానం సంధిస్తుంది. మోదీ గ్యారంటీలను జనంలోకి తీసుకెళు తోంది. బీఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం కేసీఆర్ నే నమ్ముకుంటున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పక్షాలు మైండ్ గేమ్ పాలిటిక్స్ కు తెరలేపాయి. కాంగ్రెస్ ప్రజాపాలన కూడ ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా మారింది. వంద రోజుల్లోనే కాంగ్రెస్ పాలన ప్రజలను కష్టాల్లోకి నెట్టేసిందని బీఆర్ఎస్ దుమ్మెత్తి పోస్తుంది. విద్యుత్, తాగునీరు, వర్షాభావ పరిస్దితులను అనుకూలంగా మల్చుకుంటూ ప్రభుత్వ వ్యతిరేక ప్రచారానికి తెరలేపింది. కాంగ్రెస్ కు పాలన చేత కావడం లేదని బీజేపీ వేలెత్తి చూపిస్తుది. హామీలు అమలు కావడం లేదని ప్రచారం చేస్తుంది. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు జరుపుతున్నామని, మరిన్ని హామీలను అమలు చేసి చూపిస్తామని కాంగ్రెస్ చెప్పుకుంటుంది. శాసనసభ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను 90 శాతం వరకు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ వ్యయం 10 లక్షల రూపాయలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల కోసం నిధులు మంజూరు చేయడంతో పాటు ఇప్పటికే వేలాది మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందచేసింది. టీఎస్ పి ఎస్ సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగా భర్తీ కోసం వేగవంతమైన చర్యలు చేపట్టింది.

రైతుల రుణ మాఫీ పథకం ఆగస్టులో అమలులోకి రానుందని, రైతులు పండించిన పంటలకు 500 రూపాయల వరకు బోనస్ కూడా వర్తింపచేయబోతున్నామని వెల్లడించింది. ఉద్యోగులు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళల ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందని వెల్లడించింది. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల మేరకు అప్పులు చేయడంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఏర్పడుతున్న నిధుల కొరతను అధిగమించడానికి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని చెప్పుకుంటుంది. గత పదేళ్ల పాలనలో కొన్ని తప్పులు చేశామని బీఆర్ఎస్ చెంపలేసుకుంటుంది. ఇక మీదట తప్పులు జరగకుండా జాగ్రత్త పడతామని ప్రజలకు హామీ ఇస్తుంది. అయితే, బీఆర్ఎస్ అధినేత నియంతృత్వ పోకడలు, ఏక స్వామ్య విధానాలు, అనాలోచితంగా చేసిన భారీ వ్యయం, ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలు, అవినీతి, లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవిత అరెస్టు, బీఆర్ఎస్ నేతల భూ కుంభకోణాలు ఒకొక్కటిగా బయటికి రావడంతో ఆ పార్టీ నేతలు కేసీఆర్ పై విశ్వాసం కోల్పోయి కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఒక దశలో బీఆర్ఎస్ టికెట్ పై పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ఎవరూ ముందుకు రాని పరిస్దితిని బీఆర్ఎస్ ఎదుర్కొంది. అతి కష్టం పై కొందరిని బతిమిలాడి మరీ రంగంలోకి దింపింది. రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లో 10 నుండి 12 స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. నాలుగు నుండి ఆరు స్థానాలకు తగ్గకుండా గెలుచుకోవాలని బీజేపీ యత్నిస్తుంది. ఈ లక్ష్యం చేరుకొనే విధంగా అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తున్నాయి. బీఆర్ఎస్ ఎంతగా ప్రయత్నించినా ఒకటి రెండు స్థానాలకే పరిమితం అయ్యే పరిస్దితి నెలకొంటుందని సర్వే నివేదికలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ ఊపు మీదుండటంతో ఈ రెండు పార్టీల వైపే ఓటర్లు చూస్తున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గే, సీనియర్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ వైఫల్యాలపై ఎన్నికల బానాలను ఎక్కుపెట్టారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అవకాశం ఉంది.

- కొలను వెంకటేశ్వర రెడ్డి
ఎస్పీ జైల్స్ (రిటైర్డ్)

# దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు మోదీకే



కొండా సంగీతా రెడ్డి

**హైదరాబాద్, 23 ఏప్రిల్ (జనంసాక్షి)**

దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని కొండా సంగీతా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ కార్పొరేషన్‌లో ఆమె తన భర్త, చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. మోదీ ఆర్థిక విధానాలు, సంస్కరణల ఫలితంగానే దేశం ఇవాళ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో ఎదిగిందని ఆమె చెప్పారు. మరి కొద్ది రోజుల్లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడానికి మోదీని మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందని కొండా సంగీతా రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృద్ధి పథంలో నడిపించొచ్చని కొండా సంగీతా రెడ్డి సూచించారు. ఈ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నూతన స్టోర్ ప్రారంభించిన 'ట్రెండ్స్'

**ఖైరతాబాద్, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :**

దేశంలోనే అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న దుస్తులు, యాక్సెసరీస్ స్పెషాలిటీ చైన్ రిలయన్స్ రిటైల్ ట్రెం డ్స్ తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లా కాగ జ్ నగర్ పట్టణంలో కొత్త స్టోర్ను ప్రారంభించినట్లు ట్రెండ్స్ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడు దల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలోని వినియోగదారులతో దాని ప రిధిని, కనెక్షన్ ను బలోపేతం చేయడం ద్వారా మెట్రోలు, మినీ మెట్రోల నుండి టైర్ 1,2 పట్టణాలకు విస్తరించిందన్నారు. కాగజ్ నగర్‌లోని ట్రెండ్స్ స్టోర్ ఆధునిక రూపాలు, వాతావరణాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఈ ప్రాంత వినియోగదారులకు సంబం ధించిన మంచి నాణ్యత, ఫ్యాషన్ సరుకుల ఉత్తేజకరమైన శ్రేణిని కలిగి ఉందన్నారు. సరస మైన, డబ్బుకు అధిక విలువగా కనిపించే ధరలలో ఉందన్నారు. ఈ పట్టణంలోని వినియోగదారులు ట్రెండీ ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, ఫ్యాషన్ యాక్సెసరీస్ కోసం ఆహ్లాదకరమైన ధరలలో షాపింగ్ చేయడం ప్రత్యేకమైన, అద్భుతమైన అనుభవాన్ని ఆశించవచ్చన్నారు.



## ఎర్లీ బర్డ్ పథకానికి వారం రోజులే గడువు

- రూ. 5.11 కోట్ల ఆస్తి పన్ను చెల్లించి రూ.26.92 లక్షల రిబేట్ పొందిన యశోద ఆసుపత్రుల యాజమాన్యం
- జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 23(జనం సాక్షి):**

హైదరాబాద్ నగర ప్రజలు ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పిలుపునిచ్చారు. ఎర్లీ బర్డ్ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరం హైదరాబాద్ నగరంలోని యశోద ఆసుపత్రుల యాజమాన్యానికి సంబంధించిన వివిధ ప్రాంతాల్లో గల (11) ఆసుపత్రులు ఈ సంవత్సరం ఆస్తి పన్ను రూ.5,38,55,471కు గాను రూ.5,11,73,133లు చెల్లించి, 5 శాతం రిబేటు క్రింద రూ. 26,92,790 రిబేట్ పొందారని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆస్తిపన్నుకు సంబంధించిన చెక్కులను యాజమాన్యం వారు కమిషనర్ కు అందజేశారు. ఎర్లీ బర్డ్ పథకం ఈ నెల 30తో ముగియనున్నందున 2024-25 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఆస్తి పన్ను ఇంకా ను చెల్లించని వారు వెంటనే పన్ను మొత్తం చెల్లించి ఐదు శాతం రిబేటు పొందాలని కమిషనర్ సూచించారు.



## ఇంటి పన్నుపై ఐదు శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**20వ వార్డు కౌన్సిలర్ సంగీత ఠాకూర్**

**తాండూరు ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటిపై మున్సిపల్ అధికారులు ఐదు శాతం రాయితీని తగ్గించారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వియం చేసుకోవాలని 20వ వార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. మంగళవారం 20వ వార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ తన ఇంటి పన్ను చెల్లించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మున్సిపల్ నుంచి ఏప్రిల్ నెలలో ఐదు శాతం రాయితీపై టాక్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిపై వచ్చే టాక్స్‌ను ఇన్ టైంలో కట్టి మున్సిపల్ ఆదాయాన్ని పెంచాలని తెలిపారు. ఈ నెల 30 వరకు అవకాశం ఉన్నందున తమ తమ ఇంటి పన్నును చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంబందిత అధికారులు తదితరులున్నారు.

# మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు

- కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి
- ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**మహేశ్వరం ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఉప్పల్ ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్ పెట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్, విశ్వకర్మ ముద్దుబిడ్డ మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, విశ్వబ్రాహ్మణ సీనియర్ నాయకులు బీసీ సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి, విశ్వకర్మ ఓబిసి సెల్ చైర్మన్ పూసల బ్రహ్మచారి, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర జిల్లా నాయకులు కుల బంధువులు పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారోజు కుమార్ చారి, మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మహిళా సంఘం



అధ్యక్షురాలు రేణుక, సిర్ల హిల్స్ కాలనీ యువకిశోరం ఎస్ అనిల్, యువకులు మహిళలు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికలలో కమలం గుర్తుపై ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని తెలియజేశారు.




## నగరంలో ఓవర్సీస్ ఆఫీస్ ప్రారంభించిన లంక ఎస్ఎస్ఎల్

**మార్కెట్లోకి లంక ఎస్ఎస్ఎల్ సుపీరియర్ జీఐ వైర్ ప్రొడక్ట్స్**

**ఖైరతాబాద్, ఏప్రిల్ 23 (జనం సాక్షి):**

జీఐ వైర్ ఇండస్ట్రీ దిగ్గజం, శ్రీలంకకు చెందిన ప్రముఖ కంపెనీ లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్ ఎల్ఎస్ఎస్ఎల్ భారతీయ మార్కెట్లో రెండు ప్రత్యేకమైన గాల్వనైజ్డ్ స్టీల్ వైర్లను లాంఛ్ చేసింది. లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పౌల్ట్రీ 300, లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రీమియం 100 పేర్లతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. పౌల్ట్రీ రంగంలో వినియో గించేందుకు ఈ హైక్వాలిటీ ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇండియన్ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఎల్.ఎస్.ఎస్.ఎల్ ఈ ప్రొడక్ట్స్ ను రూపొందించింది. హైదరాబాద్‌లోని రాడిసన్ హైటెక్ సిటీ హోటల్ లో ఈ కార్యక్రమం జరిగింది. వీటితోపాటుగా లంక ఎస్ఎస్ఎల్ తన తొలి ఓవర్సీస్ ఆఫీస్‌ను హైదరాబాద్ లో ప్రారంభిం చింది. గచ్చిబౌలిలో దీన్ని ఏర్పాటు చేశారు. ఈబీ క్రిసీ గ్రూప్ ఛైర్మన్ ఎస్.డి.ఆర్ అరుద్ ప్రగాసం ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ డిసిల్వా (డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లంక స్పెషల్ స్టీల్స్), నటరాజన్ (మేనేజింగ్ డైరెక్టర్ సేలం వెల్డ్ మెష్), ఉదయ్ సింగ్ బయాస్ (ప్రెసి డెంట్ ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్ మెంట్ మాన్యు ఫాక్చరర్స్ అసోసియేషన్), చక్రధర్ రావు(ఛైర్మన్ చక్ర పౌల్ట్రీ లిమిటెడ్, ఐపీపీ ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్ మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్), గేయన్ పతినాయక (సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్-లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్) తదితరులు పాల్గొన్నారు.



## నిండు మనస్సుతో ఆశీర్వదించండి:ఈటల

**ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

విశ్వకర్మలు నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలని మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ వేదిక జరిగిన ఎల్బీనగర్-ఉప్పల్ నియోజకవర్గాల విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా ఈటెల రాజేందర్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు పాల్గొన్నారు. కుందారం గణేష్ చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెండు నియోజకవర్గాల విశ్వకర్మ సంఘాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు ముక్తకంఠంతో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడికి బహుమతిగా డిల్లీకి పంపిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ..కేంద్రంలో మళ్లీ వచ్చేది భారతీయ జనతా పార్టీ నేనని మూడోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేనని అందుకే నన్ను గెలిపిస్తే మల్కాజ్గిరి నియోజకవర్గానికి సేవ చేసుకుంటానని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఓటు వేసి రాష్ట్రలో గెలిపించారు కానీ అలివి కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు తెల్ల ముఖం వేసిన విషయం తెలిసిందేనని విమర్శించారు. కాంగ్రేస్ డిల్లీలో అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని ఆ అభ్యర్థికి ఓటు వేస్తే ఒరిగేది ఎమిలేదని అలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, మొద్దులచ్చిరెడ్డి, అఖిల భారత విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర తెలంగాణ మహిళా గౌరవ అధ్యక్షులు పట్నాల సావిత్రి, శ్యామల, పూసల బ్రహ్మచారి, ఆవంచ మురళి, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

**పార్లమెంట్ అభ్యర్థిని రంజిత్ రెడ్డిని గెలిపించుకుందాం**

**చేవెళ్ల, ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల ముడిమ్యాల సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా రెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి గోనె సరిత రెడ్డిలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా మంగళవారం చేవెళ్లలోబాలాజీ నగర్, గణేష్ నగర్ లొ ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలవుతాయన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే రంజిత్‌రెడ్డిని గెలిపించుకుంటే చేవెళ్ల ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పార్లమెంట్‌లో ప్రజల కోసం కొట్లాడే నాయకుడు రంజిత్ రెడ్డి అని, ఆయన గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య గౌడ్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పడలా ప్రభాకర్, సొసైటీ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ లుటేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, బండారి వెంకటరెడ్డి, పడాల రాములు, మద్దెల శ్రీనివాస్, ఎంపీటీసీ గుండాల రాములు, మల్గారి మల్లా రెడ్డి, అత్తిలి ఆత్తేల్లి రవీందర్ రెడ్డి బీర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులు ఆశీర్వదించి..దమ్మున్న మోదీని గెలిపించాలి



- మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ
- డీకే అరుణ గెలుపులో దళితులు భాగస్వాములవ్వాలి
- బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ గెలుపులో దళితులు భాగస్వాములు కావాలని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గల కాళికాంబ ఫంక్షన్ హాల్‌ల నిర్వహించిన దళిత మోర్చా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దళితుల కష్టాలు తీరాలంటే దేశానికి నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావాలని ఆయన అన్నారు. దళితుల చిరకాల కల ఎస్సీ వర్గీకరణకు మోదీ హామీ ఇచ్చారని, మాట ఇస్తే తప్పని మహా నాయకుడు నరేంద్ర మోడీ అని, ఆయన మాటపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని, అందుకే దళిత మూర్తి ఆధ్వర్యంలో దళితులను ఏకం చేసేందుకు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో దళితులు ఆశీర్వదించి నరేంద్ర మోడీని ప్రధానిని చేసేందుకు మహబూబ్ నగర్ లో బిజెపికి ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. పేద సామజిక వర్గాల అభివృద్ధి బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సి వర్గీకరణ కల నరేంద్ర మోడీ నెరవేర్చబోతున్నారని, నరేంద్ర మోడీ దళితులకు ఇచ్చిన హామీని దళిత మూర్చ నాయకులు ప్రతి దళిత వాడాలకు వెళ్లి దళిత సోదరులకు తెలియజేయాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం మోదీ పాలన సాగుతుందని, ఎస్సి వర్గీకరణ కోసం మోదీ మాటిచ్చాడు అంటే నెరవేర్చి తీరుతాడని ఆమె స్పష్టం చేశారు. దళిత విద్యార్థులు అందరితో సమానంగా విదేశీ విద్య అభ్యసించేందుకు వెళ్లే వారికి 20 లక్షల ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో ఎస్సీ మోర్చ పార్లమెంట్ ఇంఛార్జి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాప గల్ల కొండయ్య, ఎడ్ల కృష్ణయ్య, భరత్ భూషణ్, సాయిరాం, జిల్లా అధ్యక్షులు కొంగాలి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు, పుండి కూర చెన్నయ్య, మీసాల రాము,ప్రధాన కార్యదర్శి మిట్ట మీది నాగరాజు, రామాంజనేయులు, వెంకట్రములు, వివిధ మండలాల ఎస్సీ మోర్చ అధ్యక్షులు పాల్గొన్నారు.




## ఓటు హక్కుపై వికలాంగులకు అవగాహన

**మల్కాజిగిరి,ఏప్రిల్ 23(జనం సాక్షి)**

వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సిడిపిఓ స్వాతి, సురేఖ సూచించారు. మంగళవారం నేరెడ్ మెట్ ఆర్కే పురంలోని హెలెన్ కిల్లర్ విద్య సంస్థ డిగ్రీ కాలేజీలో వికలాంగుల ఓటు హక్కు పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ స్వాతి, సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలలో పేర్లు నమోదు చేయించుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్‌లలో వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పూర్తిగా నడవలేని వారికి వారి ఇంటి దగ్గరకు వెళ్లి వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు వినయ్ కోరారు.



# మా ఓటు బిఆరెస్‌కే

- మా నాయకుడు నిరంజన్ రెడ్డియే
- ఉమ్మడి అప్పాయిపల్లి గ్రామ తండా ప్రజలు

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

మా ఓటు బిఆరెస్‌కె అని మా నాయకుడు నిరంజన్ రెడ్డియే ముక్తకంఠంతో ఉమ్మడి అప్పాయిపల్లి గ్రామ, తండాల ప్రజలు అంటున్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి అర్.యస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా వనపర్తి మండలం కమిటీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో స్థానిక అభ్యర్థి, విద్యావంతుడు, మన ప్రాంత సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజా సేవకు అంకితం అయిన అర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. వనపర్తి మండలం అప్పాయిపల్లి గుంత తండా కిర్యా తాండ మాన్య తండాలో ప్రచారం సాగించారు. గ్రామ ప్రజలను తాండ ప్రజలను కలసి ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మండల అధ్యక్షుడు కే మాణిక్యం, మాజీ సర్పంచ్ డి. రామారావు, జిల్లా నాయకులు డి. అశోక్ రావు, సింగల్ విండో చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి వనపర్తి మండల మాజీ అధ్యక్షులు విష్ణు యాదవ్, దేవర్ల నరసింహ నాయకులు అశోక్ రావు చందాపూర్ కురుమూర్తి, చిట్యాల రాము, అచ్చుతాపురం ఆశన్న నాయుడు, రాజు, ఆంజనేయులు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖిలో పాల్గొన్న ఎంపిపి, మండల సమన్వయ కర్త నందిమల్ల అశోక్

ఖిల్లా ఘణపురం మండలం అల్లమాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో ఎంపిపి కృష్ణానాయక్, నందిమల్ల. అశోక్ ముఖాముఖి నిర్వహించి వారి సాదకబాధలు తెలుసుకున్నారు. మన సమస్యలపై అవగాహన ఉండి మన గొంతుక పార్లమెంట్లో వినిపించే ప్రవీణ్ కుమార్ గారినీ ఆశీర్వదించాలని ఎంపిపి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, మాజీ సర్పంచులు మన్నెం గౌడ్, బాలా ఆంజనేయులు గౌడ్, చిన్న ఆంజనేయులు గౌడ్ సల్కలాపూర్ సర్పంచ్ సాయిలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా లక్ష్మయ్య

**బాలానగర్ ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

బాలానగర్ మండల అంబెద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వస్పూలా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అరేళ్ళ యాదయ్య, కోశాధికారిగా వంగూరి రాంచద్రయ్య, ఉపాధ్యక్షులుగా కుర్వ శ్రీను, జమీర్ పాషా, కళ్లెం మల్లేష్, ఆర్ కుమార్, నేరళ్లపల్లి యాదయ్య, కార్యదర్శులుగా కే విష్ణు వర్ధన్, కే యాదయ్య, జగన్, వి యాదయ్య, ప్రచార కార్యదర్శులుగా ప్రేమ్ కుమార్, నర్సిములు, ఆర్ కృష్ణ, సలహాదారులుగా జి యాదయ్య, గౌరవ అధ్యక్షులుగా చంద్రయ్య, ఏం వెంకటయ్య తదితర సభ్యుల ఎన్నికలు విధంగా జరిగింది. అలాగే మహిళా అధ్యక్షులుగా యాదమ్మను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు లక్ష్మయ్య తెలిపారు.

## చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీ రంజిత్ రెడ్డి నామినేషన్ దాఖలు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (జనం సాక్షి)**



10- చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంకకు నామినేషన్ అందజేశారు. మంగళవారం నామినేషన్‌లో ఎంపీ రంజిత్ రెడ్డితో పాటు తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి, చేవేళ్ళ, రాజేంద్రనగర్ ఇంఛార్జులు భీం భరత్, కస్తూరి నరేందర్‌లు పాల్గొన్నారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ శుభప్రదమైన ఆంజనేయ స్వామి జయంతి రోజున నేను నా మొదటి సెట్ నామినేషన్ వేయడం ఆ భగవంతుడి దివ్యమైన ఆశీస్సులుగా భావిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం రెండో సెట్ నామినేషన్‌ను జన ప్రభంజనంతో జైత్రయాత్రగా భారీ ర్యాలీగా పార్టీ శ్రేణులను కలిసి వేయనున్నట్లు తెలిపారు.

## డాక్టర్ల నియామకానికి 27న ఇంటర్వ్యూలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 23 (జనం సాక్షి):**
నూతనంగా స్థాపించిన నారాయణపేట్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబందంగా ఉన్న జనరల్ దవాఖానలో పని చేయుటకు అనుభవమున్న డాక్టర్ల నియమాకానికై ఈ నెల 27 వ తేదీ నుండి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ట్యూటర్ పోస్టులు 5, సీనియర్ రెసిడెంట్ పోస్ట్ లు 20 ఖాళీలు ఉన్నాయని ఎంబిబిఎస్ ఉతీర్ణులు ట్యూటర్ పోస్టులకు, సీనియర్ రెసిడెంట్ పోస్టులకు ఎండీ లేదా ఎమ్మెస్ ఉతీర్ణులు అర్హులని ఆయన తెలిపారు. అర్హులైన డాక్టర్లు శనివారం, 27-04-2024 వ తేదీన ఉదయం 10 గంటలకు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్ ఆధ్వర్యంలో స్థానిక జనరల్ దవాఖాన ఆవరణలో నిర్వహించే ఇంటర్వ్యూకు తగిన సరిఫికేట్లతో హాజరు కావాలని తెలిపారు. ట్యూటర్లకు నెలకు 55 వెలు, సీనియర్ రెసిడెంట్లకు నెలకు 92,575 రూపాయలు చెల్లిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# భారీ మెజారిటీతో విజయం సాధిస్తాం

- గడువులోగా 2 లక్షల రుణమాఫీని అమలు చేస్తాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా మల్లు రవి నామినేషన్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23 (జనం సాక్షి):**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు గ్యారెంటీలను అమలు చేయడంతో ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని రాష్ట్ర ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిలు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మీడియా కేంద్రంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇటీవల ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గడువులోగా తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే మంత్రి హరీష్ రావు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ విధంగా ప్రభుత్వం ఏర్పడిందో కేంద్రంలో కూడా అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రజలంతా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ బిజెపి పాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలోనే సంక్షేమ పథకాలను అమలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ జగదీశ్వర్ రావుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనితీరు మెరుగు పర్చుకోకపోతే చర్యలు తప్పవు


### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 23(జనం సాక్షి):**
పనితీరు మెరుగు పర్చుకోకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సెర్ప్ కార్యక్రమాలపై డిపిఎంలు సీసీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2023-24 బ్యాంకు లింకేజీ లక్ష్యం ఎంత ? ఇప్పటి వరకు చేరుకున్నది ఎంత అని ప్రశ్నించారు. జిల్లాలోని నలుగురు డీపిఎంలు ప్రతి గ్రామైక్య సంఘాన్ని పరిశీలించి ఆయా సంఘాలలో పొదుపు, అప్పుల వివరాలతో పాటు కార్యక్రమాల నివేదికను వచ్చే నెల 15లోపు తనకు అందజేయాలని ఆదేశించారు. మక్తల్ మండలంలో మొత్తం ఎన్ని గ్రామైక్య సంఘాలు ఉన్నాయని, అందులో ఎంతమంది పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మక్తల్, కోస్గి పరిధిలోని సీసీలకు మెమోలు జారీ చేయాలని డిఆర్డిఓ రాజేశ్వరికి కలెక్టర్ సూచించారు. జిల్లాలో సిఐఎఫ్ రికవరీ ఎందుకు జరగడం లేదని, ముఖ్యంగా మద్దూర్ కోసిగి మండలాలలో చాలా తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ధన్వాడ మండలంలోనూ సిఐఎఫ్ రికవరీ చేయకపోతే సీసీలకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేసిన పనుల బిల్లులకు ఎక్కడా స్పీడ్ బ్రేకర్లు (ఆపరాదని) వేయరాదని సూచించారు. ఇంకా ఎక్కడైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే తీర్మానం చేసి పనులను ప్రారంభించాలని తెలిపారు. అకౌంట్స్ నిర్వహణ సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇది వరకే అన్ని పాఠశాలలకు తాను నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డిప్యూటీ డిఆర్డిఓ అంజయ్య, డీపీఎంలు, సీసీలు, ఏపీవోలు పాల్గొన్నారు.

## మల్లు రవికి కల్లుగీత సహకార సంఘాల సంపూర్ణ మద్దతు

### రాష్ట్ర కల్లుగీత సహకార సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజు గౌడు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23((జనం సాక్షి):**
గీతాకార్మికుల జీవన విధానాలు, స్థితిగతులు పూర్తిగా తెలిసిన నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర కల్లుగీత సహకార సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజు గౌడ్ చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు అనునిత్యం దళిత, బలహీన వర్గాల పక్షాన పోరాడుతున్న మల్లు రవి కుటుంబానికి తమ మద్దతు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, గీతా కార్మికుల సమస్యలతో పాటు, దళిత ,గిరిజన, అణగారిన వర్గాల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే వరకు నిష్క్రమించని మల్లు రవికి అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని బ్రతుకునీడుస్తున్న గీతా కార్మికుల సమస్యలు తనకు తెలుసునని, తాను గెలిచిన వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి వారి రక్షణ,సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పకీరయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో బిఆర్ఎస్‌లో చేరికలు

### మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో మంగళవారం హన్వాడ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మన్న పురం వెంకట్రాములు, గోపాల్, బుడ్డా రాములు, కృష్ణయ్యల ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరితో పాటు దొర్రి తాండ ఉప సర్పంచ్ కిషన్ నాయక్, హన్వాడకి చెందిన వెంకటేష్, ఆంజనేయులు, అంజి యాదవ్, కృష్ణయ్యలు పార్టీలో చేరారు. వీరికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కూడా కాకముందే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, అందుకే కాంగ్రెస్ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరుతున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే నాయకులకు కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని భవిష్యత్తులో పదవులు కూడా వస్తాయన్నారు. పార్టీ కోసం పనిచేసేవారికి పూర్తి మద్దతు ఉంటుందని, అధికార పార్టీ బెదిరింపులకు భయపడవద్దని ఆయన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హన్వాడ ఎంపీపీ బాలరాజు, పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం పురోగతి చెందాలంటే ఓటుకీలకం

### తెలంగాణ రాష్ట్ర జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం



**బిజినేపల్లి ఏప్రిల్ 23 (జనం సాక్షి)**
గత పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన బిజెపిప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని. దేశం అన్ని రంగాల్లో పురోగతి చెందాలంటే ఓటు కీలకం కానుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకమైన చట్టాలను రూపొందిస్తే రాష్ట్రంలోని టిఆర్ఎస్ పార్టీ పాత్ర ఉన్నదని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడక మునుపు ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉన్న60 మంది సంపన్నులు ఉన్నారుకానీ కేంద్రంలో బీజేపీప్రభుత్వం ఏర్పాటనంతరంఈ పది సంవత్సరాల కాలంలో 160 మంది సంపన్నులను ఈ బీజేపీ ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దేశ సగం ఆస్తి అవినీతిపరుల చేతుల్లో ఉందన్నారు. దేశంలోని కార్పొరేట్ సంస్థలకుమోడీ ప్రభుత్వం మేలు చేసిందని కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించుకుంటూ పేద ప్రజలను నడ్డి విడిచారన్నారు. ఆదాని, అంబానీ ఆస్తులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రజల కొనుగోలు శక్తికోల్పోయారుదేశంలో ప్రతి వస్తువు కొనుగోలు చేస్తేజీఎస్టీ పెట్టివిపరీతంగా నిత్యవసరాల సరుకుల ధరలు పెంచిన ఘనతమోడీ సర్కార్ కే దక్కిందన్నారు. దేశంలో వ్యవసాయం సంక్షోభంలో పడిందని బెంగళూరుకు చెందిన 20 సంవత్సరాల ఒక అమ్మాయి ప్రశ్నిస్తే_ఆ అమ్మాయి మీద కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. దేశం ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యామ్సుందర్ రెడ్డి, బండారు విజయేంద్ర రెడ్డి, ఖాదర్ బాషా, కేవీయన్ రెడ్డి, అమృత్ రెడ్డి రామకృష్ణ, మాన్యా నాయక్, వెంకటస్వామి పర్వతాలు సాయి తదితరులు ఉన్నారు.



## సమయం తెలుసుకుని కలవడానికి రండి

### జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్23(జనం సాక్షి):**
సమయం తెలుసుకుని తనను కలుసుకోవడానికి రావాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తాను ఎన్నికల పనులలో ఉన్నందున కలెక్టరేట్‌లో ప్రజల సందర్శన వేళలను కుదించడం జరిగిందని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమయాభావాన్ని బట్టి ఇక నుంచి సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు తనను ప్రజలు కలవచ్చని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, సందర్శన వేళలను తెలుసుకోకుండా కలెక్టరేట్ వచ్చి ఇబ్బందులు పడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రజల సందర్శనకు అవకాశం కల్పించబడునని ఆయన చెప్పారు.

## అందరిని సమానత్వంతో చూసుకునేది కాంగ్రెస్

### మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు



**శివ్వంపేట ఏప్రిల్ 23 (జనం సాక్షి):**
సమాజంలో వర్ణ, వర్గ, కుల, మత భేదాలు లేకుండా అందరిని సమానంగా చూసుకునేది కాంగ్రెస్ పార్టీయే నని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు పేర్కొన్నారు. పూర్ణిమ మంగళవారాన్ని పురస్కరించుకొని భగలాముఖి దర్శించుకుని తిరుగు ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శివంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్త నివాసంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొని, తేనేటి విందు స్వీకరించారు. డిసిసి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, నవీన్ గుప్తాలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నీలం మధు మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 6 గ్యారంటీలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే 5 గ్యారెంటీలైన 200 యూనిట్ల కరెంటు, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల ఆరోగ్య భీమా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఆగస్టు 15 రోజున మరో గ్యారంటీ అయిన రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తారని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఏడుపాయల దుర్గమ్మ ఒట్టు పెట్టి ప్రకటించారని మధు గుర్తు చేశారు. గతంలో మెదక్ పార్లమెంట్ నుంచి ఇందిరా గాంధీని పోటీ చేసినప్పుడు ఈ ప్రాంత ప్రజలు ఆమెను గెలిపించి అక్కున చేర్చుకోవడంతో ఆ సమయంలో ఇందిరాగాంధీ బిహెచ్ఈఎల్, ఇంక్రీసాట్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ లను తీసుకువచ్చి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం, అలాగే మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి ఉన్న సమయంలో సంగారెడ్డికి ఐఐటి తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేయడం జరిగిందన్నారు. ధరణి వల్ల రైతంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిని గుర్తించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ఒక కమిటీ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు, ఆ కమిటీ రిపోర్ట్ రాగానే ధరణిని నీ కొనసాగించాలా, రద్దు చేయాలా, అనే దానిపై నిర్ణయం తీసుకుంటారని నీలం మధు స్పష్టం చేశారు. రైతంగాన్ని కాపాడుకొని అక్కున చేర్చుకునేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోమన్న గారి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, శివంపేట మాజీ జెడ్పిటిసి కమల పూల్ సింగ్ దంపతులు, నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, పైడి శ్రీధర్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, అంజయ్య, వజ్ర శ్రీను, మల్లేష్ యాదవ్, వంజరి గౌరీ శంకర్, నాగభూషణం, సరిగారి నారాయణ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవాలయాలు అభివృద్ధి అందరూ కృషి చేయాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
దేవాలయాలను కలిసి కట్టుగా అభివృద్ధి అందరూ కృషి చేయాలని అందుకు అన్ని విధాల సహకరిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రేమనగర్ శ్రీ వీరాజనేయస్వామి దేవాలయంలో, అమ్మ భవాని ఆలయ ఆవరణలో బావ సార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోసిగి రోడ్ లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో ఆయన పాల్గొని, జిల్లా కేంద్రంలో జరిగిన వీర హనుమాన్ విజయ యాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలమూరు పట్టణంలో ఎన్నో అతి పురాతన దేవాలయాలు ఉన్నాయని ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాలను సందర్శించడంతో విషయం తెలిసిందని, ఇక్కడ పురాతన దేవాలయాలు అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తానని, అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డికె అరుణ, బాలకిష్టయ్య, ఎన్ పి. వెంకటేష్ వసంతం వెంకటేశం, ఎంఎస్ఆర్, ఏబీవీపీ, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



### మాజీ మంత్రి కేటీఆర్

**మానవపాడు, ఏప్రిల్ 23. (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో..నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఒకవైపు నాయకులు ప్రతిపక్షంలోకి రాగానే బీఆర్ఎస్ పార్టీని వదిలిపోతూ వెళ్తుంటే.. ప్రవీణ్ కుమార్ మాత్రం ప్రశ్నించి గలమెత్తడానికి బిఆర్ఎస్ పార్టీలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేరడం చాలా సంతోషకరమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రవీణ్ కుమార్‌ను ఆహ్వానిచ్చిందని, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా పదవి ఇస్తామని చెప్పడం జరిగిందని.. క్యాబినెట్ ర్యాంక్ ఇస్తామని చెప్పిన కూడా కాంగ్రెస్ పార్టీలోకి ప్రవీణ్ కుమార్ పోలేదని తెలిపారు.మీరు ఐపీఎస్ గా పని చేశారని పాలన అనుభవం ఉందని మీరు వచ్చి పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా పంపిన నాకు వద్దు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలపడం చాలా సంతోషంగా ఉందని ప్రజల ప్రశ్నించడానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున నాగర్ కర్నూల్ ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న తరుణంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఆర్ కిషోర్, రవి గౌడ్, వివిధ శాఖల చైర్మన్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, టిఆర్ఎస్ పార్టీ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 5వ రోజు 6 మంది 7 సెట్ల నామినేషన్లు

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5వ రోజైన మంగళవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం (6) మంది అభ్యర్థులు (7) సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా జి.రాకేష్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 20న ఒక సెట్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థుల్లో మల్లెల హరిందర్ ఈ నెల 19న ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసి, తిరిగి మంగళవారం మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా టి విష్ణువర్ధన్ రెడ్డి రెండు నామినేషన్ సెట్‌లను దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థులుగా అనీసుర్ రహమాన్ ఒక సెట్, హనుమేష్ ఒక సెట్, కారు కొండ శ్రీనివాసులు ఒక సెట్ నామినేషన్ పత్రాలను మహబూబ్ నగర్ లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ స్వీకరించారు.





# భూమి-సేకరణ-పునరావాసం-స్త్రీలు

జార్ఖండ్‌లో భూనిర్వాసితుల పోరాటానికి మద్దతుగా నిల్చిన సిస్టర్ జాన్ వల్సను మైనింగ్ మాఫియా హతమార్చిందని వార్తాపత్రికలో (18.11.11) చూసి హతాశురాలినయ్యాను. భూవనరులను ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా బహుళజాతి కంపోనీలకు దోచిపెట్టకుండా ప్రజలతో కలిసి జాన్‌వల్స పోరాడింది. భూమి నుండి స్త్రీలను వేరు చేయడానికి దానిపై ఆధిపత్యానికి పురుషాధిక్య వ్యవస్థ ప్రయత్నిస్తున్నా స్త్రీలు ప్రతి భూపోరాటంలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నారు. కాని వారి మనోభావాలు, ఆవేదన పాలకవర్గాల నిర్ణయాధికారంలో చోటు చేసుకోలేదు. ఫెడరిక్ ఏంగిల్స్ అన్నట్టు 'ప్రపంచ మహిళలు చారిత్రక ఓటమికి గురయ్యారు' ఈ నేపథ్యంలో జాతీయ భూసేకరణ పునరావాసం బిల్లు ఒకసారి పరిశీలిద్దాం.


పట్టణీకరణ-పారిశ్రామికాభివృద్ధి, వాటి మౌలిక సదుపాయాల కల్పన పేరుతో మూడింట రెండొంతులు స్త్రీలు పాల్గొనే గ్రామీణ వ్యవస్థను విచ్ఛిన్నం చేసి కార్పొరేటు సంస్థలకు భూమిని అప్పగించడానికి ప్రభుత్వం పూనుకుంది. వలస పాలనతో 1894లో చేసిర భూసేకరణ చట్టానికి ప్రతిగా ఈ చట్టం రాబోతుంది. ప్రజల్నుంచి ఎలాంటి అడ్డంగి లేకుండా ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులను భూ సేకరణ జరపవచ్చు. ప్రేవేటే కంపెనీల కోసం అయితే 80% అనుమతి వుంటేచాలు. కాని ఈ 80%లో ఎంత మంది స్త్రీలు పట్టాదారులు? దళిత బహుజన వర్గాల్లో భూమి సాగుకు స్త్రీలే అధికంగా పాల్గొంటారు. యిక 20% మంది నిర్ణయాలు అసలు పరిగణనలోకి రావు. భూమి విలువను కట్టేదపుడు మార్కెట్టు వ్యవస్థ, దాని వినియోగం బట్టి ధరను నిర్ణయిస్తున్నారే తప్ప స్త్రీల అభిప్రాయాలకు తావే లేదు. స్వాధీనం చేసుకునే భూమి 100 ఎకరాలు మించితేనే సామాజిక పర్యవసానం గురించి ఈ బిల్లు మాట్లాడుతుంది. అంతకంటే తక్కువైతే ఈ భూ యజమానుల సంగతేమటన్న దానికి జవాబు లేదు. నీటివనరుల భూమి, బహుళ పంటలు పండే భూమి స్వాధీనపరుచుకోమని చెప్పినా కాకినాడ, సోంపేట, నందిగ్రాం తదితర ప్రాంతాల్లో ఏం జరుగుతుందో మనందరికి తెలుసు. భూ సేకరణకై గుర్తించబడ్డ స్థలాన్ని బాధిత స్థలంగా నిర్వచించారే కాని ఆ ప్రాజెక్టు ఉత్పత్తుల ఫలితంగా నష్టపోయే ప్రాంతాన్ని గుర్తించలేదు. దాని మూలంగా వెలువడే కాలుష్యం అనారోగ్య పరిణామాలు ప్రసక్తే లేదు. ఎవరి భూమిని సేకరించారో వారినే బాధితులుగా గుర్తించారే తప్ప వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కౌలుదార్ల వర్గం, వారి స్త్రీల గురించి ప్రస్తావన లేదు.

భూమి ఒక వనరుగా కాక ఒక వస్తువుగా మారినక్రమంలో భూవనరులను పోగొట్టుకోవడమే కాకుండా దానితో జీవనాధారమైన జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పోగోట్టుకుంటారు. అప్పటివరకు శ్రామిక వర్గంగా వున్న స్త్రీలు కొత్త ప్రాజెక్టులలో స్థానం లేక మిగులు మనుషులుగా మిగిలిపోతారు. ఈ బిల్లు భూమికి సంబంధించిన పంచాయితీ ఎక్స్‌టెన్షన్ అయి షెడ్యూల్డ్ ఏరియాస్ చట్టానికి, 2006 అది హక్కుల చట్టానికి, గిరిజనులు అధికంగా వుండే 5వ షెడ్యూల్ ప్రాంతంలోని భూముల బదలాయింపు చట్టానికి లోబడి వుంటుందని పేర్కొన్నా వాటి అతిక్రమణ అన్ని రాష్ట్రాల్లో జరుగుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఆహార రక్షణ, భద్రత అనేది యు.పి.ఏ కూడమి ప్రజలకు యిచ్చిన వాగ్దానం. అందుకు మరింత భూమిని సేద్యానికి వినియోగించకుండా ఉన్న భూమిని పారిశ్రామీకరణ పేరుతో కంపెనీలకు బదలాయిస్తున్నారు. దేనికి అనువుగానే ప్రజల్ని మభ్యపెట్టడానికి ఆహారాన్ని బదులుగా నగదు చెల్లిస్తామని ఆహార భద్రతా చట్టాలలో పేర్కొన్నారు. దీనివలన ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసి చిల్లర వ్యాపారంలో కూడా విదేశీ బహుళజాతి కంపెనీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూనుకుంది. యిప్పటివరకు కాస్తో కూస్తో అందుతున్న కుటుంబాలకు అందదు.


యిక 'పునరావసం' ఒక రాజకీయ అవసరంగా గుర్తించి జాతీయ విధానాన్ని పొందుపరిచారు ఈ బిల్లులో. భూమి విలువతో పాటు యిల్లు, 20 వ సంవత్సరాలు రెండు వేల రూపాయల చొప్పున అందిస్తారు. కుటుంబంలో ఒకరికి ఉపాధి లేనట్లయితే 2 లక్షల రూపాయిలు యివ్వబడతుంది. రవాణాఖర్చులు, సెటిల్‌మెంటు, తాత్కాలిక ఉపశమన గ్రాంటు, పశుశాల, చిన్న దుకాణాల నిర్మాణం చేపడతారు. భూ విలువలో 25% షేర్లరూపంలో యివ్వబడుతుంది. యిల్లు భార్యభర్తల పేరు మీద యివ్వొచ్చు కాని యివ్వాలన్న నిబంధనలేదు ప్రభుత్వం నుంచి కల్పింపబడిన ఏ నష్టపరిహారమైనా, సదుపాయాలైనా పితృస్వామ్య వ్యవస్థలో ఎటువంటి పోరాటం చేయకుండానే పురుషునికి దక్కుతాయి. పురుషులు వస్తు వినిమయ వ్యామోహంలో పడి ఆ డబ్బును ఖర్చు చేస్తున్నారు. కొన్నాళ్ళ తరువాత డబ్బు యిబ్బందితో వాటికి అమ్మి సరైనా ఉపాధి దొరకక మరింత పేదరికంతో కూరుకుపోవడం కాకినాడ సెజ్‌లో అనుభవమే. ఆదివాసి సమాజంతో, సహా నష్టపరిహారాన్ని విందులు, వినోదాలు, తాత్కాలిక అవసరాలకే హెచ్చిస్తున్నారు.

ప్రజాభిష్టం, కుటుంబాలపై సాంఘిక, ఆర్థిక అంశాల ప్రభావం, భూపరిధి తదితర అంశాలపై అధ్యయనం కోసం కమిటీ ఏర్పాటు చేసినా అందులో స్త్రీలు ఉండాలన్న నిబంధన లేదు. దేశ జనాభాలో మూడింట ఒక వంతు జనాభావున్న అసంఘటిత కార్మికులు దేశానికి రెండొంతుల ఆదాయాన్ని అందిస్తున్నారు. అధిక శాతం వీరిలో వ్యవసాయ, అనుబంధిత మహిళా కార్మికులే.

ఈ మొత్తం క్రమాన్ని పరిశీలించినట్లయితే స్త్రీలను భూమిక, దాని వనరులు నుండి గెంటివేసి ఆర్థిక స్వాతంత్ర్యం కోల్పోయేలా చేస్తుంది. పితృస్వామిక భావజాలం ఉన్న సమాజంలో పురుషుల హింస ఈ పేట్రేగి కుటుంబభారం మొత్తం స్త్రీమీద పడుతుంది.కాబట్టి దేశాన్ని కబళించబోయే ఈ భూసేకరణ బిల్లులో మానవీయ ముఖ్యంగా స్త్రీకోణం లోపించింది. అత్యవసర పరిస్థితులలోనే భూసేకరణ పరిమితులతో జరగాలి. భూమికి భూమి యితర సదుపాయాలు కల్పించాలి. కుటుంబాన్ని యిద్దరి కలయికగా కాకుండా పితృస్వామ్య భావజాల ప్రభావిత యూనిట్‌గా గుర్తించి స్త్రీలకు ప్రాధాన్యం యివ్వాలి. స్త్రీలను ఉత్పత్తి చేసే మనుష్యులుగా చూసి శ్రమ ఆధారిత పరిశ్రమలు ప్రభుత్వ పరంగా తెరవాలి. వికేంద్రీకరణ, వనరులు, స్థానిక సాంకేతిక నైపుణ్యం ఉపయోగించుకొని నడిపే పరిశ్రమలు కోసం ఉద్యమించాలి. భూమిని వాటి వనరులను బహుళజాతి కంపెనీలకు దోచిపెట్టడానికి రూపొందించబడిన భూసేకరణ పునరావసం పునర్నిర్మాణం బిల్లు 2011ను వ్యతిరేకించడం పురుషుల కంటే దేశపౌరులుగా మనదే ఎక్కువ బాధ్యత!!



# స్త్రీవాద ఆలోచన, ఆచరణ



ముందు చూపు ఉన్న స్త్రీవాద ఆలోచనాపరులకి కూడా స్త్రీలకి ప్రేమ గురించి ఏమి చెప్పాలో తెలియలేదు. 'స్త్రీవాద సిద్ధాంతాం: అంచుల నుండి సెంటర్'కి పుస్తకంలో నేను స్త్రీవాద నాయకులు ప్రేమ స్ఫూర్తిని యాక్టివిజంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని రాశాను. "ప్రేమ, కరుణ చూపించగలిగే సామర్థ్యం వారికి ఉండాలి, తమ కార్యాచరణ ద్వారా చూపించ గలగాలి. ఇతరులతో విజయ వంతంగా చర్చించగలగాలి". ప్రేమపూరిత చర్యలు ఆధిపత్యాన్ని మారుస్తాయన్న నా నమ్మకాన్ని ఆ పుస్తకంలో పంచుకున్నాను గానీ, ప్రేమ గురించి విముక్తితో కూడిన చూపుని ఇవ్వగలిగే స్త్రీవాద సిద్ధాంత ప్రాధాన్యత గురించి లోతుగా అప్పట్లో రాయలేకపోయాను.

ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే మనం ప్రేమ గురించి ఒక అనుకూల స్త్రీవాద సిద్ధాంతాన్ని, ముఖ్యంగా పరలింగ సంబంధాల గురించి, రూపొందించలేకపోవటం వల్ల పితృస్వామ్య మాస్ మీడియా మొత్తం మన ఉద్యమాన్నే ప్రేమ లేని ద్వేషపూరితమైన రాజకీయాలుగా చూపించగలిగింది. పురుషులతో తమ సంబంధాలని పెంచుకోవాలనుకున్న స్త్రీలు ఆ బంధాలని నిలబెట్టుకుంటూ స్త్రీవాద ఉద్యమంలో ఉండలేమని భావించారు. వాస్తవానికి మనం స్త్రీవాదం పురుషులకి, స్త్రీలకి ప్రేమంటే ఏమిటో తెలియజేస్తుందని చెప్పాల్సి ఉండిరది. ఆ విషయం ఇప్పుడు మనకి తెలుసు.

ముందు చూపున్న స్త్రీవాదం ఒక విజ్ఞత కలిగిన, ప్రేమించే రాజకీయాలని అందిస్తుంది. మన రాజకీయాల ఆత్మ ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలనే నిబద్ధతలో ఉంది. పితృస్వామ్య ప్రేమల గురించిన రాడికల్ స్త్రీవాద విమర్శ గురి సరైందే. అయితే మన ప్రేమలో ఎక్కడెక్కడ దారి తప్పామో తెలుసుకోవటం సరిపోదు. ప్రేమ గురించి మనకి ఒక ప్రత్యామ్నాయ స్త్రీవాద కల్పన కూడా కావాలి. మన జీవితాల్లో ప్రేమ స్త్రీవాద ఆచరణలో వేళ్ళూనుకుని ఉన్నప్పటికీ ప్రేమ గురించి ఒక విస్తృత స్త్రీవాద చర్చని మనం సృష్టించలేకపోయాం. స్త్రీవాదంలోని ప్రేమ వ్యతిరేక వర్గాల వాదనలకి ప్రత్యామ్నాయ వాదనలని రూపొందించటంపై మనం దృష్టి నిలపలేదు. మన ప్రత్యామ్నాయ దృష్టికి కేంద్రబిందువు %-% ఆధిపత్యం ఉన్నచోట ప్రేమ ఉండదనే మౌలికమైన సత్యం. స్త్రీవాద ఆలోచన, ఆచరణ రెండూ కూడా భాగస్వామ్యంలోనూ, పిల్లలని పెంచటంలోనూ పరస్పర ప్రగతి, జీవిత సాఫల్యాన్ని వెతుక్కోవటం అన్న విలువలు ప్రధానంగా ఉండాలని చెప్తాయి. ప్రతి వాళ్ళ అవసరాలని, హక్కులని గౌరవించి, ఎవరూ మరొకరికి లొంగి ఉండకుండా, మరొకరిని వేధించకుండా వ్యక్తిగత సంబంధాలుండాలని చెప్పే దృష్టి ఆయా సంబంధాల నిర్మాణం గురించిన పితృస్వామ్య విలువలని మౌలికంగా సవాలు చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాల్లో, దగ్గరి సంబంధాల్లో తండ్రులు, అన్న, తమ్ముళ్ళు, తండ్రుల స్థానంలో ఉండే మగవాళ్ళ ఆధిపత్యాన్ని చాలామంది అనుభవించిన వాళ్ళమే. అలాగే పరలింగ సంబంధాల్లో రొమాంటిక్ భాగస్వాముల నుండి కూడా మనం అనుభవించి ఉంటాము. వాస్తవానికి స్త్రీవాద ఆలోచన, ఆచరణని పాటిస్తే స్త్రీలు, పురుషులు ఇద్దరి మానసిక శ్రేయస్సు మెరుగు పడుతుంది. నిజమైన స్త్రీవాద రాజకీయాలు మనందరినీ దాస్యం నుండి స్వేచ్ఛ వైపు, ప్రేమ రాహిత్యం నుండి ప్రేమలోకి తీసుకువెళ్తాయి. పరస్పర భాగస్వామ్యమే మన ప్రేమకి పునాది అవుతుంది. స్త్రీవాద ఆచరణ మాత్రమే సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటాల్లో పరస్పరతని పెంచి పోషిస్తుంది.

ఎప్పుడయితే మనం ప్రేమ అన్నది గుర్తింపులో, ఆదరణతో వేళ్ళూనుకోవాలని, సంరక్షణ, బాధ్యత, నిబద్ధత, జ్ఞానం కలిసిందే ప్రేమని ఒప్పుకుంటామో అప్పుడు న్యాయం లేకుండా ప్రేమ ఉండదని కూడా అర్థం చేసుకోగలుగుతాము. ఆ చైతన్యమే ప్రేమకి మనల్ని మార్చే శక్తి ఉందని, ఆధిపత్యాన్ని వ్యతిరేకించే బలం ఇస్తుందని కూడా అర్థం చేయిస్తుంది. స్త్రీవాద రాజకీయాలని ఎంచుకోవటమంటేనే ప్రేమని ఎంచుకోవటం.

# మహార్ణవ మథనం

తాపత్రయపడటం - అదంతా నాటకం అని తెలియజెప్పే కథ "ప్రెజెంటేషన్". ఇటువంటి బలహీనత చాలామందిలో ఉంటుంది. దాన్ని రచయిత్రి పరిశీలించడం, విశ్లేషించి చూపడం మెచ్చుకోదగిన విషయం.

స్త్రీలు పురుషులతో సమానత్వం కావాలంటారు - స్త్రీ పురుష సమానత్వానికి పడికట్టురాళ్ళు ఏమిటి పురుషుల దృష్టిలో, సమానత్వానికి స్త్రీలు ఇచ్చే నిర్వచనం ఏమిటి - అని నిత్య జీవితంలో ఎదురయే చిన్న చిన్న సంఘటనల ద్వారా తెలిపిన కథ "పడికట్టురాళ్ళు".

"మొగోడు కొట్టేదానికి కారణమెందుకు మేడమ్! అడికి బలముంది. కొడ్తడు. అంతే అంటుంది రిక్షా అతని భార్య సీతాలక్ష్మి - "ఆస్తి" కథలో. రిక్షా అయితే తన సంపాదనతో "కొనుకున్న" ఆస్తి కాబట్టి దాన్ని "అపురూపం"గా చూసుకుంటాడు. అటువంటి మనిషే భార్యని మొరటుగా "కొట్టడానికి కారణం సున్నితత్వం లేకపోవడం కాదు. ఆమె విలువ తెలియక పోవడం. భార్య అంటే అప్పనంగా వచ్చిన ఆస్తి అనే అభిప్రాయం నరనరంలోనూ జీర్ణించుకుపోవడం" అని కథకురాలు గ్రహించేటట్లు చేస్తుంది అనుభవజ్ఞురాలైన సీతాలక్ష్మి. అలాగే సారా ఉద్యమంలో పాల్గొన్న ఒక బడుగువర్గపు స్త్రీ గురిం చి వాస్తవికంగా రాసిన కథ "ఉద్యమం". ఇందులో ఆ స్త్రీ ఆత్మ విశ్వాసం ఉద్యమానికి స్ఫూర్తినిచ్చేట్లుగా ఉంది. ఉద్యోగం చేస్తున్నన్నాళ్ళూ ఇంట్లో నియంతలా ప్రవర్తించిన వ్యక్తి వృద్ధాప్యంలో భార్యకి ఇంటి పనుల్లో సహాయపడుతూ ఆమెతో అన్యోన్యంగా ఉండటం చూసి మనవరాలు ఆశ్చర్యపోతుంది. చదువు నేర్పేది వేరు జీవితానుభవం నేర్పేది వేరు అనీ, ఎవరు నమ్మిన సిద్ధాంతాలు వారికి ఆనందాన్ని స్తాయనీ గ్రహిస్తుంది "చదువు" అనే కథలో ఆ మనవరాలు.

ఒక మొగుడనేవాడు ఉంటేనే స్త్రీకి గౌరవం, పెళ్ళి కాని స్త్రీని లోకం బతకనివ్వదు, శవానికి అంత్యక్రియలు సక్రమంగా జరపకపోతే ఆ శవం దయ్యమవుతుంది వంటి మూఢ విశ్వాసాల గురించి "తీర్మానం", "శవ యాత్ర", సంప్రదాయాలనైనా వేటినైనా వాటిలోని మంచిని అనుసరించడం, చెడుని ప్రశ్నించడం ఎంతవరకు చెయ్యాలి అని ఆలోచింపజేసే "తిరుగు బాటు", జీవితమంతా స్వేచ్ఛకి దూరమయిన స్త్రీని చిత్రించిన "జీవితానికి దూరంగా", పరీక్షల్లో విద్యార్థులని అదుపు చేయలేని అధ్యాపకులను చిత్రించిన "బలహీనత" మొదలైన కథలు వైవిధ్యపూరితంగా ఉన్నాయి.

# వేసవిలో తల్లులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి

- అధికంగా నీరు తాగాలి, పండ్లు, కూరగాయలు తినాలి
- అపోలో హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ కృష్ణ దీపిక

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**



వేసవి కాలంలో తల్లులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని అపోలో హాస్పిటల్స్, కొండాపూర్ సీనియర్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్, లక్టేషన్ సలహాదా రులు డాక్టర్ వీ కృష్ణ దీపిక తెలిపారు. మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి కాలం వివిధ రకాల పండ్లు, కూరగాయలు తినడానికి అద్భుతమైన సమయమన్నారు. హైడ్రేటెడ్ గా ఉండటానికి 8 నుంచి 10 గ్లాసుల నీటిని తాగాలన్నారు. పుదీనా నిమ్మర సం, ఫ్రూట్ స్మూతీస్, జీరా మజ్జిగ, లేత కొబ్బరి నీరు, చెరకు రసం తీసుకోవడం ద్వారా ఎలక్ట్రోలైట్లు, పోషకాలను హైడ్రేషన్‌తో కలిసేలా చేస్తుందన్నారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం కోసం పప్పులు, సూప్‌లు, పరాటాలను ఆకు కూరలు కలిపి తినాలన్నారు. ఐరన్ కోసం జామ, నారింజ, మామిడి, కివి, క్యాప్సికమ్, టమోటాలు, నిమ్మకాయ తదితర విటమిన్ సీ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు ఉత్తమమన్నారు.

శరీరంలో ఐరన్‌ను నిరోధించే కాఫీ వంటి కెఫిన్ అధికంగా ఉండే ఆహారాలు నివారించాలన్నారు. వేసవి కాలంలో పుచ్చకాయలు, దోసకాయలు, వాటర్ యాపిల్, ఐస్ యాపిల్ తదితర అనేక హైడ్రేటింగ్ పండ్లు, కూరగాయలు ఉన్నాయన్నారు. వీటిలో నీటితో పాటు విటమిన్లు, పోషకాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయన్నారు. పాలు, పాల ఉత్పత్తులు అయిన పన్నీరు, పెరుగు కాల్షియంకు మూలమన్నారు. పెరుగు జీర్ణక్రియకు తోడ్పడుతుందన్నారు. సలాడ్‌లు, ఉడికించిన కూరగాయలు, క్యారెట్‌లు, బీట్‌రూట్‌లు, రంగు క్యాప్సికమ్‌లు తీసుకోవాలన్నారు. ఇవి యాంటీఆక్సిడెంట్‌లకు మూలమన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుందని తెలిపారు. మెగ్నీషియం, జింక్, బీ కాంప్లెక్స్ విటమిన్లు, విటమిన్ ఈ కోసం పెరుగు, క్యారెట్ స్టిక్స్, బాదం, వాల్‌నట్, పొద్దుతిరుగుడు, గుమ్మడికాయ గింజలతో కూడిన హమ్మస్ వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవాలన్నారు. బేబీ క్యారెట్లు, దోసకాయలు, ఉడికించిన స్వీట్‌కార్న్ వంటి సలాడ్‌లు తగినంత ఫైబర్తో మలబద్ధకం నివారణలో సహాయపడుతుందని తెలిపారు.

గర్భిణీలు మధుమేహాన్ని తగ్గించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి తృణధాన్యాలు, ఓట్స్, మిల్లెట్లు, సింగిల్ పాలిష్ బియ్యం వంటి కార్బోహైడ్రేట్ లు ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. పిజ్జా, బర్గర్లు, చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన, జిడ్డు గల ఆహారాలకు దూరంగా ఉండాలన్నారు. ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యలను నివారించడానికి మసాలా గ్రేవీ కూరలు, మిరపకాయలు, పుల్లని ఆహారాలు తినడం తగ్గించాలన్నారు. వేసవిలో ఉత్తమ ఆరోగ్య చిట్కాలలో ఒకటి రెడ్ మీట్, ఆర్గాన్ మీట్‌లను తినడం తగ్గించడం లేదా నివారించడం ఉత్తమమన్నారు. ఒకేసారి తినే కంటే కొద్ది కొద్దిగా తినాలన్నారు. ఉడక బెట్టడం, స్టీమింగ్, ప్రెషర్ కుకింగ్ వంటి పద్ధతులు అదనపు కొవ్వు చేరకుండా సహాయపడుతుందని తెలిపారు.

వాల్‌నట్‌లు, చియా గింజలు, అవిసె గింజలు, బాదం, చేపలు, ఆలివ్ నూనె వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు శిశువు మెదడు అభివృద్ధికి ఒమేగా 3, 6 కొవ్వు ఆమ్లాలను అందిస్తాయన్నారు. శిశువు పెరుగుదల, అభివృద్ధికి ప్రోటీన్ అవసరమన్నారు. ఈ ప్రోటీన్ ఉడికించిన గుడ్లు, చేపలు, లీన్ చికెన్, పనీర్, చిక్కుళ్ళలో కలవన్నారు. ఒత్తిడికి దూరంగా ఉండాలన్నారు. విసుగు, భావోద్వేగం, ఒంటరితనం, ఆత్రుత వంటి ఫీలింగ్ పై ఒక్కసారి ఆలోచిం చాలన్నారు. ఇలాంటి ఆలోచనలు లేకుండా ఉంటే.. జంక్ తినకుండా ఉండటానికి, అతిగా తినకుండా ఉండటానికి సహాయపడుతుందని తెలిపా రు. పంచదార క్యాండీలు, ఫ్రిజ్‌లోని ఐస్‌క్రీమ్‌లు, కూల్ డ్రింక్స్, ప్యాక్డ్ చిప్స్ తదితర జంక్ ఫుడ్‌లు అందుబాటులో లేకుండా చూసుకోవాలన్నారు. కంటి చూపు ఆకలితో లేనప్పుడు కూడా జంక్ తినాలనే కోరికలను పెంచుతాయ న్నారు. భోజనంతో పాటు స్నాక్స్ కూడా క్రమబద్ధంగా తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో ఆహారంలో ఈ చిట్కాలు పాటించడం ద్వారా మీ ఆరోగ్యం, శిశువు ఆరోగ్యం కూడా మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. హైడ్రేటెడ్ గా ఉండండి, సురక్షితంగా ఉండండని పేర్కొన్నారు.

# చీఫ్ మినిస్టర్ కాదు చిల్లర మల్లర రేవంత్

- కాంగ్రెసోళ్లు మోసగాళ్లకు మోసగాళ్ళు
- కాంగ్రెస్ దిక్కుమాలిన పాలనలో రోడ్లపాలైన రైతాంగం
- అరవింద్ రైతులను మోసగించిన దగాకోరు
- పసుపు బోర్డుపై బీజేపీ, కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మరు
- జగిత్యాలలో చెల్లని రూపాయి నిజామాబాద్ జిల్లాలో చెల్లుతుందా?
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**నిజామాబాద్/ ఆర్మూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**

చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదని ఆయన చిల్లర మల్లర రేవంత్ రెడ్డి అనిబీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. నిజామాబాద్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెసోళ్లు మోసగాళ్లకు మోసగాళ్ళని మండిపడ్డారు. నిన్న నిజామాబాద్ వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలను ఏమార్చే అబద్దాలు చెప్పారన్నారు. నాలుగు నెలల క్రితం అధికారంలోకి రాగానే అదిస్తాం, ఇదిస్తాం అని చెప్పి మోసగించిన రేవంత్ రెడ్డి ఎంపీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సరికొత్త మోసాలకు తెరదీసారని ఆయన పేర్కొంటూ తల్లికి అన్నం పెట్టానోడు, చిన్నమ్మకు బంగారు గాజులు పెడతానంటే నమ్మాలా అని మండిపడ్డారు.

కాంగ్రెస్ దిక్కుమాలిన పాలనలో రోడ్లపాలైన రైతాంగం విలపిస్తోందన్నారు. రైతుతో,కేసీఆర్ తో పెట్టుకున్నోడెవడూ బాగుపడలేదు. ఆర్మూర్ ఎర్ర జొన్న రైతుల కడుపులో బుల్లెట్లు దింపిన కాంగ్రెస్ ఖాతమైంది. బషీర్ బాగ్ లో రైతులను కాల్చి చంపిన చంద్రబాబు పతనమైందు. కేంద్రంలో మోడీయిజం. రాష్ట్రంలో రేవంత్ రౌడీయిజం నడుస్తోంది. ధాన్యం కుంభకోణం లో వచ్చిన రూ.15వందల కోట్ల అవినీతి సొమ్మును ఎన్నికల ఖర్చుల కోసం కాంగ్రెస్ అధిష్టానం కు కప్పం కట్టిన రేవంత్ రెడ్డి ధన జాతర చేస్తున్నారని మండిపడ్డారు. రైతు బంధు కోసం కేసీఆర్ ప్రభుత్వం సిద్ధం చేసి ఎన్నికల కోడ్ వల్ల ఇవ్వలేకపోయిన కోట్లాది రూపాయల ను రేవంత్ రెడ్డి కాంట్రాక్టు బిల్లుల బకాయిల కింద పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ కు ధారాదత్తం చేశారు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.

ఎంపీ అరవింద్ రైతులను మోసగించిన దగాకోరు అనిఆయన నిప్పులు చెరిగారు. ఎంపీగా ఏనాడైనా ప్రజలను పట్టించుకున్నాడా?, మీ మంచీ చెడులకు వచ్చాడా? పసుపు బోర్డు తేకుండా రైతులను వంచించ లేదా?.అలాంటి నయవంచకుడుకి మళ్లీ ఓటేద్దామా? జగిత్యాలలో చెల్లని జీవన్ రెడ్డి నిజామాబాద్ లో చెల్లుతాడా?.

పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసం ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తామని హామీ ఇస్తున్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట తప్పినందుకు సీఎం రైతులకు క్షమాపణ చెప్పాలి. రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటానికి భయపడే రేవంత్ ఈ ప్రకటన చేశారు. ఎకరానికి 15000 చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంకా ఎందుకు ఇవ్వలేదు?. వ్యవసాయ కూలీలకు 12000 ఇస్తామని ఎందుకు ఇవ్వడం లేదు?. మహాలక్ష్మి పథకం కింద పేద మహిళలకు నెలకు 2500 చొప్పున ఇస్తామన్న హామీ ఏమయింది?. తులం బంగారం వచ్చిందా?. 4 వేలకు పెంచుతామన్న పెన్షన్లు ఎప్పుడు పెంచి ఇస్తారు?. ఇచ్చిన హామీలను అమలు చేసే చిత్త శుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓడిపోతామని భయంతోనే మళ్లీ కొత్తగా హామీలు ఇస్తోంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పై నమ్మకం కోల్పోయారు. మన అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించి కేసీఆర్ కు కానుక ఇద్దాం. బీఆర్ఎస్ గెలుపే రైతులకు రక్ష అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## టీబీజీకేఎస్‌కు అన్నయ్య రాజీనామా



గత డిసెంబర్‌లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కనీసం పోటీ చేయక పోగా, నేను కేంద్ర కమిటీ లో కొనసాగుతూ కార్మికుల పక్షాన చేసిన పోరాటాలకు కనీస గుర్తింపు లేకుండా పోయింది..కాగా తాజా పరిణామాల్లో పార్టీ వేరు యూనియన్ వేరు అనే నినాదం తీసుకుని యూనియన్‌ను తప్పు దోవ పట్టించేలా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజీనామాలు చేశారు. యునియాన్ ఎన్నికల లో పోటీ చేయక పోవడంతో యూనియన్ ముమ్ముందు కూడా కొనసాగుతుందని ఆశ ప్రశ్నార్థకమయ్యింది. నా యొక్క టీబీజీకేఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, కేంద్ర కమిటీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నా ను. ఇంతకాలం నాకు సహరించిన పార్టీ, యూనియన్ నాయకులకు, కార్మిక సోదరులకు, శ్రేయోభిలాషు లకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు. అంటూ టీబిజికెఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు దీకొండ అన్నయ్య తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.


– (ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి )

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీసతీష్

**మొయినాబాద్, ఏప్రిల్ 23 (జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ లెవల్ సభ్యులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీసతీష్, పీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎన్నెపల్లి సమీపంలో గల ఎంపీ గడ్డం రంజిత్రెడ్డి ఫామ్ హౌజ్లో 11 గ్రామాలకు సంబంధించిన బూత్ లెవల్ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్నగర్, బాకారం, నాగిరెడ్డిగూడ, ఎన్కెపల్లి, కాశీంబౌలి, ముర్తుజాగూడ, జీవన్ గూడ్, నదీమ్నగర్ గ్రామాలకు చెందిన బూత్ లెవల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరీ సతీష్, షాబాద్ దర్శన్లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. నాలుగు నెలల కాంగ్రెస్ ప్రజా




ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికి తెలియజేయాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షలు ఉచిత వైద్య సౌకర్యం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా గృహిణిలకు 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు సౌకర్యం, ధరణి సమస్యల పరిష్కారం కోసం ధరణి పోర్టల్లో రైతులకు వెసులుబాటు, రైతు భరోసా పథకం ద్వారా ఐదు ఎకరాల వరకు రైతు బంధు, వ్యవస్తీకృతం కాని వర్గాలకు ముఖ్యంగా ఓఎన్‌ఏ మొదలైన వాటిలో పని చేసే వాటికి ఐదు లక్షల భీమా సౌకర్యం, పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆలస్యమైన రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులోపు అమలు చేయడం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నిటిని పూర్తి చేసేది మనమేనని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ సభ్యులందరు పకడ్బందీగా ప్రజలను కలిసి వారికి తెలియజేయాలని సూచించారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు అందరం కృషి చేద్దామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు ఎలిగెపల్లి శ్రీనివాసయాదవ్, భాకరం గ్రామ కమిటీ అధ్యక్షుడు బంతి అనిల్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్రెడ్డి, మాజీ సర్పంచ్ మాడి వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకొని మెరుగైన ఫలితాలు పొందాలి

**సంస్థ అధ్యక్షుడు సయ్యద్ కమల్ అక్తర్**

**తాండూరు ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**

విద్యార్థులు కష్టపడి చదువుకొని మెరుగైన ఫలితాలు పొందాలని సమస్త అధ్యక్షుడు సయ్యద్ కమల్ అక్తర్ పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షలో మంచి మార్కులు సాధించిన విద్యా ర్థులకు ఉచిత ఇంజినీరింగ్, ఫార్మసీ మరియు అందిస్తామని హామీ ఇచ్చారు.ఇతర కోర్సుల సీట్లు వారి దృక్కోణ సమూహంలోని సంస్థల లో హమీద్ ఖాన్ సాహబ్ (మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లకు ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. తో పాటు మా సంస్థ అధ్యక్షుడు సయ్యద్ కమల్ అథర్ ,కోచింగ్ ఫిజిక్స్ ఫ్యాకల్టీ అజయ్ మరియు ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు.

# కెసిఆర్ మోకాళ్ల యాత్ర చేసిన భువనగిరి నల్గొండలో డిపాజిట్ కూడా దక్కదు



**నల్గొండటౌన్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కెసిఆర్ బస్సు యాత్ర కాదు కదా మోకాళ్ళ యాత్ర చేసిన భువనగిరి, నల్లగొండలో డిపాజిట్ కూడా దక్కదు.లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితకు బెయిల్ దొరకదు.త్వరలో తండ్రీకొడుకులు కూడా జైలుకెళ్లడం ఖాయం,రాష్ట్రంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లింది,పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని మంత్రి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలలో గెలుపొందుతాం, పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన సీఎం కేసీఆర్, మంత్రిగా ఉన్న జగదీశ్ రెడ్డి వేలకోట్లు సంపాదించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాను భ్రష్టు పట్టించిన సంస్కారహీనుడు జగదీష్ రెడ్డి గురించి ఇక మాట్లాడను నా స్థాయిని దిగదార్చుకోను,పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటిని వేగవంతం చేస్తాను.రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాము,నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజక వర్గాన్ని ఎన్నటికి మరువను. అసెంబ్లీ ఎన్నికలలో నన్ను గెలిపించిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలి.సీఎం రేవంత్ రెడ్డితో తామంతా రాష్ట్ర అభివృద్ధి కోసం టీం వర్క్ గా పని చేస్తున్నాము,ఇటీవల నల్గొండ జిల్లా కేంద్ర ఆసుపత్రిని సందర్శించి గర్భిణీలు, చిన్నపిల్లలు ఉండే వార్డుకు ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా 32 ఏసీలు పెట్టించాను.ఎండ వేడితో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. త్వరలో సూర్యాపేట, ఖమ్మం ఆస్పత్రులను సందర్శించి అక్కడ కూడా ఎయిర్ కండిషన్లను ఏర్పాటు చేయిస్తా,రాష్ట్రంలోని అన్ని ఐటిఐ లలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం. రేపు జరిగే రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు అంత పెద్ద సంఖ్యలో తరలిరావాలి అని అన్నారు.

# మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా మాలోత్ కవిత నామినేషన్ దాఖలు..



**ఇల్లందు ఏప్రిల్ 23 (జనంసాక్షి):** భద్రాద్రి జిల్లా ఇల్లందు మహబూబాబాద్ భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ అభ్యర్థిగా మాలోత్ కవిత నామినేషన్ దాఖలు చేశారు. మాలోత్ కవిత ఈ మంగళవారం నాడు నామినేషన్ పత్రాలను ఎన్నికల జిల్లా నోడల్ అధికారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తన వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్, శంకర్ నాయక్ లతోపాటు ఇల్లందు నుండి డేరంగుల పోసం, పివి కృష్ణారావు, గిన్నారపు రాజేష్, షేక్జాంద్ భాషా, నెమలి నిఖిల్ ,పూదూరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరితమైన హామీ ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మొద్దు

**కాంగ్రెస్ బీజేపీ లను నమ్మకండి బీఆర్ఎస్ పార్టీని గెలిపించండి**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**మునుగోడు ఏప్రిల్23(జనంసాక్షి):** రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెర వేర్చని కాంగ్రెస్ పార్టీని నమ్మద్దని మండలానికి ఏమి చేశాడని ఇటు కాంగ్రెస్ అటు బిజెపి ఇరు పార్టీలు ఇచ్చి హామీలు గానీ మాట్లాడే మాటలు గాని నమ్మవద్దని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పగ్గిళ్ళ సతీష్,పోలగొని సైదులు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాత్రికి రాత్రే ఒక్క పిలుపుకే వేల మంది ఉద్యమంలా సమావేశానికి కదిలారని అన్నారు.పార్టీ మారిన బిఆర్ఎస్ నాయకులు బిల్లుల కోసమే పార్టీ మారారే తప్ప కాంగ్రెస్ పార్టీ పై ప్రేమతో కాదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించింది కేవలం బిఆర్ఎస్ పార్టీనేననీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి తెలంగాణలో మాదిగలకు ఒక్క పార్లమెంటు సీటు ఇవ్వలేదని అన్నారు.'సి'సర్వే రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎనిమిది సీట్లు గెలుస్తుందని జోస్యం చెప్పారు.భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓడిపోతుందని స్వయంగా పార్లమెంట్ ఇంచార్జ్ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యకర్తలకు చెప్తున్నారనీ అన్నారు.నాలుగు నెలల్లో కాంగ్రెస్ పత్తా లేకుండా పోతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమాలు పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. గోదావరి జలాలను ప్రతి నియోజకవర్గానికి నిరంధించిన ఘనత కేసిఆర్ కి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే అహంకారంతో విద్యుత్ శాఖను నిర్వీర్యం చేశారని అన్నారు.రాజీనామా చేసిన బిఆర్ఎస్ నాయకులను మేమే పార్టీ నుండి సస్పెండ్ చేద్దామని అనుకున్నాం వాళ్లే రాజీనామా చేయడం వల్ల పార్టీకి పునర్ వైభోగం రనుందన్నారు.రేపు25న భువనగిరి లో జరిగే కేసీఆర్ రోడ్ షో పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మునుగోడు ఇంచార్జ్ గోపగోని వెంకటరమణ గౌడ్,మారగొని అంజయ్య, ఒంటెపాక వెంకన్న,బొలుగురి సైదులు,ఏరుకొండ శీను, ఈద శరత్ బాబు,యడవెల్లి సురేష్,దుబ్బ రాజు,బేరి గురుపాదం, మేడి చంద్రస్వామి,పానుగంటి నరసింహ, మేకల శ్రీనివాస రెడ్డి, బోయ గాలయ్య,వనం లింగయ్య, ఐయిత ౦గొని విజయ్,దేశరాజు వెంకటేశ్వర్లు,బోయ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లాలో చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా చెరువుల నుండి మట్టి తరలించడంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వెళ్లడంతో మంగళవారం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖల సమన్వయంతో అక్రమ మట్టి తరలింపును అడ్డుకుంటామన్నారు. జిల్లాలో అక్రమంగా మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

# పెన్ పహాడ్ మండల వాసికి రాష్ట్ర స్థాయిలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్

**108 సేవలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి చిత్రం రవి**

**పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని, కీసర 108 అంబులెన్స్,ఈఎంటి సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న పెన్ పహాడ్ మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన చిత్రం రవి రాష్ట్రా స్థాయిలో ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు.స్టేట్ లెవెల్ బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్ ను హైదరాబాద్ ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ రాష్ట్ర డైరక్టర్, వెంకటేషం, స్టేట్ హెడ్ ఖలీద్ చేతుల మీదుగా హైదరాబాద్ లోని ఈ.ఏమ్.ఆర్.ఐ 108 కార్యాలయంలో, ఈ అవార్డ్ ను ప్రదానం చేయడం జరిగింది.ఈ. ఏమ్. టీ రవి మాట్లాడుతూ మా సొంత, ఊరు మారు మూల గ్రామమైన, మాచారం, పెన్ పహాడ్ మండలము సూర్యాపేట నివాసి అయిన నేను తెలంగాణ రాష్ట స్తాయిలో, స్టేట్ లెవెల్ లో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్ పొందినందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. తను చేసిన సేవకి తగిన ప్రతిఫలం దక్కిందని తెలియజేశారు.ఇక ముందు కూడా ,బెస్ట్ పర్ఫామెన్స్ తో అద్భుతమైన ప్రతిభ కనబరిచి నా సేవలను అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షత- గాత్రులకు, పురిటి నొప్పుల ఉన్న గర్భిణీలకు, ఇలా ప్రతి ఒక్కరికీ నాకు ఉన్న నైపుణ్యంతో సేవలను అత్యవసర పరిస్థితుల్లో అందిస్తాను అని తెలిపారు. కీసర 108 అంబులెన్స్ ద్వార అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎందరికో అంబులెన్స్ లోనే అత్యవసర వైద్యము చేసీ వారి ప్రాణాలను, కాపాడినందుకు తనుకు చాలా గర్వంగా ఉందని అన్నారు.నాకు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు సేవ సేవ అవకాశం కల్పించిన సంస్థ స్టేట్ హెడ్ ఖలీద్ సార్ మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ కి కృతజ్ఞతలు తెలిపారు...



# ఓటు ఆవశ్యకతపై జిల్లా స్థాయి డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలు





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఓటు ఆవశ్యకతపై డ్రాయింగ్ , పెయింటింగ్ ద్వారా యువతకు చైతన్యం కల్పించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల్లో మద్యం, డబ్బు దుర్వినియోగం లేదా ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి అనే అంశంపై మూడు కేటగిరీల నందు 108 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 9,10వ తరగతులను ఒకటవ కేటగిరిగా, ఇంటర్, డిగ్రీ రెండవ కేటగిరిగా, ఇతరులను మూడవ కేటగిరిగా విభజించి మూడు కేటగిరి నందు ఒక్కొక్క కేటగిరిలో ప్రథమద్వితీయ, తృతీయ కన్సోలేషన్ బహుమతికి ఎంపికైన వారికి రూ. 2000 , రూ.1000, రూ.500, రూ. 300 చొప్పున బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. డీఈవో, స్వీప్ నోడల్ అధికారి అశోక్ , డిఐఈఓ కృష్ణయ్య కార్యక్రమం ఇన్చార్జి క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్, బాల భవన్ పర్యవేక్షకులు రాధాకృష్ణారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా పోటీకి హాజరైన వారిని ఉద్దేశించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల నందు ఓటరు టర్న్ అవుట్ 100శాతం ఉండాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, తాము చైతన్యంగా ఉంటూ తల్లిదండ్రులను ఇతరులను ప్రభావితం చేయాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.న్యాయ నిర్ణేతలుగా శిరంశెట్టి ఆనంద్, పల్లె మణిబాబు, రాజు, ఎల్లయ్య, జయకృష్ణ వ్యవహరించారు. విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తి తదుపరి విద్యార్థులకు ఫోన్ ద్వారా విషయం తెలియజేసి చేసి ఎప్పుడు హాజరవ్వాలి, ఎక్కడ హాజరు అవ్వాలనే విషయాలు తెలియ పరచడం జరుగుతుందని తెలిపారు.

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపడుతున్నాం : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరు జిల్లా కలెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్, ఎన్నికల్లో సమన్వయం కోసం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఏలూరు జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమీషనర్, ఎస్పీలతో ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెక్ పోస్టుల ద్వారా 24 గంటలు క్రియాశీలకంగా నిఘా ఉంచాలన్నారు. సమాచారం పరస్పరం ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో 12 మిర్రర్ చెక్ పోస్టుల ఏర్పాటు చేశామన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు, ఒకేచోట ఓటు వేసేలా, పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. ఓటు వేసేప్పుడు ఇండిబుల్ ఇంక్ వెంటనే తుడుచు కోనీకుండా, పోలింగ్ కేంద్రంలో చర్యలు తీసు కుంటే, తిరిగి ఓటు వేయుటకు ఆస్కారం ఉండదని ఆయన అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఈ నెల 25 నుండి చేపట్టనున్నట్లు, పంపిణీ అనంతరం ఏఎస్డి జాబితా పరస్పరం షేర్ చేసుకొని, తదను గుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఆర్టీవో అఫ్రీన్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిఎస్టీ, ఐటి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జెకె 5 ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్(పిపి)..



**ఇల్లందు ఏప్రిల్ 23 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ & ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి ఈ రోజు ఇల్లందు ఏరియా నందు విస్తృతంగా పర్యటించారు. ముందుగా వారు జెకె5 ఉపరితలగనిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తదుపరి వారు ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. తదుపరి వారు నూతనం గా ఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు గతంలో పరిశీలించిన స్థలాన్ని పరిశీలించి ఈ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్, సహజ వనరులను వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే, ఇల్లందు ఏరియా మనుగడకు దోహదపడుతుందని, ఇల్లందుకు పూర్వపు వైభవం వస్తుందని తెలియజేశారు.అనంతరం వారు జనరల్ మేనేజర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి నూతన జెకె ఉపరితలగని పనుల వివరాలను సంభందిత అధికారులను అడిగి తగు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో ఏరియా జి.యం.జాన్ ఆనంద్,జె.కె ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, సర్వే అధికారులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఏరియా ఎస్టేట్ అధికారి శివ కుమార్, సెక్యూరిటీ అధికారి మహేష్ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# భద్రాద్రి శ్రీరాముడిని ,పెద్దమ్మతల్లిని దర్శించుకున్న నామ నాగేశ్వరరావు

**నామకు అర్చకుల ఆశీర్వచనాలు**



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 23 (జనంసాక్షి)** బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాములను దర్శించుకుని, ,ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో నామ నాగేశ్వరరావుకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి, నామ ను ఆశీర్వదించారు. మంచి మెజార్టీతో విజయం సాధించి, ప్రజలకు సేవలందించాలని అర్చకులు దీవిస్తూ, ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్, మోరంపూడి ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణ . మండల పార్టీ నాయకులు ఆకోజు సునిల్ కుమార్, నామ యూత్ నాయకుడు దుద్దుకూరి రాజా, కోలా రాజు, ఎస్ కే అజీమ్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో నామను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కూడా నామ నాగేశ్వరరావు సందర్శించి, అమ్మ వారికి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నామ కు స్వాగతం పలికి, వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించి, దీవించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పాల్వంచ లో రోడ్డు పక్కన ఉన్న హెూటల్ లో మున్సిపల్ కార్మికుల తో కలిసి నామ టీ సేవించి, వారితో మాట్లాడారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 23 (జనంసాక్షి)** ధాన్య కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో పర్యటించి, ధాన్య కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్, సత్తుపల్లి మండలం కిష్టాపురం, సదాశివునిపాలెం, వేంసూరు మండలం కుంచపర్తి, పెనుబల్లి మండలం గణేశునిపాడు, చింతగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు, దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాలకు వచ్చి సరైన మద్దతు ధరను పొందాలని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం నీడ కల్పించడానికి టెంట్, కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం ఏర్పాట్లు తప్పని సరిగా చేయాలని కేంద్రం నిర్వహకులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల్లో కావాల్సిన గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని, రైతులకు ధాన్యం డబ్బులు ప్రభుత్వం నుండి వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పౌరసరఫరాల డిటీలు దర్గయ్య, సత్యనారాయణ, DM అధికారులు తదితరులు ఉన్నారు.

# విపణి




## వరుసగా మూడో రోజూ లాభాల్లో..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్లూ రాణించాయి.ఉదయం ఓ మోస్తరు లాభాలు నమోదు చేసిన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం 74,048 పాయింట్ల వద్ద లాభాలలో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,688.31 – 74,059.89 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 89.83 పాయింట్ల లాభంతో 73,738.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.60 పాయింట్ల లాభంతో 22,368 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.33గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా రాణించాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లలో చాలావరకు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 87.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.బజాజ్ ఆటో లిమిటెడ్ తన ఎలక్ట్రిక్ వాహన విభాగమైన చేతక్ టెక్నాలజీ లిమిటెడ్‌కు అబ్రహం జోసెఫ్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న జోసెఫ్ ప్రస్తుతం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉన్నారు. పల్సర్, ప్లాటినా, సీటీ, బాక్సర్, డిస్కవర్, వి.అవెంజర్, డామినర్ వంటి పాపులర్ బ్రాండ్లు ఆయన నేతృత్వంలోనే రూపుదిద్దుకున్నాయి. ఇకపై చేతక్ ఈవీ బాధ్యతలను చూడనున్నారు. రామ్‌తిలక్ అనంతన్ బజాజ్ ఆటో లిమిటెడ్ సీటీఓగా వ్యవహరిస్తారు.

# ఇక ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు



### వాట్సప్‌లో కొత్త ఫీచర్

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ తన ప్లాట్‌ఫామ్‌ను ఆల్–ఇన్–వన్‌గా రూపుదిద్దేందుకు ప్రయత్నిస్తోంది. ఆ దిశగా కొత్త కొత్త ఫీచర్లు జోడిస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదుపాయాన్ని తీసుకొచ్చిన ఈ యాప్.. మరో కొత్త ఫీచర్‌కు సిద్ధమవుతోంది. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు, వీడియోలు, ఫైల్స్‌ను షేర్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. అంటే ఇకపై నెట్‌వర్క్‌తో సంబంధం లేకున్నా మీ డాక్యుమెంట్లను పంపించొచ్చన్నమాట.సాధారణంగా నెట్‌వర్క్ సదుపాయం లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్‌ఇట్, నియర్ బై షేర్ వంటి అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, సినిమాలు పంపిస్తుంటారు. అచ్చం ఆ తరహా సేవల్నే వాట్సప్ అందుబాటులోకి తేనుంది. దీనివల్ల ఎటువంటి ప్రత్యేక యాప్ వినియోగించాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లను మరింత వేగంగా సురక్షితంగా పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడనుంది. ఈ ఫీచర్ ఎనేబల్ చేసుకోవాలంటే వాట్సప్ సిస్టమ్ ఫైల్, ఫొటోల గ్యాలరీ యాక్సెస్ లాంటి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.మీరు పంపించాలనుకుంటున్న వ్యక్తి మొబైల్ బ్లూటూత్ కనెక్ట్ అయ్యేంత దగ్గర్లో ఉంటేనే ఆఫ్‌లైన్ షేరింగ్‌కు వీలవుతుంది. బ్లూటూత్ ఆన్ చేసి దగ్గర్లోని వాట్సప్ యూజర్ పరికరాన్ని గుర్తించి ఫైల్ సెండ్ చేయాలి. అవతలి వ్యక్తి అనుమతి ఇస్తేనే ఈతరహా షేరింగ్ సాధ్యమవుతుంది. వద్దనుకుంటే ఆఫ్ చేసే సదుపాయం కూడా ఉంది. వాట్సప్ ద్వారా వివిధ రకాల ఫైల్స్‌ను పంపడాన్ని సులభతరం చేయడం కోసం ఈ ఫీచర్‌ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవు తున్నట్లు వాట్సప్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందించే 'వాబీటా ఇన్ఫో' తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలోనే ఉంది. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి రానుంది.వాట్సప్ మరో కొత్త ఫీచర్‌పై పని చేస్తోంది. చాట్ లిస్ట్‌లో ఫేవరెట్స్ అనే ఆప్షన్‌ను జోడించనుంది. మీకు ఇష్టమైన వ్యక్తుల్ని ఇందులో యాడ్ చేసుకోవచ్చు. ఇకపై మీరు తరచూ చాట్ చేసేవారు, నచ్చిన వాళ్ల కోసం కాంటాక్ట్స్ మొత్తం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఈ ఫీచర్ కూడా టెస్టింగ్ దశలోనే ఉందని, త్వరలోనే బీటా యూజర్లకు అందుబాటులోకి రానుందని వాబీటా పేర్కొంది.

## రెడ్‌మీ కొత్త వైఫై ట్యాబ్..

### రూ.20 వేలకే రోబో వాక్యూమ్ క్లీనర్



'స్మార్టర్ లివింగ్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో షావోమి పలు కొత్త ప్రొడక్ట్‌లను విడుదల చేసింది. వీటిలో రెడ్‌మీ ప్యాడ్ ఎస్‌ఈ, బడ్స్ 5ఏ, రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10, గార్మెంట్ స్టీమర్ ఉన్నాయి.ప్యాడ్ ప్రారంభ ధర రూ.12,999 కాగా.. స్టీమర్ రూ.2,299 నుంచి లభిస్తోంది. ఆయా డివైజ్‌ల ఫీచర్లు, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..!ఈ ప్యాడ్‌ను 11 అంగుళాల ఎల్‌సీడీ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. 6ఎన్‌ఎం ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 680 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఎంఐయూఐ ప్యాడ్ 14 సిస్టమ్‌తో పని చేస్తుంది. వెనక 8ఎంపీ, ముందు 5ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 10వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 8,000 ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. దీంట్లో మూడు వేరియంట్లు ఉన్నాయి. 4జీబీ+128జీబీ ధర రూ.12,999, 6జీబీ+128జీబీ ధర రూ.13,999, 8జీబీ+128జీబీ ధర రూ.14,999. లాంచింగ్ సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోలు చేసేవారికి రూ.1,000 తక్షణ రాయితీ ఇస్తున్నారు. గ్రాఫైట్ గ్రే, లావెండర్ పర్పుల్, మింట్ గ్రీన్ రంగుల్లో ఇది అందుబాటులో ఉంది. ఏప్రిల్ 24 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.శుభ్రం చేయాలనుకున్న ఏరియాను అత్యంత కచ్చితత్వంతో మ్యాప్ చేసేలా రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10లో అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను పొందుపర్చారు. జిగ్‌జాగ్, వై ఆకారపు రూట్లలోనూ క్లీన్ చేసేలా దీన్ని రూపొందించారు. మొండి మరకలు, చెత్తను సైతం శుభ్రం చేసేలా 4000ఖజీ టర్బో సక్షన్ పవర్‌తో ఇది పని చేస్తుంది. లాంచ్ సందర్భంగా రూ.1,000 రాయితీతో కలిపి దీన్ని రూ.19,999 ప్రత్యేక ధర వద్ద కొనుగోలు చేయొచ్చు. మే 6 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.రెడ్‌మీ బడ్స్ 5ఏ 25 డెసిబుల్స్ వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో వస్తోంది. 12 ఎంఎం డ్రైవర్స్‌తో వస్తోన్న ఈ బడ్స్ బ్లూటూత్ 5.4 కనెక్టివిటీతో పనిచేస్తుంది. గూగుల్ ఫాస్ట్ పెయిర్ ఫీచర్ ఉంది. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే కేస్‌తో కలిపి 30 గంటల వరకు పని చేస్తుంది. 10 నిమిషాలు ఛార్జ్ చేస్తే 90 నిమిషాల ప్లేటైమ్ ఉంటుందని కంపెనీ తెలిపింది. వీటి ధర రూ.1,499. ఏప్రిల్ 29 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.1,300 వాట్ పవర్‌తో షావోమి కొత్త గార్మెంట్ స్టీమర్‌ను తీసుకొచ్చింది. నిమిషానికి 24 గ్రాముల స్టీమ్‌ను స్థిరంగా విడుదల చేస్తుందని కంపెనీ తెలిపింది. అన్ని రకాల దుస్తుల ముడతలను తొలగించగలదని పేర్కొంది. 26 సెకన్లలోనే వేడెక్కుతుందని తెలిపింది. రూ.2,299 ధర వద్ద ఇది లభిస్తోంది. మే 6 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షావోమి రిటైల్ స్టోర్లలో దొరుకుతాయి.

## విమానాల్లో 12 ఏళ్లలోపు వారికి తల్లిదండ్రుల పక్కనే సీటివ్వాలి: డీజీసీఏ



దిల్లీ: డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విమానయాన సంస్థలకు కీలక ఆదేశాలచ్చింది. 12 ఏళ్ల చిన్నారులకు అదే పీఎన్‌ఆర్ నంబర్‌పై ప్రయాణిస్తున్న తల్లిదండ్రులు లేదా సంరక్షకుల్లో ఒకరి పక్కన సీటు కేటాయించాలని సూచించింది.విమానాల్లో కొన్నిసార్లు చిన్నారులకు తల్లిదండ్రులతో కాకుండా వేరుగా సీటు కేటాయిస్తున్న ఉదంతాల నేపథ్యంలో డీజీసీఏ ఈ ఆదేశాలు ఇచ్చింది. దీనికి సంబంధించిన రికార్డులను నిర్వహించాలని సూచించింది. ఈ మేరకు నిబంధనలు సవరిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. విమాన సంస్థలకు సంబంధించి కొన్ని వెసులుబాట్లు కూడా కల్పించింది. జీరో బ్యాగేజీ, సీట్ల ప్రాధాన్యం, మీల్స్/స్నాక్స్/ డ్రింక్స్, సంగీత వాయిద్య పరికరాల తీసుకెళ్ల డానికి రుసుములు వసూలు చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఐచ్ఛికంగా ఉండాలని సూచించింది. తప్పనిసరి చేయకూడదని తన ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. సాధారణంగా విమానాల్లో వెబ్ చెక్– ఇన్ ఆప్షన్ ఉంటుంది. ఆ సమయంలో నచ్చిన సీటును ప్రయాణికుడు ఎంచుకునే వెసులుబాటు ఉంది. ఒకవేళ ఏ సీటూ ఎంచుకోకపోతే వారికి ఆటో సీట్ అసైన్‌మెంట్ నిబంధన వర్తిస్తుందని గుర్తు చేసింది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.75 | ₹ 3.77 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹66,150 (22 క్యారెట్లు) | ₹72,160 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹67,000 (22 క్యారెట్లు) | ₹73,100 (24 క్యారెట్లు) |
|---|---|


### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹86,500

## వన్‌ప్లస్‌పై డిస్కౌంట్..

వన్‌ప్లస్‌లో అందుబాటు ధరలో ఫోన్ కోసం చూస్తున్నారా? అలాంటి వారికి కంపెనీ ఓ గుడ్‌న్యూస్ తీసుకొచ్చింది. నార్డ్ సీఈ4ను విడుదల చేసిన నేపథ్యంలో నార్డ్ సీఈ3 ధరను కుదించింది. కంపెనీ ఆన్‌లైన్ స్టోర్ సహా ఈ–కామర్స్ వెబ్‌సైట్లలో కొత్త ధరను ఉంచింది.వన్‌ప్లస్ నార్డ్ సీఈ3 (ానివఖశ్రీబీఐ ఔనీతీట అఇ 3) ఫోన్‌లో 8జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ వేరియంట్‌ను కంపెనీ రూ.26,999కు గత ఏడాది జులైలో విడుదల చేసింది. ఇటీవల నార్డ్ సీఈ4ను తీసుకొచ్చిన నేపథ్యంలో దాన్ని రూ.4,000 తగ్గించి రూ.22,999కు కుదించింది. బ్యాంకు ఆఫర్లతో రేటు మరింత తగ్గుతుంది. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, వన్‌కార్డ్, ఐడీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డులను ఉపయోగించి ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ.2,000 తక్షణ రాయితీ లభిస్తుంది. హెడ్‌డీఎఫ్‌సీ డెబిట్ కార్డు ఈఎంఐ అయితే రూ.2,250 డిస్కౌంట్ పొందొచ్చు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే వన్‌ప్లస్ నార్డ్ సీఈ3ని కనిష్ఠంగా రూ.20,749కు కొనుగోలు చేయొచ్చు.ధరలో రాయితీతో పాటు వన్‌ప్లస్ నార్డ్ సీఈ3 (ానివఖశ్రీబీఐ ఔనీతీట అఇ 3) కొనుగోలు చేసేవారికి కంపెనీ మరికొన్ని ప్రయోజనాలూ కల్పిస్తోంది. నలుపు లేదా ఆక్వా గ్రీన్ రంగు ప్రొటెక్టివ్ కేస్‌ను ఉచితంగా ఇస్తోంది. ఆరు నెలల పాటు గూగుల్ క్లౌడ్ స్టోరేజ్, 3 నెలల వ్యాలిడిటీతో యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కూడా పొందొచ్చు.వన్‌ప్లస్ నార్డ్ సీఈ3 ఫోన్‌లో 120ఊళ రీఫ్రెష్ రేటుతో కూడిన అమోలెడ్ తెరను అమర్చారు. ఆక్వా సర్జ్, గ్రే షిమ్మర్ రంగుల్లో ఫోన్ అందుబాటులో ఉంది. స్నాప్‌డ్రాగన్ 782జీ ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఆక్సిజన్ ఓఎస్ 13.1 ఆపరేటింగ్ సిస్టమ్ ఇచ్చారు. 80వాట్ సూపర్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,000ఎంఏహ్ బ్యాటరీని పొందుపర్చారు.

# జీపీఎస్‌లో అంతరాయం



### రష్యా 'రహస్య ఆయుధం' పనే అని అనుమానం

**జనంసాక్షి:**బాల్టిక్ సముద్రం మీదుగా వెళ్లే విమానాలు జీపీఎస్ జామ్ సమస్యను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కొంతకాలంగా వందల సంఖ్యలో విమానాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీని వెనక రష్యా రహస్య ఆయుధం ఉండొచ్చని తాజా కథనం పేర్కొంది. దాని పేరు టోబోల్ గతంలో నాటో తూర్పు ప్రాంతంలో నౌకల సిగ్నల్స్‌ను అడ్డుకునేందుకు ఈ సాంకేతిక ఆయుధాన్ని రష్యా ఉపయోగించినట్లు సమాచారం. లిథువేనియా–పోలాండ్ మధ్యలోని కాలినిన్‌గ్రాడ్‌లోని రష్యా సైనిక స్థావరం కేంద్రంగా ఈ సాంకేతికత పనిచేస్తున్నట్లు 'ది సన్' కథనం వెల్లడించింది. ఇందుకు సంబంధించి సైనిక స్థావరం వద్ద భారీ పరిమాణంలో ఉన్న శాటిలైట్ డిష్‌ల చిత్రాలను ఉదహరించింది. ఇవన్నీ టోబోల్‌లో భాగమేనని పేర్కొంది. రష్యా వ్యాప్తంగా ఇటువంటివి పది పరికరాలు ఉన్నాయని తెలిపింది.శాటిలైట్ సిగ్నల్స్‌ను అడ్డుకోవడం ద్వారా నాటో క్షిపణులకు తమ స్థావరాలు లక్ష్యంగా మారకుండా ఉండేందుకే మాస్కో ఈ వ్యవస్థను వినియోగించుకున్నట్లు సమాచారం. ఇది రెండు విధాలుగా పని చేస్తుందని వాషింగ్టన్ పోస్ట్ కథనం పేర్కొంది. ఆకాశంలో శాటిలైట్లను నేరుగా లక్ష్యంగా చేసుకోవడం ఒకటి. ఈతరహా జామింగ్ ద్వారా వాస్తవ సిగ్నల్స్‌ను ఏమార్చి.. ఆ శాటిలైట్ నుంచి వినియోగదారులకు వెళ్లే సమాచారాన్ని వక్రీకరిస్తుందని బార్ట్ హెండ్రిక్ అనే పరిశోధకుడు పేర్కొన్నారు.ఈ ఏడాది జనవరిలో నాటో ప్రాంతంలో జీపీఎస్ అంతరాయానికి టోబోల్ కారణమని ఎస్తోనియాకు చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ పరిణామాలు రష్యా చర్యలు లేదా హైబ్రిడ్ యుద్ధక్షేత్రంలో భాగమేనని స్వీడన్ లెఫ్టినెంట్ కర్నల్ జోవాకిమ్ పాసికివీ అభిప్రాయపడ్డారు.ఉక్రెయిన్‌లో స్టార్‌లింక్ ప్రసారాలకు అంతరాయం కలిగించేందుకు రష్యా ఈ ప్రయోగాలు చేసినట్లు అమెరికా మీడియా పేర్కొంది. ఈ సాంకేతికత ద్వారానే బాల్టిక్ సముద్రమార్గంలో వెళ్లే వేలాది వాణిజ్య విమానాలు సిగ్నల్ సమస్యను ఎదుర్కొన్నాయని, వాటిని నేవిగేట్ చేయడం కష్టంగా మారినట్లు నిపుణులు అంచనా వేశారు. ముఖ్యంగా ఫిన్లాండ్, పోలాండ్, స్వీడన్ దేశాల్లో కొన్ని నెలలుగా ఈతరహా జీపీఎస్ ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అయితే, ఈ 'టోబోల్'పై అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు.

## అక్రమ రవాణా కొత్తపుంతలు

### నూడుల్స్‌లో రూ.6 కోట్ల బంగారం, వజ్రాలు!



**ముంబయి:** వజ్రాలను అక్రమంగా విదేశాలకు రవాణా చేసేందుకు కొందరు కొత్త మార్గాలను వెతుకుతున్నా రు. రూ.కోట్ల విలువైన డైమండ్స్‌ను నూడుల్స్ ప్యాకెట్లలో దాచి అధికారుల కళ్లు గప్పి బ్యాంకాక్‌కు తరలించే ప్రయ త్నం చేశారు కొందరు ప్రయాణికులు.వారిని కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివ రాల ప్రకారం..నూడుల్స్ ప్యాకెట్లలో ఏర్పాటుచేసిన వజ్రా లను ముంబయి ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ప్రయాణికుల నుంచి రూ.6 కోట్లకు పైగా విలువైన సరకును స్వాధీనం చేసుకున్నారు. దీనిలో రూ.4 కోట్లకు పైగా విలువైన బంగారం, రూ.2 కోట్లకు పైగా విలువైన వజ్రాలున్నాయి. ఆ నలుగురు ప్రయాణికులను అధికారులు అరెస్టు చేశారు.మరోవైపు.. శ్రీలంక నుంచి ముంబయికి వచ్చిన ఓ ప్రయాణికురాలి నుంచి 300 గ్రాములకు పైగా బంగారపు కడ్డీలను స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని చిన్న ముక్కలుగా కత్తిరించి ఆమె తన లోదుస్తుల్లో దాచి అక్రమ రవాణాకు పాల్పడినట్లు అధికారులు వెల్లడించారు. దుబాయ్, బ్యాంకాక్, సింగపూర్ ఇలా ఆయా దేశాలకు ప్రయాణించే 10 మంది భారతీయుల నుంచి దాదాపు రూ.4 కోట్ల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

## కాంగ్రెస్‌కు 14 సీట్లు గ్యారెంటీ

మంత్రి కోమటి రెడ్డి మండిపడ్డారు.

**కెసిఆర్ మోకాళ్ల యాత్ర చేసినా లాభం లేదు**

కేసీఆర్ బస్సు యాత్ర కాదు.... మోకాళ్ళ యాత్ర చేసినా నల్గొండ, భువనగిరిలలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఓటమికి మించి పార్లమెంటులో ఓడిపోతున్నారని మంత్రి అన్నారు బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య వార్ ఏపాటితో అందరికీ తెలిసిందే. ఒకరిపై ఒకరు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసుకుంటూ దుమ్మెత్తిపోస్తుంటారు. తాజాగా జగదీష్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... మూడుసార్లు మూడు నాలుగు వేలతో గెలిచినాయాన లీడర్ కాదని అన్నారు. మిర్యాలగూడలో మందు అమ్మిన కేసు ఇప్పటికీ ఉందని.. మూడు మర్డర్ కేసులో ఉన్నారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి జగదీష్ రెడ్డి మరోసారి మాట్లాడితే దెబ్బలు తింటారని హెచ్చరించారు. తన స్థాయికి అలాంటి వ్యక్తి గురించి మాట్లాడడం ఇదే చివరిసారి అంటూ జగదీష్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. జగదీష్ రెడ్డికి సుఖేందర్ రెడ్డి చాలన్నారు. నల్గొండ, భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌గా పనికిరారని విమర్శించారు. నల్గొండ అభ్యర్థి వాళ్ల సొంత ఊర్లో సర్పంచ్‌గా కూడా గెలవలేరన్నారు.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని 19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ పక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే విడుదల చేస్తున్నారు. అటు, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే.



## మద్యం మత్తులో విమానం వీరంగం

### సిబ్బందిపై ప్రయాణికుడి దాడి

ఈజీజెట్ విమానంలో ఓ ప్రయాణికుడు తాగిన మత్తులో ఎయిర్‌లైన్ సిబ్బంది, పోలీసులపైన దాడి చేసిన ఘటన టర్కీలో చోటుచేసుకుంది. ఈజీ జెట్ విమానం టర్కీలో ల్యాండ్ అయిన అనంతరం మద్యం మత్తులో ఉన్న ఓ ప్రయాణికుడు విమానం పైకప్పును బాదుతూ మరో వ్యక్తితో వాదనకు దిగాడు. అతడిని వారించడానికి చూసిన టర్కీ పోలీసు అధికారి, మహిళా ఎయిర్‌లైన్ ఉద్యోగిపైనా దాడి చేశాడు. ఈ హఠాత్పరిణామంతో ఇతర ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. అనంతరం అధికా రులు అతడిని విమానం నుంచి బయటకు పంపిం చారు.ప్రయాణికుల వివరాల ప్రకారం... ఎడిన్‌బర్గ్‌లో విమానం బయలుదేరినప్ప టి నుంచి మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి స్కాటిష్ ఫుట్‌బాల్ జట్ల మధ్య జరుగుతున్న పోటీని చూస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించాడు. దాంతో అతడి ప్రవర్తనపై పక్కనున్న మరో వ్యక్తి అసహనం వ్యక్తంచేశాడు.

# మస్క్‌కు సామాజిక బాధ్యత లేదు

- ఆయనో 'పొగరుబోతు బిలియనీర్'
- ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్




**సిడ్నీ:** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చర్చి బిషప్‌పై జరిగిన కత్తిదాడికి సంబంధించిన పోస్టులను తొలగించాలని సామాజిక మాధ్యమం ఎక్స్‌ను అక్కడి ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారం ఇప్పుడు ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్, ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధానికి తెరతీసింది.దాడికి సంబంధించిన పోస్టులపై నిషేధం విధించేందుకు అనుమతించాలంటూ ఆస్ట్రేలియా సైబర్ నియంత్రణా సంస్థ 'ఈ–సేఫ్టీ' కమిషనర్ చేసుకున్న విజ్ఞప్తిని సోమవారం ఫెడరల్ కోర్టు అంగీకరించింది. రెండురోజుల పాటు ఆ సంఘటనకు సంబంధించిన కంటెంట్‌ను నిలువరించాలని 'ఎక్స్'ను ఆదేశించింది. సంఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు కూడా ఉండడం, వాటిపై వివిధ వర్గాల నుంచి కామెంట్లు రావటంతో వాటిని బుధవారం మధ్యాహ్నం వరకు కనిపించకుండా చేయాలని తెలిపింది.దీనికి స్పందించిన సోషల్ మీడియా సంస్థ.. ఆస్ట్రేలియాలోని యూజర్లకు మాత్రమే కంటెంట్‌ను ఆపేసింది. ఆ దేశం వెలుపల ఉండే యూజర్లకు మాత్రం అవి ఇంకా కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కంటెంట్‌ను నియంత్రించాలని చెప్పే అధికారం ప్రభుత్వానికి లేదని తేల్చి చెప్పింది.'ఎక్స్' తీరుపై అల్బనీస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాకు సామాజిక బాధ్యత కూడా ఉండాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ఎలాన్ మస్క్ తన ప్లాట్‌ఫామ్‌పై హింసాత్మక కంటెంట్‌ను ఉంచేందుకు పోరాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఉంచేందుకు పోరాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ క్రమంలో మస్క్‌ను ఆయన 'పొగరుబోతు బిలియనీర్' అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. తనకు తాను చట్టానికి అతీతుడిగా మస్క్ భావిస్తున్నారని ఆరోపించారు. ఆస్ట్రేలియా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొనే కంటెంట్‌ను తొలగించాలని ఆదేశించామని గుర్తుచేశారు.అల్బనీస్ స్పందించడం కంటే ముందే కోర్టు ఆదేశాలపై మస్క్ తన అభి.ప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా ఈ–సేఫ్టీ కమిషనర్‌ను ఆ దేశ సెన్సార్‌షిప్ కమిషనర్ అంటూ ఎద్దేవా చేశారు. హింసాత్మక కంటెంట్‌ను తొలగించకపోవడం సమంజసం కాదంటూ అల్బనీస్ చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు.



## ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ ఆధ్వర్యంలో..
## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మేయర్ రాజమణి..

**గోదావరిఖని, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాగూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బుద్ధుల రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మాజీ మేయర్ జాలి రాజమని,ఆమెతో పాటు 100 మంది మహిళా నాయకురాళ్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారటీలలో 4 పథకాలు అమలయ్యాయని, ఎలక్షన్ కోడ్ తర్వాత మరిన్ని పతకాలతో పాటు అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందన్నారు. మే 13 తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణని భారీ మెజార్టీతో ప్రతి కార్యకర్త, ప్రజలు గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంటి తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు, మాజీ కార్పొరేటర్ రాజిరెడ్డి, బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్, నాయకులు కులసాని శ్రీనివాస్, ధనుంజయ ,శివ, కళ్యాణ్ సింహాచలం, అల్లిశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం..



**గోదావరిఖని, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
డాక్టర్ సురభి శ్రీధర్‌కు అతిథులు శుభాకాంక్షలు..సేవకులను గుర్తించి మానవత వెలుగు పురస్కారాలు అందించడం అభినందనీయం. ఘనంగా మానవత వెలుగు ఉగాది పురస్కారాలు ప్రదానం. సేవకు కేరాఫ్ అడ్రస్ డాక్టర్ సురభి శ్రీధర్ అని, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల ఫౌండర్ అండ్ చైర్మన్, డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.వివిధ రంగాలలో సేవలు చేసిన సేవకులను గుర్తించి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని. మానవత వెలుగు ఉగాది పురస్కారాలు 2024 అందించడం జరిగింది. గోదావరిఖని మార్కండేయ కాలనీ దుర్గా నగర్ లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో ఉగాది పర్వదిన పురస్కరించుకొని వివిధ రంగాలలో సేవలందించిన సేవకులను గౌరవిస్తూ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి.ఎస్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో 100 మంది సామాజిక సేవకులకు మానవత వెలుగు ఉగాది పురస్కారాలను 2024 అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ ఆర్జీ1 జిఎం చింతల శ్రీనివాస్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్దంపెట్ శంకర్, సంస్థ ప్రధాన కార్యదర్శి, సిహెచ్ కిషన్ రావు, లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కజాంపురం రాజేందర్,నక్షత్ర గ్రూప్ ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ చిర్రా రాజు. జి అనిల్. హాజరై మాట్లాడారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. తన సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా పలు రంగాలలో సేవలందిస్తున్న సేవకులను గౌరవిస్తూ మానవత వెలుగు పురస్కారాలను వంద మందికి అందించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సురభి శ్రీధర్ సేవలు మరింత ముందుకు సాగాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవకులకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. తన సంస్థ సహకరించిన ప్రతి ఒక్కరి తో పాటు సామాజిక సేవలు చేస్తున్న సామాజిక సేవకులను గౌరవించుకుంటూ వందమంది తన సంస్థ ఆధ్వర్యంలో మానవత వెలుగు 2024 పురస్కారాలను అందించడం జరిగిందని తెలిపారు.ఈ అవార్డుల కార్యక్రమం చేయడానికి సహాయం సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్స్ , అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా మరిన్ని అవగాహనా కార్యక్రమాలు..



**గోదావరిఖని, ఏప్రిల్ 23, (జనంసాక్షి):** స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా మరిన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టి రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని జిల్లా సంక్షేమాధికారి, స్వీప్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి రవూఫ్‌ఖాన్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కోరారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్థానిక డిగ్రీ కళాశాలలు, మెడికల్ కళాశాల ప్రతినిధులతో మంగళ వారం వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటుకున్న శక్తిపై ఓటర్లలో అవగాహన పెంచేందుకు విస్తృత భాగస్వామ్యంతో వివిధ అంశాల్లో పోటీలు, 2కె రన్ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఎక్కడైతే ఓటు హక్కు ఉంటుందో అదే పోలింగ్ కేంద్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ రోజున విద్యార్థులు స్వచ్ఛందంగా సేవలందించేందుకు సన్నద్ధపర్చాలని వారు కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడీ సిడిపిఓ స్వరూపారాణి, వైద్య కళాశాల కార్యాలయ సూపరింటెండెంట్ పి.వి.ఉపేందర్‌రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పి.రాజేష్, రామకృష్ణ, మహర్షి డిగ్రీ కళాశాల అధ్యాపకులు రఘుపతి , గాంధీ మెమోరియల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవీందర్ , శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఏకాంతం , ట్రినిటీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తాజొద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ స్థాయి సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్షా..



**గోదావరిఖని, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
జీఎం కార్యాలయంలో కంపెనీ స్థాయి సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి సెక్యూరిటీ అధికారులతో సింగరేణి జీఎం (సెక్యూరిటీ) బి.ఆర్.దీక్షితులు, ఆర్‌జీ-1 ఏరియా చింతల శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి కంపెనీ భూములను అక్రమంగా ఎవరైనా ఆక్రమించిన, కంపెనీ ఆస్తులు, కంపెనీ క్వార్టర్‌లను ఎవరైనా అక్రమంగా ఆక్రమించిన వారిపై చేపట్టవలిసిన చట్టబద్దమైన చర్యల గురించి చర్చించారు. కంపెనీ ఆస్తులు ఆక్రమణకు గురి కాకుండా కాపాడటానికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించారు.అదే విధంగా సెక్యూరిటి డిపార్ట్‌మెంట్‌లోని ఎంటిఎఫ్, ఏసీటిఎస్, ఇంటలిజెన్స్ పనితీరు గురించి చర్చించారు. సింగరేణిలో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటి ఏజెన్సీల పనితీరు తదితర అంశాల గురించి చర్చించారు. సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో సెక్యూరిటి డిపార్ట్‌మెంట్ ముఖ్యభూమికను పోషిస్తుందని తెలిపారు.ఎస్ అండ్ పీసీ డిపార్ట్‌మెంట్‌లో రానున్న రోజులలో చేపట్టవలసిన ప్రణాలికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం (సెక్యూరిటీ) వేణుమాధవ్, ఏరియా సెక్యూరిటీ అధికారులు ఆర్‌జీ-1 ఏరియా ఎం.వీరారెడ్డి, ఆర్‌జీ-2 ఏరియా ఎం.డి.షరీఫ్, ఆర్‌జీ-3 ఏరియా లక్ష్మీ నారాయణ, శ్రీరాంపూర్ ఏరియా మురళీమోహన్, మందమరి ఏరియా ఎన్.రవి, బెల్లంపల్లి ఏరియా వరప్రసాద్, భూపాల్‌పల్లి ఏరియా రవి, ఇల్లందు ఏరియా అంజిరెడ్డి, కార్పొరేట్ ఏరియా జాకీర్ హుస్సేన్, కొత్తగూడెం ఏరియా శంకర్, హైదరాబాద్ ఆనంద్ పాల్గొన్నారు.

## 24 గంటల పాటు షిఫ్టుల వారీగా సర్వే విధులు నిర్వహించాలి..

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
- నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలి..
- ఎల్లంపల్లి, వేంనూరు చెక్ పోస్ట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..




**రామగుండం, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
చెక్‌పోస్ట్ వద్ద అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అంతర్గాంమండలంలోని ఎల్లంపల్లి, పాలకుర్తి మండలంలోని వేంనూరు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24 గంటల పాటు చెక్ పోస్ట్ వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులు, సర్వేలైన్స్ బృందాలు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు.ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందిగా రికార్డ్ నిర్వహణ చేయాలని అన్నారు. చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రసీదు తప్పనిసరిగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట అంతర్గం, పాలకుర్తి తహసిల్దార్లు, ఎంపిడీఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను కలిసిన శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్..



**రామగుండం, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
కాకా వెంకట్‌స్వామి మనవడు గడ్డం వంశీకృష్ణకి ఒక అవకాశం ఇవ్వాలని రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాగూర్ అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చినట్టే అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని 100 రోజుల పని కూలీలను కోరారు. నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే గుణం నాది, గెలిచిన నాటి నుండి మొదలు అటు అసెంబ్లీలోనే రామ గుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం పలుమార్లు పవర్ ప్లాంట్ గురించి అడిగిందే..అడిగి మమ్మల్ని పట్టువదలని విక్రమార్కుడి లాగా నిరంతరం కార్య సాధన కోసమే కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్ అని పేర్కొన్నారు. అలాంటి నాయకుడు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు బలపరిచిందంటే ఆయన విజయం దాదాపు ఖరారు అయినట్లే.. రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని,అలాగే పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే అయితే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింతగా ఉపయోగపడనున్నది, అంతే కాకుండా పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి అభివృద్ధి చెందు తుందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్లో సౌకర్యాలు లేవు..
### - ఆర్‌జీ-వన్ జీఎం శ్రీనివాస్‌ను కోరిన దినేష్..



**గోదావరిఖని, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
గోదావరిఖనిలోని 33-34 డివిజన్‌లో మధ్యలోని అన్న జవహర్‌నగర్ సెక్టర్-2 సింగరేణి కమ్యూనిటీహాల్ సింగరేణి కార్మికుల కుటుంబాల సౌకర్యార్థం కొరకు ఏర్పాటు చేయాలని గతంలో మా వైపు నుండి ఎన్నో పోరాటాలు నిర్వహించి విజ్ఞాపనలు సమర్పించి, సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి కార్మికుల కుటుంబాల శుభకార్యాలకు కొరకు కమ్యూనిటీహాల్ యాజమాన్యం నిర్మించడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అర్‌జీ-వన్ జీఎం చింతల శ్రీనివాస్‌ను కోరారు.మంగళవారం అర్జీ-వన్ జీఎం చింతల శ్రీనివాస్‌ను మద్దెల దినేష్ కలిసి సింగరేణి కమ్యూనిటీ హాల్‌ను పునరుద్ధరణ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ సెక్టర్-2 కమ్యూనిటీ హాల్‌ను మరమత్తులు చేసి పున:ప్రారంభిస్తే సింగరేణి కార్మికుల కుటుంబాల పిల్లల వివాహాలు, తదితర శుభకార్యాలకు అన్ని రకాలుగా ఉపయోగపడిందని పేర్కొన్నారు. కమ్యూనిటీహాల్లో చిన్నచిన్న సమస్యలు వచ్చినప్పటికీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో మరల కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు చేసి కార్మికుల కుటుంబాలకు అందుబాటులోకి తేవడం జరుగుతుండేదన్నారు. అయితే మరలా ఇప్పుడు కమ్యూనిటీ హాల్ శుభకార్యాలకు నోచుకోకుండా కార్మిక కుటుంబాలు అన్ని రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దాదాపు కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రక్కన ఉన్న పది డివిజన్ల కార్మికుల కుటుంబాలకు వివాహాలకు మరియు అన్ని రకాల శుభకార్యాలకు ఉపయోగపడే విధంగా ఉంటుందని యాజ మాన్యానికి కూడా ఎంతో కొంత ఆదాయం పెరుగుతుందని అదే విధంగా నామినల్ రెంట్ కట్టి వివాహాలకు శుభకార్యాలకు హాల్ ని తీసుకోవడం జరుగుతుందని తదనంతరం కార్మికుడికి మైంటేనెన్స్ చార్జీలు తీసుకొని మిగితవి వపస్ ఇస్తుంది యాజమాన్యం.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇట్టి కమ్యూనిటీ హాల్ పూర్తిగా చెడిపోయి మరమ్మత్తులు నోచుకోక శుభకార్యాలకు దూరం అయిందని ముఖ్యంగా పై కప్పు రేకులు మొత్తం పగలడంతో అదే విధంగా నీటి సౌకర్యం మరియు విద్యుత్ సౌకర్యం లేక కొంత అసౌకర్యానికి గురికావడం వల్ల శుభకార్యాలు జరగకపోవడం వల్ల సింగరేణి కార్మికుల కుటుంబాలు అన్ని రకాలుగా ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాల వారి పిల్లల వివాహాలు కానీ ఇతర శుభకార్యాలు కానీ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్స్ కమ్యూనిటీ హాల్స్ ను ఆశ్రయిస్తే విచ్చలవిడిగా ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారన్నారు. యుద్ధప్రాతిపాదించిన మీరు జవహర్ నగర కమ్యూనిటీ హాల్ సెక్టర్-2 కు అన్ని రకాల మరమ్మత్తులు చేసి, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్‌కు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేస్తే అన్ని రకాలుగా భద్రత ఉంటుందన్నారు.

## వివిపిలకు రాచమర్యాదలు..
## సామాన్య భక్తులకు ఇబ్బందులు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (జనంసాక్షి):**
అగ్రహారం అంజన్న ఆలయంలో విఐపి దర్శనాలతో సామాన్య భక్తులు ఇబ్బం దులు పడ్డారు. వేములవాడ అర్బన్ మం డలం అగ్రహారంలోని జోడు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా విఐపి దర్శనాలతో సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. హనుమాన్ జయంతి ఉత్సవాల సంద ర్భంగా హనుమాన్ దీక్ష స్వాములు ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించు కోవడానికి మంగళవారం ఆలయానికి వచ్చారు. భక్తుల రాకతో క్యూలైన్లలో రద్దీ నెలకొంది. ఒక విఐపి కుటుంబం గర్భగుడిలో 25 నిమిషాల పాటు పూజలు నిర్వహించడంతో ప్రత్యేకమైన హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులకు,దీక్షా స్వాములకు ఇబ్బందులు ఎదురయ్యాయి.సుదూర ప్రాంతాల నుంచి స్వామివారినీ దర్శించు కోవడానికి వచ్చిన దీక్ష స్వాములు భక్తు లకు స్వామివారిని సరిగా దర్శించుకోలేక మొక్కలు చెల్లించలేకపోయారు.ఆలయ అధికారులు సామాన్య భక్తులకు సదు పాయాలు కల్పిస్తున్నామని చెబుతున్నప్ప టికీ క్షేత్రస్థాయిలో విఐపి దర్శనాల సేవలో తరించారన్న విమర్శలు వ్యక్త మయ్యాయి. సాధారణ రోజుల్లోగా కాకుం డా ముఖ్యమైన రోజుల్లో విఐపి దర్శనా లకు ప్రాధాన్యత ఇవ్వకూడదని భక్తులు కోరారు.

## హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..



**రామగుండం, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
రామగుండం నియోజకవర్గం మున్సిపాలు రామగుండం 21వ డివిజన్ సండే మార్కెట్‌లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొనడం జరిగింది.కార్పొరేటర్ సలీంబేగ్, పార్టీ నాయకులు రామగుండం ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, ఉండాలని నా నియోజకవర్గం లో ఎవ్వరికి ఆపతి వచ్చిన ఆ ఆంజనేయుడు ఏవిధంగానైతే సంజీవని తీసుకొచ్చి లక్ష్మానునీ ప్రాణాలు కాపాడినట్టుగా నా రామగుండం అక్క-చెల్లమ్మలా, అన్న-దమ్ములకు నేను అన్ని విధాలుగా ఉండి ఆ హనుమంతుడిలా ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వివిధ ఆలయాల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



## హనుమాన్ జయంతి వేడుకల్లో
### - ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ - మనాలి ఠాకూర్ దంపతులు..

**గోదావరిఖని, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
రామగుండం నియోజకవర్గం పరిధిలో ఉన్న పలు గ్రామాలు..అదేవిధంగా రామగుండం మున్సిపాలిటిలో పలు డివిజన్‌లలో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ పాలొన్నారు.రామగుండం ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని,నా నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపదవచ్చిన ఆ ఆంజనేయుడు ఏవిధంగానైతే సంజీవని తీసుకొచ్చి లక్షమానునీ ప్రాణాలు కాపాడినట్టుగా నా రామగుండం అక్క-చెల్లమ్మలా, అన్న-దమ్ములకు నేను అన్ని విధాలుగా ఉండి ఆ హనుమంతుడి లా ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వివిధ ఆలయాల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎన్సీపీ స్టేట్ జనరల్ సెక్రటరీగా మేకల శ్రీధర్..



**గోదావరిఖని, ఏప్రిల్ 23, (జనంసాక్షి):**
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి జిలా గోదావరిఖనికి చెందిన మేకల శ్రీధర్ నియామ కమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఎన్సీపీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌జాదవ్ నియామకపు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని స్పష్టం చేశారు.

## 'ఖని' నారాయణ పాఠశాలలో
## గ్రాడ్యుయేషన్-డే వేడుకలు..

**గోదావరిఖని, ఏప్రిల్ 23 (జనంసాక్షి):**
స్థానిక నారాయణ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్-డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏజీఎం చైతన్యరావు ఆధ్వర్యంలో విజయవంతంగా.. కన్నుల విందుగా జరిగాయి. విద్యార్థుల విన్యాసాలు సంస్కృతి కార్యక్రమాలు గ్రాడ్యుయేషన్-డే సందర్భంగా వేషధారణలో చిన్నారి కిడ్స్, మాట్లాడిన మాటలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోషకులను అబ్బురపరిచాయి. చిన్న చిన్న మాటలతో గ్రాడ్యుయేషన్ ప్రత్యేకతను ఉపాధ్యాయులు వారికి నేర్పించిన తీరును చిన్నారులు చెబుతా ఉంటే చప్పట్లతో వారి ఉపన్యాసానికి స్వాగతించారు.అలాగే పాఠశాల ఏజిఎం చైతన్య రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ చూపుతూ విద్యాబోధననే కాకుండా.. ఇతర కార్యక్రమాలలో కూడా ఒలంపియాడ్స్‌లో కూడా ఎంతో ఉత్సాహంగా పిల్లలు ముందుకు తీసుకువెళుతున్న తీరు అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు చదువులోనే కాకుండా సాహిత్య సాంస్కృతిక, ప్రతిభ ఆటల, పోటీలలో అలాగే చిన్న పిల్లలు కవితలు పద్యాలను ఆలపించడంలో పాఠశాలకు ఎంతో పేరు తీసుకువచ్చి అనేక బహుమతులు పొందారని కూడా తెలిపారు.ఇందుకు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజని, ఈ ఛాంప్స్ జెడ్ సిఓ శ్రావణి, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, డీన్ ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ సౌభాగ్య, రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హార్దిక్ పాండ్యా పనైపోయింది

## టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్



ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 8 మ్యాచ్‌లు ఆడిన ముంబై.. 3 విజయాలతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది. హార్దిక్ సేన ఈ సీజన్‌లో ఇంకా ఆరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్లేఆఫ్స్ చేరాలంటే ఈ 6 మ్యాచ్‌లు గెలవాలి. ప్రస్తుత ముంబై ఫామ్ చూస్తుంటే 6 మ్యాచ్‌ల్లో గెలవడం దాదాపు అసాధ్యమే. ఏవైనా సంచనాలు నమోదైతే తప్ప ముంబై ప్లేఆఫ్స్ చేరదు. అయితే కెప్టెన్సీ మార్పు, కొత్త ఆటగాళ్ల రాక ముంబై జట్టుపై ప్రభావం చూపిందని చెప్పాలి. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై ఇండియన్స్ ఐదు టైటిల్స్ గెలవగా.. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో కనీసం ప్లేఆఫ్స్ చేరే అవకాశం కూడా లేదు. హార్దిక్ కెప్టెన్సీలో మాత్రమే కాదు.. బ్యాటింగ్, బౌలింగ్‌లో పూర్తిగా తేలిపోయాడు. ఇప్పటివరకు 8 మ్యాచ్‌లు ఆడిన హార్దిక్.. బౌలింగ్‌లో ధారాళంగా పరుగులు ఇవ్వడమే కాకుండా కేవలం 4 వికెట్స్ మాత్రమే పడగొట్టాడు. బ్యాటింగ్‌లో 151 రన్స్ మాత్రమే చేశాడు. భారీ షాట్స్ కూడా ఆడడం లేదు. ఈ నేపథ్యంలో హార్దిక్ పనైపోయిందని టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నారు. 'హార్దిక్ పాండ్యా హిట్టింగ్ సామర్థ్యం తగ్గిపోతోంది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశం. భారత క్రికెట్‌కు ఇది మంచిది కాదు. వాంఖడేలో హార్దిక్ భిన్నంగా ఉంటాడు. అక్కడ బాగానే ఆడుతాడు. అయితే బ్యాటింగ్‌కు తక్కువగా అనుకూలించే పిచ్‌లపై ఇబ్బంది పడుతున్నాడు. ఇది అతడిని ఇబ్బందుల్లోకి నెడుతుంది' అని ఇర్ఫాన్ పఠాన్ ట్వీట్ చేశారు. జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని ఇర్ఫాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# దిగ్గజాలకే సాధ్యం కాని రికార్డ్

ఐపీఎల్ 2024లో రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ దిశగా దూసుకపోతోంది. సోమవారం ముంబై ఇండియన్స్‌పై రాజస్థాన్ మరోసారి విజయం సాధించింది. దీంతో సంజూ శాంసన్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. రాజస్థాన్ సాధించిన ఈ బలమైన విజయం మధ్య మరో పెద్ద శుభవార్త వచ్చింది. అదే యశస్వి జస్వాల్ సెంచరీ. ఈ టోర్నీలో యశస్వి బ్యాట్ మౌనంగా ఉంది. గత 7 మ్యాచ్‌ల్లో అతను హాఫ్ సెంచరీ చేయలేదు. యశస్వి అత్యుత్తమ స్కోరు 39 పరుగులు. కానీ, సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో జైస్వాల్ వేరే స్థాయిలో కనిపించాడు. ఈ ఆటగాడు తుఫాను బ్యాటింగ్ చేస్తూనే సెంచరీ పూర్తి చేశాడు. జైపూర్‌లో యశస్వి జైస్వాల్ సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు. ఈ ఆటగాడు తన ఇన్నింగ్స్‌లో 7 సిక్సర్లు కొట్టాడు. ఈ ఆటగాడు 59 బంతుల్లో సెంచరీని పూర్తి చేశాడు. అతని కెరీర్‌లో ఇది రెండవ సెంచరీ. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కూడా భారీ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో రెండు సెంచరీలు చేసిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. యశస్వి జైస్వాల్ వయసు కేవలం 22 ఏళ్లు. సెంచరీ చేసిన తర్వాత, యశస్వి జైస్వాల్ తన చివరి 7 వైఫల్యాలను ఎలా విజయంగా మార్చుకున్నాడో చెప్పాడు. తాను కేవలం బంతిని ఆడుతున్నానని, గత ఇన్నింగ్స్ వైఫల్యం తన మనసులో లేదని జైస్వాల్ అన్నాడు. తాను క్రికెట్ షాట్లపైనే దృష్టి పెట్టానని జైస్వాల్ చెప్పాడు. సీనియర్ ఆటగాళ్లు కూడా తనకు మద్దతుగా నిలిచారని చెప్పాడు. తనకు నిరంతరం అవకాశాలు ఇచ్చిన కోచ్ సంగక్కర, కెప్టెన్ సంజూ శాంసన్‌లకు కృతజ్ఞతలు తెలిపాడు. నెట్స్‌లో తాను చేసిన కష్టానికి తగిన ఫలితం దక్కిందని యశస్వి అన్నారు. యశస్వి జైస్వాల్ పేలవమైన ఫామ్ రాజస్థాన్‌కు బలహీనమైన లింక్‌గా అనిపించింది. అయితే, ఇప్పుడు ఈ బలహీనత ఈ జట్టుకు బలంగా మారింది. ఇప్పుడు రాజస్థాన్ జట్టును అడ్డుకోవడం ప్రత్యర్థులకు చాలా కష్టంగా మారనుంది.




# రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటాడా..?




ఐపీఎల్ 2024లో కేకేఆర్ తరుపున ఆడుతున్న వెస్టిండీస్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ కీలక ప్రకటన చేశాడు. తాను టీ20 ప్రపంచకప్ లో రీఎంట్రీ ఇవ్వనున్నా డనే వార్తలపై స్పందించాడు. తిరిగి మళ్లీ వెస్టిండీస్ జట్టులోకి రాలేనని.. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని చెప్పాడు. రీఎంట్రీకి తలుపులు మూసుకుపోయాయని అన్నాడు. ఈ విషయమై నరైన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ బహిరంగ ప్రకటన విడుద ల చేశాడు. 'టీ20 వరల్డ్‌కప్ ఆడాలనే అభిమాను ల ప్రతిపాదనను గౌరవిస్తాను. అయితే తిరిగి జట్టులోకి వచ్చే ఆలోచన లేదు. ప్రపంచకప్ ఆడే విండీస్ జట్టుకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. మా జట్టుకు ఆల్ ది బెస్ట్. గత కొన్ని నెలలుగా కష్టపడి, మరో టైటిల్‌ను గెలుచుకునే సత్తా తమకు ఉంది. మా జట్టులో మంచి సత్తా ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. మీకు అంత మంచి జరగాల ని ఆశిస్తున్నాను.' అని తన ప్రకటనలో తెలిపాడు. మరోవైపు వెస్టిండీస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ ఇటీవల మాట్లాడుతూ.. 'సునీల్ నరైన్ తిరిగి జట్టులోకి రావడం గురించి అతనితో ఏడాదికి పైగా మాట్లాడుతున్నానని చెప్పాడు. నా ప్రయత్నం టీ20 ప్రపంచ కప్ 2024లో ఆడేలా అతన్ని ఒప్పించడమేనని' తెలిపారు. కాగా.. గత కొన్ని రోజులుగా సునీల్ నరైన్ టీ20 వరల్డ్‌కప్ ఆడనున్నాడని జరుగుతున్న ప్రచారానికి తెర పడినట్లైంది. ఇదిలాఉంటే.. ఈ ఐపీఎల్ సీజన్‌లో నరైన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకు 7 మ్యాచులాడిన ఈ ఆల్‌రౌండర్ 286 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉంది. అటు బౌలింగ్‌లో కూడా 9 వికెట్లతో సత్తాచాటాడు.

# సంజూకు టీ20 టీమ్ ఇండియా కెప్టెన్సీ

## భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్

ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు స్వదేశంలో హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్‌ను 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఆ తరువాత, భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్, సెంచరీ చేసిన ఓపెనర్ యశస్వి జైస్వాల్‌లపై ప్రశంసలు కురిపించాడు. అంతేకాదు, రోహిత్ శర్మ తర్వాత టీ20 టీమ్ ఇండియా కెప్టెన్సీని సంజూ శాంసన్‌కు అప్పగించాలని హర్భజన్ చెప్పాడు.రాజస్థాన్ విజయంలో యశస్వి జైస్వాల్ 104 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీని తర్వాత హర్భజన్ సింగ్ తన హ్యాండిల్‌పై ఇలా రాసుకొచ్చాడు.. 'ఫామ్ తాత్కాలికం. అయితే, క్లాస్ శాశ్వతం అనడానికి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ నిదర్శనం. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ గురించి చర్చ అవసరం లేదు. సంజూ శాంసన్‌ను టీ20 ప్రపంచకప్‌లో మాత్రమే టీమ్‌ఇండియాలో చేర్చకూడదు. నిజానికి రోహిత్ శర్మ తర్వాత టీ20 కెప్టెన్‌గా కూడా అతనే ఎంపిక చేయాలి. ఏమైనా సందేహమా?' అంటూ రాసుకొచ్చాడు.సంజు శాంసన్ గురించి మాట్లాడితే, 2024 సీజన్‌లో, అతను తన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో మాత్రమే కాకుండా అతని కెప్టెన్సీతో కూడా అందరినీ ఆకట్టుకున్నాడు. సంజూ జట్టు బౌలర్లపై విశ్వాసం వ్యక్తం చేస్తూ కీలక సమయంలో వారికి బంతిని అందించాడు. కెప్టెన్‌గా, రాజస్థాన్ రాయల్స్ డ్రెస్సింగ్ రూమ్ కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంచింది. సంజూ కెప్టెన్సీలో రాజస్థాన్ జట్టు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా, ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఓటమిని చవిచూసింది. దీని కారణంగా రాజస్థాన్ జట్టు గరిష్టంగా 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. 2024 సీజన్‌లో ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఈ సీజన్‌లో ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన సంజూ 314 పరుగులు చేసిన తర్వాత కూడా టాప్-5 బ్యాట్స్‌మెన్ జాబితాలో కొనసాగుతున్నాడు. దీంతో రాజస్థాన్ జట్టు ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకునేందుకు బలమైన పోటీదారుగా కనిపిస్తోంది.





# ప్లే ఆఫ్‌కు దగ్గరైన రాజస్థాన్

జైపూర్‌లో స్వదేశంలో జరిగిన ఐపీఎల్ సీజన్‌లో 38వ, చివరి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 9 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. దీంతో, సంజూ శాంసన్ కెప్టెన్సీలో రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ 2024 ప్లేఆఫ్స్ దిశగా పటిష్టమైన అడుగు వేసింది. అదే సమయంలో, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మార్గం కష్టంగా మారింది. ఐపీఎల్ 2024 సీజన్ పాయింట్ల పట్టిక గురించి మాట్లాడుతూ, రాజస్థాన్ రాయల్స్ జట్టు తన ఎనిమిదో మ్యాచ్‌లో ఏడో విజయంతో 14 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో, రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో చేరేందుకు మిగిలిన 6లో కేవలం ఒక్క విజయం మాత్రమే కావాలి.

# రోహిత్‌తో కలిసి కోహ్లీ ఓపెనింగ్‌కు దిగితే బాగుంటుంది

టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ ఎలాంటి భయం లేకుండా ఆడాల్సిన అవసరం ఉందని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నారు. ప్రపంచకప్ కోసం జట్టు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్లేయర్లను ఎంపిక చేయాల్సిన బాధ్యత బీసీసీఐ సెలక్షన్ కమిటీ, కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మపై ఉందన్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ కలిసి ఓపెనింగ్‌కు దిగితే బాగుంటుందని తాను భావిస్తున్నానని దాదా పేర్కొన్నారు. ఐపీఎల్ 2024 అనంతరం జూన్ 1 నుంచి అమెరికా, వెస్టిండీస్‌లో పొట్టి టోర్నీ జరగనున్న విషయం తెలిసిందే. సోమవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ 'టీ20 ప్రపంచకప్ 2024కు జట్టు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్లేయర్లను ఎంపిక చేయాల్సిన బాధ్యత బీసీసీఐ సెలక్షన్ కమిటీ, కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మపై ఉంది. మెగా టోర్నీలో రోహిత్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఓపెనింగ్‌కు దిగితే బాగుంటుంది.

ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. సెలెక్టర్లు కచ్చితంగా ఇలాగే చేయాలని నేను సూచించడం లేదు. తుది నిర్ణయం బీసీసీఐ సెలెక్టర్లదే. ప్రపంచకప్‌లో భారత్ ఎలాంటి భయం లేకుండా ఆడాల్సిన అవసరం ఉంది' అని అన్నారు. 'టీ20ల్లో ఆటగాళ్ల వయసుకు ఓ నిర్దిష్ట నియమం లేదు. 41 ఏళ్ల జేమ్స్ ఆండర్సన్ ఇంకా టెస్టులు ఆడుతున్నాడు. అతడు 30-35 ఓవర్లు బౌలింగ్ వేస్తున్నాడు. .. ఇలా చాలా మంది అద్భుతమైన ఆటగాళ్లున్నారు. బౌండరీలు బాదడంలో వారి నైపుణ్యం అద్భుతం' అని దాదా చెప్పుకొచ్చారు.




# సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సలహాదారులుగా కరుణా గోపాల్

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ నాయకురాలు, ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షులు కరుణ గోపాల్ వర్తకవిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సలహాదారు లుగా ఆహ్వానించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), ఐఐఐటి ఢిల్లీ, ఐఐఐటి హైదరాబాద్, ప్రిన్స్‌టన్ యూనివర్శిటీ (యూఎస్ఏ) వంటి విద్యా సంస్థల కన్సార్టియం ఆధ్వర్యంలో ఐఐటీ కాన్పూర్ లోని సుస్థిర నగరాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి సలహాదారు లుగా ఈ ఆహ్వానం అందింది. సెయిల్, అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ వంటి పరిశ్రమల నాయకులు, ఈజీవోవీ ఫౌండేషన్, డబ్ల్యూఆర్ఐ ఇండియా వంటి థింక్ ట్యాంక్‌లు ఉన్నాయి.

కరుణ గోపాల్‌ను 14 దేశాలు తమ స్మార్ట్ డెవలప్‌మెంట్ ప్రయత్నాలను మెరుగుపరుచుకు నేందుకు ఆమెను ఆహ్వానించాయి. ఆమె భారత్‌లో '100 స్మార్ట్ సిటీస్ మిషన్' రూపకల్పన అయిన ఇండియా టెక్నాలజీ రోడ్‌మ్యాప్ 2047కి సహకరి ంచారు. గతంలో ఆమె వరల్డ్ బ్యాంక్, డీఎఫ్ఐడీ (డిపార్ట్‌మెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, యూకే), యూఎస్ఏఐడీ (యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్), ఏడీబీ (ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్)లకు అర్బన్ ఎక్స్‌పర్ట్‌గా పనిచేశారు.



## హన్‌మాన్ శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు:** హన్‌మాన్ జయంతిని పురష్కరించు కుని మంగళవారం తాండూరు పట్టణంలో హన్ మాన్ జయంతి ఉత్సవాలు శోభాయ మానంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గోని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం వీర హనుమా న్ శోభాయాత్ర లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ భక్తి శ్రద్ధలతో స్వామిని కొలవాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని వెల్లడించారు

# అడవి సత్యారం అవినీతిపై విచారణ ప్రారంభం

## అవినీతిపరులపై చర్యలు తప్పవు : పిడి.రాజేశ్వరి

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 23 (జనం సాక్షి):** మాగనూరు మండలం అడవి సత్యారం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిపై జనం సాక్షి సోమవారం ప్రచురించిన నేను ఇంతే... ఇచ్చింది తీసుకోవాలి అన్న శీర్షిక సంచల నంగా మారింది. ఈ సంఘటనపై డిఆర్‌డి ఎపిడి రాజేశ్వరి మంగళవారం అడవి సత్యారంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టా రు. కూలీలతో వారికి వస్తున్న డబ్బులు,పే స్లిప్పుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై జనంసాక్షి పిడి రాజేశ్వరి నీ వివరణ కోరగా ప్రాథమిక స్థాయిలో విచారణ చేపట్టామని పూర్తి స్థాయి విచారణ ఎంపీడీఓ జయపాల్ రెడ్డి చేస్తారని తెలిపారు. అయితే కూలీల కడుపు కొట్టి అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ సంబందించిన వారిపై చర్యలు తప్పవని తెలిపారు.తప్పక కూలీలకు న్యాయం చేస్తామని తెలిపారు.



అడవి సత్యారం పంచాయితీ కార్యాలయంలో విచారణ జరుపుతున్న పిడి.రాజేశ్వరి

# నాగర్ కర్నూల్ జనజాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

- కాంగ్రెస్ జెండా ఊపి వాహన ర్యాలి ప్రారంబించిన మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి
- నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లురవి గెలుపు తథ్యం



**కల్వాల్/తలకొండపల్లి ఏప్రిల్ 23 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ మల్లురవి మూడో విడత నామినేషన్ సమర్పిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో బిజినపల్లిలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార జన జాతర సభకు,తలకొండపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండలం నుండి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు వెళ్తున్న వాహన ర్యాలీని సంగాయపల్లి గేటు దగ్గర కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా దోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తుందని ఆగస్టు15 లోపల రైతు రుణమాఫీ చేసి తీరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి,మాజి ఎంపిపి లక్ష్మీదేవి రఘు రాములు, కిసాన్ సెల్ మండల కార్యదర్శి విష్ణు గౌడ్,పడకల్ ఎంపిటీసి జోగు రమేష్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య,రాములు,దాసరి యాదయ్య,తలకొండపల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీనివాస మూర్తి,డేవిడ్, హరిమోహన్ రెడ్డి,గోడిగె వెంకటయ్య,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్‌లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, ఏప్రిల్ 23(జనంసాక్షి) :** నియోజకవర్గ ప్రజలు స్వామివారి ఆశీస్సులతో సుఖ సంతోషా లతో ఉండాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.హనుమాన్ జయంతి సందర్భంగా వినాయక నగర్ డివిజన్ లోని కృపా కాంప్లెక్స్ చైనా బజార్ దగ్గర ఆంజనేయ స్వామి దేవాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యే పెండ్లి రోజు కావడంతో పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీసభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజే శారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, మచెందర్ యాదవ్, భీంరాజ్, కుమార్, శేఖర్ గౌడ్, మధు, శ్రీకాంత్ గౌడ్, దినేష్,రాజు, రవికాంత్, స్వామి,సంతోష్, రవి,శరద్,వినయ్,గోపాల్, తదితులున్నారు.




# మీ ప్రేమా ఆప్యాయతకి రుణపడి ఉంటా

## డాక్టర్. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)

**హైదరాబాద్ (జనంసాక్షి) :** టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఇటు ఉద్యోగుల కోసం, అటు ప్రజల కోసం చేస్తు న్న సేవలను గుర్తించి సిక్కు మత పెద్దలు గృహకల్ప కార్యాలయంలో వారి కుల సంఘ "తల్వార్"ను ఉద్యోగుల సమక్షంలో బహుమతిగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా.ముజీబ్ మాట్లాడుతూ.. వారి ప్రేమ ఆప్యాయతకు సదా రుణపడి ఉంటానని, రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సేవకై ముందుంటానని అన్నారు. తాను చేస్తున్న కార్యక్రమాలన్నీ తన తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యుల మద్దతుతోనే అని తెలిపారు.

# యువతలో భక్తిభావం పెరగడం దేశ ఐక్యతకు చిహ్నం





## శోభాయాత్రలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనం సాక్షి):** శోభాయాత్రలతో భారతదేశంలో సంస్కృతీ, సాంప్రదాయాలు పెంపొందడం తో పాటూ దేశ భక్తి కూడా పెరుగుతుందన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ లో నిర్వహించిన శోభా యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో భక్తి భావం పెరగడం దేశ ఐక్యతకు చిహ్నమని ఆయన చెప్పారు. 15 ఏళు గా శంషాబాద్ లో శోభా యాత్ర నిర్వహిస్తున్న స్థానిక యువకులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినందించారు. అయితే ఓ వైపు యువకుల్లో భక్తి భావం పెరుగుతుండగా.. కొందరు దుర్మార్గులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హనుమాన్ గుడిని కూల్చివేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిండు మనస్సుతో ఆశీర్వదించండి : ఈటల

- మేద సంపదకు, త్యాగానికి ప్రతి రూపాలు విశ్వకర్మలు

**ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** విశ్వకర్మలు నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపిం చాలని మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ వేదిక జరిగిన ఎల్బీనగర్ - ఉప్పల్ నియోజకవర్గాల విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథు లుగా ఈటెల రాజేందర్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు పాల్గొన్నారు. కుందారం గణేష్ చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెండు నియోజకవర్గాల విశ్వకర్మ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్బంగ వారు ముక్తకంఠంతో మల్కాజిగిరి నియోజకవర్గం లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీ తో గెలిపించి నరేంద్ర మోడికి బహుమతిగా ఢిల్లీకి పంపిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడు తూ...కేంద్రంలో మళ్లీ వచ్చేది భారతీయ జనతా పార్టీ నేనని మూడోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేనని అందుకే నన్ను గెలిపిస్తే మల్కాజ్గిరి నియోజకవర్గానికి సేవ చేసుకుంటానని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కి ఓటు వేసి రాష్ట్ర లో గెలిపించారు కానీ అలివి కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు తెల్ల ముఖం వేసిన విషయం తెలిసిందేనని విమర్శించారు. కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని ఆ అభ్యర్థికి ఓటు వేస్తే ఒరిగేది ఎమిలేదని అలోచించి ఓటు వేయాలని సూచించారు.ఇక బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఇక్కడ లేదు, అక్కడ లేదని ఎద్దేవ చేశారు. మేదసంతథికి త్యాగానికి ప్రతి రూపాలు విశ్వకర్మలు కాబట్టి వారు నిండు మనస్సుతో అశీర్వదించి మల్కాజిగిరిలో సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, మొద్దులచ్చి రెడ్డి, అఖిల భారత విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర తెలంగాణ మహిళా గౌరవ అధ్యక్షులు పట్నాల సావిత్రి, శ్యామల, పూసల బ్రహ్మాచారి, ఆవంచ మురళి, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



## నో డౌట్.. కరీంనగర్ అభ్యర్థి వెలిచాలనే

- పార్టీ సూచన మేరకే కలిసికట్టుగా పనిచేస్తున్నాం
- మాలో ఎలాంటి పొరపొచ్చలు లేవు
- కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ మేనిఫెస్టో బిజెపికి మింగుడు పడటం లేదు
- కులగణన జరిగితే ప్రాబల్యం తగ్గుతుందని మోడీ భయం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23 (జనం సాక్షి) : సోమవారం వెలిచాల రాజేందర్ పేరున బాగున్నందునే ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశామని, తాము అధిష్టానం సూచన మేరకే పనిచేస్తామని రాజేందర్ రావుకు సీటు వచ్చే విషయంలో ఎటువంటి సంకోచం లేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ నగరంలోని ఇందిరా భవన్ డిసిసి కార్యాలయంలో మంగళవారం మంత్రి పొన్నం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కొందరు సీటు విషయంలో తమ పార్టీ శ్రేణులను అయోమయానికి గురి చేస్తున్నారని, పార్టీ సూచన మేరకే తాము ముందుకు వెళ్తున్నట్టు పేర్కొన్నారు. కొందరు పార్టీలో వర్గ విభేదాలున్నట్టు ఆరోపణలు చేస్తున్నారని, తమలో ఎలాంటి పొరపొచ్చాలు లేవని స్పష్టం చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన పాంచ్ న్యాయ్ మేనిఫెస్టో బిజెపికి మింగుడు పడటం లేదని, ముఖ్యంగా కులగణన జరిగితే తమ ప్రాబల్యం పడిపోతుందనే భయం బిజెపిలో ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బంగారం, ఇల్లు అన్ని పోతాయని బిజెపి శ్రేణులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై సుప్రీం కోర్టు న్యాయ విచారణ జరిపించాలని కోరారు. గడిచిన పదేళ్లలో దేశంలో ఉన్న 80 శాతం మంది హిందువులకు బిజెపి తీసుకొచ్చిన ఆర్థిక సామాజిక లాభాలు ఏంటో తేల్చాలని నిలదీశారు. 2010లో జరిగిన జన గణనను బయటపెట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేయటంతో బిజెపి సుప్రీం కోర్టులో స్టే తెచ్చుకున్న మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. తరతరాలుగా త్యాగాలకు నిదర్శనమైన రాహుల్ గాంధీ కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చినప్పుడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ప్రకటిస్తామన్న మోడీ దేశంలో 80 శాతం ఉన్న హిందువులను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని, అత్యధికంగా ఉన్న హిందూ రైతులపై ఎందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చావని ప్రశ్నించారు. ఏకచత్రాధిపత్యం వహిస్తూ నియంతృత్వ పాలన కొనసాగిస్తే ప్రజల ఆగ్రహం తప్పదని సూచించారు. ఇక తల్లి బిడ్డ బంధాన్ని గురించి చులకనగా మాట్లాడిన బండి సంజయ్ మనకు అవసరమా? అని ప్రశ్నించారు. తాను ఎక్కడ చదువుకున్నానో నా సర్టిఫికెట్లతో సహా నిరూపిస్తా.. బండి సంజయ్.. దమ్ముంటే సర్టిఫికెట్లు తీసుకొని వచ్చి నిరూపించుకో అని సవాల్ చేశారు. బండిని బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో తెలపాల్సిన బాధ్యత ఆయనపై ఉందని నిలదీశారు. మాట్లాడితే 12 కోట్ల నిధులు తెచ్చానని డాంబాకాలు పలకటం కాదని, కనీసం కరీంనగర్ జిల్లాకు 1200 పనులు అయినా తెచ్చావా? అని ప్రశ్నించారు. ఇకనైనా దేవుడు ఫోటోతో రాజకీయం చేయకుండా నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఉన్నత విద్యావంతుడు, అందరికీ సుపరిచితుడైన వెలిచాల రాజేందర్ ను ఎంపీగా గెలిపించుకుంటే కరీంనగర్‌ను అభివృద్ధి పరిచేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 25 నుండి ఎమ్మెల్యేలు కవంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్ నేతృత్వంలో టీంలను ఏర్పాటు చేసి ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు 46 మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్ని బూతుల్లోనూ 100% మెజార్టీ తెచ్చుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు, మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణగౌడ్, ఆరేపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఎం డి తాజ్, కర్రసత్య ప్రసన్న రెడ్డి, పడాల రాహుల్, పులి ఆంజనేయులు గౌడ్, మునిగంటి అనిల్, కొరివి అరుణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'కాసాని'ని గెలిపించుకుందాం

- పార్టీ నుంచి పారిపోయిన పిరికిపందలకు తగిన బుద్ధి చెబుదాం
- చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ సందర్భంగా కేటీఆర్ రోడ్ షో



రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానంటూ మరోసారి మోసానికి ప్రయత్నిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల భారాస ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్యాంప్ కార్యాలయం నుండి ఆర్వో కార్యాలయం వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌లతో కలిసి ఆయన ప్రసంగించారు. ఈ రోడ్ షో లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ పెద్ద ఎత్తున కొనసాగింది. అనంతరం రాజేంద్రనగర్ ఆర్వో కార్యాలయంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రిటర్నింగ్ అధికారి కె.శశాంకకు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ ఉన్నప్పుడు పదవులు, హోదాలు అనుభవించి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలు తల్లి పాలు తాగి తల్లి రొమ్ము గుద్దిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డిలకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. 96 కులాలను ఏకం చేసి బడుగు బలహీన వర్గాల బాహుబలి బీసీ నేతగా మొదటిసారి బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని కాసాని నీ గెలిపించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. భాజపా ఇండియా కూటమికి ఈసారి 200 సీట్లు కూడా వచ్చే అవకాశం లేదని, కాంగ్రెస్ పార్టీకి 100 నుండి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో గత పది ఏళ్లలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉండేవారని, భారాస కు 8 నుండి 10 సీట్లు ఇస్తే కేంద్రం లో ఏ పార్టీ వచ్చిన మనం చెప్పింది వింటుందని కావున భారాస కు ఎక్కువ సీట్లు వచ్చేలా కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, అధ్యక్షుడు ధర్మారెడ్డి, కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ రాజేంద్రనగర్ ,శంషాబాద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దతు ఇవ్వండి.. గెలిపించండి



- ఉప్పలను కలిసిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని తన గెలుపుకు కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తను కోరారు. నాగోల్‌లోని ఉప్పల నివాసంలో ఆయన్ని కలిసారు. సానుకూలంగా స్పందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త కచ్చితంగా తన మద్దతు ఉంటుందని త్వరలోనే భువనగిరి పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజక వర్గాలలో పర్యటించి చామల కిరణ్ కుమార్ గెలుపుకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తట్టి అన్నారం మైసమ్మ టెంపుల్ చైర్మెన్ సుక్క శ్రీనివాస్, ఎల్బీనగర్ డివిజన్ దళిత సంఘం అధ్యక్షులు జోగు రాములు, చిరంజీవి గౌడ్, భవాని గౌడ్, సాయి గౌడ్, మాల వెంకట స్వామి, ప్రవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంధం రాములు, కో ఆపరేటివ్ బ్యాంక్ కాలని ప్రెసిడెంట్ శరత్ రెడ్డి, ఐవీఎఫ్ సికింద్రాబాద్ ప్రెసిడెంట్ బల్దే రవి కుమార్ గుప్త, ఐవీఎఫ్ స్టేట్ అడిషనల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్ గుప్త, ప్రభాకర్ గుప్త, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు మేలు
- రైతులకు రుణమాఫీతోపాటు పంట బీమా
- సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం పార్టీ పూర్తి సహకారంతోనే విజయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



మణుగూరు, ఏప్రిల్ 23 జనంసాక్షి) : మహబూబాబాద్ ఎంపీగా బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. మణుగూరు మండలం కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని, అన్ని రకాల మతాలు కులాలు కలిసి ఉన్న భారతదేశంలో సమగ్ర అభివృద్ధి చేయాలని దృక్పథంతో ఎన్ని కష్టనష్టాలైన భరించి ముందుకు సాగారని, తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అవినీతి అప్పులపాలు చేసిందన్నారు. ఇక బిజెపి మతతత్వ పార్టీగా ముద్ర వేసుకుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే పని చేశారు, ఈనాడు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అదే దారిలో పయనిస్తున్నారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ను గెలిపిస్తే అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. పినపాక నియోజకవర్గం లో పులుసు బొంత, సీతారామ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. గిరిజనులు పామాయిల్ తోట వేయటం వల్ల వరదలు వచ్చినప్పటికీ పంట నష్టం జరగకుండా లాభాల బాటలో ఉంటారన్నారు. ఇక్కడ ఎక్కువ పంటలు పండిస్తే పామాయిల్ ఫ్యాక్టరీ తీసుకువచ్చే బాధ్యత తనదన్నారు. స్వాతంత్ర దినోత్సవ నాటికి రుణమాఫీ పూర్తి చేస్తానన్నారు. ఏదైనా ప్రమాదంలో పంట నష్టం జరిగితే గతంలో రైతులు ఇబ్బంది పడేవారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించి పూర్తిస్థాయిలో పంటలకు బీమా చేస్తుందన్నారు. కెసిఆర్ అన్ని శాఖలను అప్పులు కుప్పగా మార్చారు. ఆ లోటు తీర్చడానికి కొంత సమయం పడుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,501 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అది కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం పార్టీలు సహాయ సహకారాలు అందించి గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఏరియాలో రహదారులను ఆస్పత్రులను అదేవిధంగా రైల్వే లైన్ల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. భద్రాచలం వరకు రైల్వే లైన్ కు వేయాలని కృషి చేశానని, తెలంగాణ ఏర్పాటయ్యే క్రమంలో వాయిదా పడిందన్నారు. ఐటీసీ పేపర్ బోర్డుకు రూ .49 కోట్ల ల్యాండ్ ఆక్వేషన్ చేశామన్నారు. దీంతో ఇక్కడ ఉన్న 15 వందల మంది నిరుద్యోగులకి ఉపాధి దొరుకుతుందన్నారు. అధికారంలోకి వస్తే ఇవన్నీ అమలు అవుతాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అందుబాటులో ఉంటారని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంకా అభివృద్ధి చేసే అవకాశం వస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేసి చూపించిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో దోచుకొని దాచుకోవడం చేశారన్నారు. ఏకపక్ష పరిపాలన చేసి ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. అలాంటి ప్రభుత్వానికి స్వస్తి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన విధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యతో పాటు అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని 6 గ్యారంటీల అమలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసి ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మండల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## సీతారాములుకు పట్టాభిషేకమెప్పుడు?



ఆయన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు పరిచయం అక్కరలేని కాంగ్రెస్ వాది. ఎంతోమంది పార్టీలో పదవులు అనుభవించి చివరకు పార్టీని వీడి వెళ్లినప్పటికీ, ఆయన మాత్రం ఎన్నడు పార్టీని వీడింది లేదు. పుట్టినప్పటి నుండి కడవరకు కాంగ్రెస్ వాదిగానే ఉండాలనేది ఆయన లక్ష్యం. పదవుల కోసం ఏనాడు పాకులాడకుండా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసిన ఘనత ఆయన సొంతం.

ఖమ్మం, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :

### ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లోనే

ఖమ్మం నగరానికి చెందిన కొత్తా సీతారాములు ఐదు దశాబ్దాలకు కాంగ్రెస్తోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. 1978 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ కోసం తన వంతు కృషి చేస్తున్నాడు. నాటినుండి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పనిచేశాడు. 1981లో కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మం నగరంలో మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికయ్యాడు. 1989లో కన్జ్యుమర్ ఫోరం స్టేట్ డైరెక్టర్‌గా పని చేశాడు. 12 సంవత్సరాల పాటు జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్చార్జిగా, ఐఎన్‌టీఏ రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందించాడు.

### ఎమ్మెల్యే అవకాశాన్ని వదులుకొని

1985 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పార్టీ అవకాశం కల్పించింది. తాను ఆర్థికంగా స్థితివంతుడు కాకపోవడంతో ఆ అవకాశాన్ని వదిలేసుకున్నాడు. నాడు తనకు పదవి రావడం కన్నా పార్టీ ఖమ్మంలో బలంగా ఉండాలని నిర్ణయించుకొని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశాడు. ఇటు పార్టీలోనూ, అటు మున్నూరు కాపు సంఘంలోనూ కాంగ్రెస్ కోసం



### కొత్తవారికే ప్రాధాన్యత ఇస్తే ఎలా!

పనిచేసేవాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మున్నూరు కాపు సంఘం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతు ప్రకటించి ఆయన గెలుపు కోసం కృషి చేయడంలో కొత్తా సీతారాములు పాత్ర మరువలేనిది. తనతో పాటు ఖమ్మం కాంగ్రెస్ లో పనిచేసిన ఎంతో మంది నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఏనాడుస్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఏనాడు పార్టీని విడాలని ఆలోచన కూడా చేయలేదుస్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఈనాడు పార్టీని విడాలని ఆలోచన కూడా చేయలేదు. ఇలాంటి నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తకు ఇప్పటికైనా నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

### కాసాని నాలుగో సెట్ నామినేషన్



రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, అరికెపుడి గాంధీ, శాసనమండలి మాజీ చైర్మన్ కే స్వామి గౌడ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ గార్లతో కలిసి నాలుగో సెట్ నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి శశాంకకు అందజేశారు.
– రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి)

## రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

- డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం
- మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటల



హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) : సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాధ్యత అంటూ ప్రజలకు హామినిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యునిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికే మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యునిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకుల, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలినించాలని ఈటల కోరారు. అంతకు ముందు ఆయన స్థానికుడైన తాటికొండ పట్టాభి నివాసంలో బ్రేక్‌ఫాస్ట్?కు హాజరై పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105